ANDHRA BHOOMI SECUNDERABAD
Phone No. 74003.
ఉదయం ★ ★
Regd: A-309.

నీటిఅడుగున ఈదుతూ ఇంగ్లీష్ ఛానల్ అధిగమనం

డీల్ (కెంట్) జూలై 11

ఇంగ్లండ్ ఫ్రాన్స్ భూభాగాలను వేరుచేసే ఇంగ్లీష్ ఛానల్‌ను నీటి అడుగునే ఈదుతూ ప్రప్రథమంగా దాటిన ఘనత అమెరికన్ ఈతగాడు ఫ్రెడ్ బాల్డా సేర్‌కు దక్కింది

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110361

చిత్రకళాఖండాల చౌర్యం

లండన్, జూలై 11

లండన్‌లోని ఒక చిత్రకళల ప్రదర్శనశాలనుంచి 4 లక్షల పౌనుల విలువకల 35 ఆధునిక చిత్రాలను నిన్న రాత్రి దొంగలు పడి ఎత్తుకుపోయారు.

సంపుటి: 2 సంచిక: 267 ★ సికిందరాబాద్, 12-7-1962 గురువారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

లడఖ్‌లో గస్తీ స్థావరంపై ముట్టడి పరిస్థితి యథాతథం

చైనా ప్రత్యారోపణలు కేవలం "అబద్ధాల పుట్ట" అని ఢిల్లీలో అధికార ప్రతినిధి వ్యాఖ్య

ఉన్నత సైనికాధికారులతో రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ సమాలోచనలు

పెకింగ్ సైనికులు కాల్పులు జరిపితే భారత సేనలు ప్రతిచర్యకై కొనగలవని హెచ్చరిక

న్యూఢిల్లీ జూలై 11

చైనాకు చెందిన సింకియాంగ్‌లో కొత్తగా నాలుగు గస్తీ బలవత్తరమైన సైనిక కేంద్రాలను నెలకొల్పారనీ "సాయుధ దండయాత్రను మరుగుపరచుకోవాలని యత్నిస్తున్నారనీ ఆరోపణలతో పెకింగ్ ప్రభుత్వం పంపిన తాజా లేఖ కేవలం అబద్ధాల పుట్ట"గా భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి నేడిక్కడ అభివర్ణించారు.

గాల్వాన్ లోయలోని భారతగస్తీ స్థావరాన్ని చైనా సైనికులింకా చుట్టుముట్టేవున్నారని పేర్కొంటూ సంఘర్షణ అనంతవమని ఆయన పేర్కొనలేదు.

తమపై కాల్పులుజరగనిదే కాల్పులు ప్రారంభించవద్దని భారత సేనలకు ఆదేశాలు పంపినట్లు తెలుస్తున్నవి.

కాల్పులు జరిపేపక్షంలో ఈ కేంద్రంలోనే కాక ఇదితర గస్తీస్థావరాలలో కూడా భారతీయ సైనికులు ప్రతి కాల్పులు సాగిస్తారు.

నేటిరాత్రివరకు అందిన సమాచారం ప్రకారం ఇండియా చైనా సైన్యాల మధ్య సంఘర్షణ హెచ్చరికగా కాల్పులు కాని జరగలేదని తెలుస్తున్నవి. ఇరుపక్షాలబలాలు ఎవరి స్థానాలలో వారు నిన్నటి వలెనే ఉన్నారు.

చైనా బలాలు చుట్టుముట్టి భారత గస్తీ స్థావరానికి ఢిల్లీకి మధ్య అయితే వైర్లెస్ ద్వారా సంబంధాలున్నాయి.

భారతప్రభుత్వ ఆక్షేపణనుపురస్కరించుకొని లోగడవలెనే యీసారి కూడా చైనా బలాల ఉపసంహరణ జరగవచ్చని తెలుస్తున్నవి.

ఇంతవరకు ఆ స్థావరానికి సరఫరాలు అందచేయబడుతూనే ఉన్నాయి కాని చైనా ముట్టడి తీవ్రంగా ఉన్నందున ముమ్ముందు సరఫరాల పడవేయడం కష్టం కావచ్చును అన్నారు.

నాలుగు వందల మంది చైనా సైనికులు చుట్టు ముట్టిన గస్తీ స్థావరంలో 30 మంది భారత సైనికులు మాత్రమే ఉన్నట్లు తెలుస్తున్నది.

గస్తీ స్థావరాలకు కావలాగా ఉన్న గస్తీ చర్యలు జరుపుతున్న భారత సైనికులను ఇబ్బంది పెడుతూ చైనా బలాలు గతంలో కూడా తరుచుగా ఇలా చేస్తునే వచ్చాయనీ ఆవేధింపు చర్యలలో ఇది ఒకటని విదేశాంగ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి వివరించారు.

అదనపు చైనీస్ బలాల రాక

నిన్నటి నుంచి భారత గస్తీ స్థావరంపై ముట్టడి సాగుతున్న ప్రాంతానికి చైనా నేడు అదనపుబలాలను తరలించి పట్టు దృఢపడని వార్తలవల్ల తెలుస్తున్నది. మరి రెండు వందల మంది వరకు చైనా సైనికులు చిప్ చాప్ ప్రాంతం నుంచి వచ్చినట్టు తెలుస్తున్నది. ఇరు పక్షాల బలాబలాలు అతి దగ్గరగా మోహరించి నిలచారు. గస్తీ స్థావరం నుంచి భారత సేనల ఉపసంహరణ జరిగేందుకై చైనా రకరకాలుగా ఒత్తిడి చేస్తున్నది.

సైన్యాధికారులతో కృష్ణమీనన్ సమాలోచనలు

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు ఉన్నత సైనికాధికారులతో పెక్కు సార్లు సమాలోచనలు జరిపారు. లడఖ్‌లోని భారత సైన్యాధికారులతో ఆయన అనుక్షణం సన్నిహిత

(మిగతా 6వ పేజీలో)

ప్రధాని నెహ్రూకు సమాచారం

న్యూఢిల్లీ, జూలై 11

ప్రస్తుతం కాశ్మీర్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రధాని నెహ్రూకు లడఖ్‌లో పరిణామాల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందజేయబడుతున్నట్టు తెలుస్తున్నది.

గాల్వాన్ స్థావరంపై చైనీయుల ముట్టడిపట్ల ఇండియా పంపిన ఆక్షేపణ పత్రాన్ని కూడా నేడు ప్రధానికి పంపుతున్నారు.

ప్రధాని రేపు రాజధానికి తిరిగి వస్తారు [పి.టి.ఐ.]

స్పెయిన్ మంత్రివర్గంలో మార్పులు

మంది కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

మాడ్రిడ్, జూలై 11

[illegible] 8 మంది నూతన స్పానిష్ [illegible] నేడు ప్రమాణ స్వీకారం చేశారు. స్పానిష్ మంత్రి వర్గాన్ని [illegible] అదుపులో ఉంచుకోటానికి జనరల్ ఫ్రాంకో మంత్రి వర్గంలో ఈ కొత్త మార్పు చేశారు.

అమెరికా అణ్వస్త్ర పరీక్ష

చైనా నిరసన

టోక్యో, జూలై 11

అత్యున్నత గగన పథం నుంచి అమెరికా జరిపిన అణ్వస్త్ర పరీక్ష అణ్వస్త్ర యుద్ధ చర్యేనని చైనా విమర్శించింది.

టెలిస్టార్ ప్రసారం చేసిన చిత్రాలు

బి. బి. సి. టెలివిజన్ తెరపై కానవచ్చినట్టు వార్త

లండన్, జూలై 11

అమెరికా ప్రయోగించిన టెలిస్టార్ ఉపగ్రహం ప్రసారం చేస్తున్న టెలివిజన్ చిత్రాలను బ్రిటిష్ ఉపగ్రహ వేదశాలలో మానిటరింగ్ తెరలపైన చూడగలుగుతున్నట్టు బి బి సి ప్రకటించినది.

ఆ ఉపగ్రహం బ్రిటిష్ గగనసీమలో ఉండగా టెలివిజన్ తెరపైన కొద్ది క్షణాలసేపు ఒక మనిషి ముఖం కానవచ్చినదట.

ఆ చిత్రం మొదట అస్పష్టంగా వచ్చినది. అప్పుడు ఒక సాంకేతికుడు మానిటర్‌ను సరిగా తిప్పగా చిత్రం స్పష్టంగా వచ్చినది. కొద్దిసేపు కనిపించి అదృశ్యమైనది.

పరిశీలక కంట్రోలు ద్వారా టెలిస్టార్‌ను మూసివేసే సమయానికి మూడు నిమిషాలు ముందు ఈ చిత్రాలు వచ్చినవి.

స్థానిక కాలమానం ప్రకారం రాత్రి ఒంటిగంటకు ఈచిత్రం వచ్చినది. బ్రిటిష్ సాంకేతికులు ఇంకా లాభం లేదని నిస్పృహ చెందుతున్న సమయంలో ఈ ఉత్సాహకర సంఘటన జరిగినది. అట్లాంటిక్ ప్రాంతానికి టెలిస్టార్ పంపే తొలి చిత్రాన్ని సేకరించిన సంఘటనను ప్రసారం చేయడానికని బి బి సి. రాత్రి మామూలు సమయానికి నిలిపివేసే ప్రసారాలుకొన సాగిస్తూనే వచ్చినది.

టెలిస్టార్ ఆరవ ప్రదక్షిణం చేస్తున్న సమయంలో దానినుంచి ఒక చిత్రం ప్రసారమైనట్టు ఈ చిత్రాన్ని అమెరికాలో టెలివిజన్లు ఉన్నవారందరు చూడగలిగినట్టు వార్త వచ్చినది.

వెంటనే బ్రిటిష్ సాంకేతికులు టెలిస్టార్ వెళ్లడానికి నిర్ణయించిన మార్గం వైపు తమ 85 అడుగుల వ్యాసంగల టెలిస్కోప్‌ను తిప్పారు. కాని 17 నిమిషాలు అన్వేషిస్తే కానివారికి ఉపగ్రహం దొరకలేదు.

ఫ్రాన్సులో కూడా ఉపగ్రహ సంకేతాలను సేకరించ గలిగారు.

(ఎ.పి యు ఎస్.ఐ.)

'దురాక్రమణను సహించం'

ఇజ్రాయల్‌కు సిరియా సేనాధిపతి హెచ్చరిక

డమాస్కస్, జూలై 11

సిరియా దక్షిణ సరిహద్దులో ఇజ్రాయిల్ దురాక్రమణకు పూనుకొంటే నలిచి పారేస్తామని సిరియా సైనికాధిపతి జనరల్ అబ్దుల్‌కరీమ్ స్సాహెద్దీన్ నిన్న హెచ్చరించారు.

బ్యూనోస్ ఏర్స్, జూలై 10

ప్రైవేటు యజమానులు నడుపుతున్న 1900 బస్సులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా బ్యూనోస్ ఏర్స్‌లో నేడు రాకపోకలు స్తంభించాయి.

ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్, మంగోలియా రాయబారి దషిక్ అదిల్‌బిష్‌తో ముచ్చటిస్తున్న దృశ్యం.

అమ్మకం పన్నుకు సమగ్ర శాసనం

శాసనసభ వచ్చే సమావేశంలో ప్రవేశ పెట్టనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూలై 11

రాష్ట్రంలో యిప్పుడున్న అమ్మకం పన్ను పద్ధతిలో సహేతుకమైన మార్పులు చేయడానికి అవసరమైన శాసనాన్ని శాసనసభ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు

రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో వున్న అమ్మకం పన్ను పద్ధతిని పరిశీలించి, వ్యాపారానికి దెబ్బతగలని విధంగా అధిక మొత్తం వసూలుకు సిఫార్సు చేయవలసిందిగా ప్రభుత్వం ఆర్థిక పరిశోధనా మండలిని కోరిందని ముఖ్యమంత్రి తెలియ చేశారు.

పరిశీలన జరపడానికి మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. యస్. లోకనాథన్ అంగీకరించారు. వచ్చే అక్టోబర్ నాటికి ఆయన నివేదిక సిద్ధం కాగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది. సిఫార్సులను పరిశీలించిన అనంతరం నవంబర్‌లో జరుగనున్న శాసన సభ వచ్చే సమావేశంలో ప్రభుత్వం అవసరమైన బిల్లును ప్రవేశ పెడుతుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్య మండలుల సమాఖ్య తనకు యితర మంత్రులకు ఏర్పాటు చేసిన సన్మాన సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ

(మిగతా 6వ పేజీలో)

గోల నిరోధక మహాసభలో గోల

శాన్ రీమో, ఇటలీ, జూలై 11

గోల నిరోధక మహాసభ సమావేశం నేడిక్కడ గోలతోనే ప్రారంభమైనది.

గోలను అరికట్టడ మెలాగనే సమస్యపై చర్చ జరపడానికి ఇక్కడ సమావేశమైన 60 మంది ప్రతినిధులు తమ ప్రసంగాలను ఏమాత్రం వినలేక పోయారు. కారణం? రోడ్డు మరమ్మతు చేసేవారు పెద్ద పెద్ద సుత్తెలతో బయట సిమెంటు రోడ్డును పగలగొడుతుండడమే. (ఎ. పి.)

సీలేరు వివాదం

వచ్చే నెలలో అగ్రస్థాయి సభ

కటక్, జూలై 11

సీలేరు నదిపై డామ్ నిర్మాణ స్థలాన్ని నిర్ణయించడానికి ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ సి యం. త్రివేది మధ్య ఢిల్లీలో వచ్చే నెల ప్రారంభంలో సమావేశం జరుగుతుందని నేడిక్కడ తెలియవచ్చింది. [పి.టి.ఐ]

నేడే రాష్ట్రపతికి పౌర సన్మానం

హైదరాబాద్, జూలై 11

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ రేపుసాయంత్రం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పౌరసన్మానం ఏర్పాటు చేసింది.

ఆరేళ్ళ తరువాత అల్జీరియాలో బెన్ బెల్లా పునఃప్రవేశం

రబాత్, జూలై 11

అల్జీరియా ఉపప్రధాని బెన్‌బెల్లా మొరాకో సరిహద్దుదాటి నేడు మధ్యాహ్నం విజేతగా తన స్వదేశంలో ప్రవేశించారు

నేటి రాత్రి ఆయన ట్లెమ్సెన్ చేరుకొంటారు. తనకు విధేయులైన విమోచన సైన్యాల ఆధీనంలో ఉన్న ఒరాన్ పట్టణానికి ఆయన వెడతారు. బెన్ బెల్లా రానున్నారన్న వార్తపట్ల ట్లెమ్సెన్‌లో పర్వానీతమైన హర్షోత్సాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నట్టు కళ్ళారా చూసినవాళ్ళు వర్ణిస్తున్నారు. [డి.పి.ఎ]

ఒకేరోజు రెండు అణ్వస్త్ర పరీక్షలు

అమెరికా ప్రయోగం

వాషింగ్టన్ జూలై 11

క్రిస్మస్ దీవి సమీపంలో వాతావరణంలో ఒక అణ్వస్త్ర ప్రయోగాన్ని నెవాడాలో ఒక భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను అమెరికా నేడు జరిపింది.

సీలేరు వివాదం ఇంకా అపరిష్కృతంగానే ఉన్నది

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 11

ఎగువ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు రెండవ దశకు స్థలనిర్ణయాన్ని గురించి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య వివాదం ఇంకా పరిష్కారంకాలేదని అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు వెల్లడించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల లేవదీసిన అరగంట చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.

ప్రథమ దశకు సంబంధించినంతవరకు గుంటవాడవద్ద ఒరిస్సా భూభాగంలో ఒక ఆనకట్ట కట్టడానికి దానికి అవసరమైన కాఫర్ డామ్ కట్టడానికి ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించినట్టు ప్రణాళికా సంఘం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సలహాదారు శ్రీ నాగ్ గత మార్చిలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ పరచారని మంత్రి చెప్పారు.

ఈ సౌకర్యాలు లేనిదే జద్దుగోడ నిర్మాణం అసాధ్యమని భావిస్తున్నట్టూ గోడనిర్మాణంలో యితర సమస్యల పూర్తికి ఒరిస్సా ప్రభుత్వ అంగీకారం లభిస్తుందని తాను భావిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

1946వ సంవత్సరములో ఒరిస్సా, ఉమ్మడి మద్రాసు ప్రభుత్వాలమధ్య జరిగిన మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి ఒడంబడికలోని 16వ క్లాజు ననుసరించి అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం సీలేరు నదిపై రెండు కేంద్రాలలోను, 99 సంవత్సరాల వరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఒరిస్సా ప్రభుత్వం ఆమోదించినదని చెప్పారు. ఈ కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సాలోని వినియోగదారులకు మామూలు షరతులపై విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తుంది.

99 ఏళ్ళ గడువుతీరిన తర్వాత మొత్తం ఉత్పత్తిలో 50 శాతంవరకు కోరడానికి ఒరిస్సా ప్రభుత్వానికి హక్కు ఏర్పడుతుంది.

అయితే పెట్టుబడి ఖర్చులో తగిన దామాషాప్రకారం ఒరిస్సా తనవాటను భరించాలి. ఆతర్వాత విద్యుచ్ఛక్తి వినియోగాన్ని బట్టి ఉభయ ప్రభుత్వాలు మెయిన్‌టెనెన్సు, ఆపరేషన్ ఖర్చులు భరిస్తాయి.

ఈ ఒడంబడిక ప్రకారం పథకాన్ని రెండవ ప్రణాళికలో చేర్చేనిమిత్తం ఎగువ సీలేరుపథకం మొదటిదశనిర్మాణానికి సంబంధించిన నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1958 సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రణాళికా సంఘం ఆమోదం కొరకు పంపడం జరిగింది.

నివేదికకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి సలహా సంఘం ఆమోదం లభించినప్పటికీ ఒరిస్సా ప్రభుత్వం వెలిబుచ్చిన అభ్యంతరాల దృష్ట్యా తుది ఆమోదం యివ్వడానికి వీలుకలగలేదని భారత ప్రభుత్వం తెలియచేసింది. ఒరిస్సా ప్రభుత్వం ఆక్షేపణలు ముఖ్యంగా యీ క్రింది విధంగా వున్నాయి.

ముమ్ముందు డామ్‌గాఅభివృద్ధి చెందే గోడను గుంటవాడా వద్ద నిర్మించడం ద్వారా నీట మునిగిపోయే ప్రాంతంలో అధిక భాగం ఒరిస్సాలో వుంటుంది దీని వల్ల ఒరిస్సాకు ఏ విధమైన లాభం లేదు.

గుంటవాడావద్ద డామ్ నిర్మాణంతో ఒరిస్సా ప్రభుత్వం తలపెట్టిన బలిమేలా డామ్‌లం మునిగి పోతుంది. ఎగువ సీలేరు ప్రాజెక్టుకు నిరంతరం నీటి సరఫరాకై జలపుట్ డామ్ ఎత్తు పెంచడానికి ఒరిస్సా ప్రభుత్వం అనుమతి లేకుండానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. 1946వ సంవత్సరం ఒడంబడికలో అంగీకరించిన మేరకు ఒరిస్సాలోని వినియోగదారులకు విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం ఒరిస్సాలో ట్రాన్స్మిషన్ లైన్ల నిర్మాణానికి ఎగువ సీలేరు ప్రాజెక్టులో ద్రవ్యం కేటాయించలేదు.

1946లో మాచ్‌ఖండ్ ఒడంబడికపై సంతకాలు చేసినప్పుడు సీలేరువద్ద ఇరవై వేల కిలోవాట్లకు మించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయడం జరగదనికాము భావించినట్టు ఒరిస్సాప్రభుత్వం వాదన. అదే నమ్మకంతో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం రెండుస్థలాలను అభివృద్ధి పరచడానికి ఒరిస్సాప్రభుత్వం అంగీకరించింది. ఒక్క ఎగువసీలేరు ప్రాజెక్టుపై మూడుంతల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదన అసలు ఒడంబడిక లక్ష్యాలకే విరుద్ధమనీ ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం తెలియజేసింది "సీలేరు నదీ జలాలను యిప్పుడు ఉద్దేశిస్తున్న విధంగా వినియోగపరచడానికి ఒరిస్సా ప్రభుత్వం తన హక్కును వదలుకోజాలదు"

సత్వర పరిష్కార నిమిత్తం ఒరిస్సా ప్రభుత్వంతో చర్చలు జరపవలసిందిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. తదనుగుణ్యంగా 1959వ సంవత్సరం జూలై 14వ తేదీన హైదరాబాదులో చర్చలు జరిగాయి సమావేశంలో ఏకాభిప్రాయం కుదరనందున, ప్రణాళిక సంఘసభ్యుడు శ్రీ సి. యం. త్రివేది సూచనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒరిస్సా ముఖ్యమంత్రితో సంప్రదించి ఉభయుల మధ్య ఢిల్లీలో చర్చలు జరగడానికి ఏర్పాటు చేశారు.

బలిమేలా డామ్ నిర్మాణానికి ఆటంకం కలుగని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎగువ సీలేరు ప్రాజెక్టుపై మొదటి దశను నిర్మించ వచ్చుని వారి చర్చల ఫలితంగా నిర్ణయం జరిగింది. గుంటవాడా లేదా బలిమేలా వద్ద నీటిని నిలువ చేయడానికి ఆర్థికంగా ఏది లాభసాటిగా వుంటే దానిని అమలు పరచడం జరుగుతుంది. స్టోరేజి నిర్మాణానికి ఉభయ రాష్ట్రాలు చెరిసగం ఖర్చును భరించాలి. దీనిని మూడవ ప్రణాళికలో చేర్చాలన్న విషయం ఎన్నిక చేసే నిమిత్తం ఎగువ సీలేరు ప్రాజెక్టు రెండవ దశను గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలిమేలా ప్రాజెక్టును గురించి ఒరిస్సా ప్రభుత్వం నివేదికలను సమర్పించాలి. ఏదో ఒక రాష్ట్రం ఎన్నిక చేసిన డామ్ నిర్మాణానికి నిర్ణయిస్తే రెండవరాష్ట్రం తగినంత ధనాన్ని ప్రణాళికలో కేటాయించాలని యిద్దరు ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చర్చలలో తీర్మానించారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణానికి సంబంధించిన అంచనాను ప్రభుత్వం ఆమోదించి కేటాయింపును 628 లక్షలనుంచి 927 లక్షలకు పెంచిందని మంత్రి చెప్పారు.

తగాయిదా శాశ్వత పరిష్కారం గురించి చెబుతూ, ఒరిస్సా వైపు గుంటవాడా వద్ద గోడనిర్మాణానికి ఒరిస్సాప్రభుత్వం అనుమతి నిరాకరించిందని శ్రీ సుబ్బారెడ్డి తెలియ చేశారు. ఈసమస్యను పరిష్కరించేనిమిత్తంఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు గత సంవత్సరం జూలై 17, 18 తేదీలలో హైదరాబాదులో సమావేశమైనారు. ఉభయరాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు రెండు ప్రాజెక్టులపై కొత్తఅంచనాలనుసిద్ధపరచి 1961 ఆగస్టు నెలాఖరులోగాతమ తమ ప్రభుత్వాలకు సంయుక్త నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రుల సమావేశంలో తీర్మానించారు. ఉభయ చీఫ్ ఇంజనీర్లు సిద్ధపరచిన అంచనాలలో చాలా తేడా వచ్చింది. అంగీకరించిన విధంగా, పరిశీలనతో గోడనిర్మాణానికి ఒరిస్సా చీఫ్ ఇంజనీర్ తయారు చేసిన అంచనాలో కేటాయింపు లేకపోవడమే యిందుకు కారణం.

శ్రీ త్రివేది ఉభయ ముఖ్యమంత్రులతో సంప్రదించిన అనంతరం, కేంద్ర జలవిద్యుత్ సంఘ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల సాంకేతిక అధికారులను ఢిల్లీలో కలుసుకొని ఉభయులకు ఆమోదకరమైన నిర్ణయం చేయాలని సూచించారు. వారి మధ్య ఏకాభిప్రాయం కుదరని పక్షంలో యీ సమస్యను శ్రీ త్రివేదికి నివేదిస్తే ఆయన తన సిఫార్సును ఉభయ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు తెలియ పరుస్తారు.

ఈ నిర్ణయం మేరకు శ్రీ బి. యస్. నాగ్ శ్రీయాదవ్ మోహన్, యితరులతో కూడిన కేంద్ర నిపుణుల బృందం ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లతో కలసి గుంటవాడా బలిమేలా డామ్ స్థలాలను పరిశీలించింది. ఆ తర్వాత కమిషన్ సభ్యుడు శ్రీ ఎ. యస్. ఖోస్లా కూడా డామ్ ప్రాంతాన్ని సందర్శించి ఉభయపక్షాల చీఫ్ ఇంజనీర్లతో చర్చలు జరిపారు. గుంటవాడావద్ద ఒరిస్సావైపు కాఫర్ డామ్ నిర్మాణానికి ఒరిస్సా అంగీకరించిందని శ్రీ నాగ్ గత మార్చిలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేశారు.

గోడ నిర్మాణానికి యీ సౌకర్యాలు ప్రాథమికమైనవి కాబట్టి తక్కిన భాగం పనికి కూడా ఒరిస్సా ప్రభుత్వం అంగీకరిస్తుందని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్లు గత ఏప్రిల్ 26 తేదీలలో ఢిల్లీ వెళ్ళి కేంద్ర జలవిద్యుత్ సంఘంతో చర్చలు జరిపారు. ఆ సమావేశంలో చేసిన నిర్ణయం గురించి యింతవరకు తెలియలేదు. ఎగువ సీలేరు రెండవదశ ప్రాజెక్టు స్థల నిర్ణయం పై తగాయిదా యింకా పరిష్కారం కాలేదని దీనికి బట్టి తెలుస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి ఉపన్యాసం చేశారు.

అంతకుపూర్వం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, 1946వ సంవత్సరం ఒడంబడికను అమలుపరచాలన్న ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య 1959 సెప్టెంబర్‌లో జరిగిన ఒడంబడిక రద్దుఅయినట్టు భావించాలని పేర్కొన్నారు.

దేవయ్యా...

ఒరే అబ్బాయ్ నీవు అదృష్టవంతుడివి గనుక మళ్లీ [illegible], [illegible] [illegible] [illegible] వచ్చి ఉండుమ.

సమాచారం

దృష్టిని పరీక్ష చేయించుకుని సరియైన కండ్ల జోళ్ళకు సరసమైనధరలపై పొందాలంటే దస్తూర్ అండ్ సన్స్ ఆప్టీషియన్స్ రిఫ్రాక్షనిస్ట్ క్లినిక్ 87-బి. సరోజినిదేవి రోడ్. తాజ్ మహల్ హోటల్ ప్రక్కన, సికిందరాబాద్ వారి సలహాను తీసుకోండి ఫోన్ 72133 సమయాలు 10 నుంచి 2 వరకు 5 నుంచి 8 వరకు.

పంచాంగం

గురువారం

12-7-1962

శుభకృతు నం॥ర ఆషాఢ శుద్ధదశమి (రాత్రి) 9-11 వరకు, స్వాతి ఉదయం 1-48 వరకు వర్జ్యం పగలు 2-40 మొదలు 4-22 వరకు

వ్యాపారస్థులకు :- వెండి బంగారాలు తేజీ. ప్రత్తి నూలు తేజీ, నూనెదినుసులు ధరలు పెరుగుదల. ఎరుపు ధాన్యాలు ధరలు తేజీ.

రైతులకు :- కోతలకు, ఫలములు పుష్పములు సేకరించుటకు, పశువులు కొనుటకు, చెట్లుబడులకూ వనోయము నాటుటకు అనుకూలము.

మంచిరోజు :- నూతన ప్రారంభములకు శుభకార్యాలకు డబ్బు లావాదేవీలకు. దస్తావేజులు పూర్తి చేయుటకు ఆస్తి కొనుటకు. నూతన గృహప్రవేశముకు ఉద్యోగములో చేరుటకు. తయారీదారులు, ఆంధ్రరాష్ట్రంకు మంచిది.

అదృష్ట సంఖ్యలు :- 3-8-0

ఆంధ్రభూమి

గురువారం జూలై 12 1962

లడక్ ప్రాంతంలో చైనా ఎత్తుగడలు

లడక్ ప్రాంతంలో భారత సైనికుల గస్తీ స్థావరాన్నొక దాన్ని చైనా సేనలు చుట్టుముట్టినందుకు కేంద్రప్రభుత్వం చైనాకు మొన్నపంపిన ఆక్షేపణ పత్రం, మనం పంపుతూన్న ఆక్షేపణ పత్రాల అనంత పరంపరలో ఒకటి. ఉభయ దేశాల మధ్య చిరకాలంనుండి ఆక్షేపణ పత్రాలు యిచ్చిపుచ్చుకోవడాలు యీ పాటికి సంప్రదాయంగా స్థిరపడ్డాయి. ఏనాడో లడక్‌లోకి చైనా చొచ్చుకు వచ్చి మిలిటరీ స్థావరాలను ఏర్పరచుకుంది రోడ్లు నిర్మించింది. తిన్న పేచుకు పూర్తిగా బాగా బలపడింది. మనం చూడబోతే మీనం మేషం లెక్కగట్టి, చిరకాలం నుండి ప్రతీక్షిస్తూ, కూర్చుని, చివరకు యీమధ్యనే కొంచెం కదలిక చూపించాము. మన సైన్యాలు కూడా కదిలాయనీ, కొన్ని గస్తీ స్థావరాలేర్పరచాయనీ, క్రిందటి మాసం శ్రీ నెహ్రూ పార్లమెంటులో వ్యక్తం చేశారు.

ఆపాటి రక్షణ చర్యకూడా చైనాకు చికాకు కలిగిస్తున్నది. అందువల్ల బెదిరింపు ఎక్కువ చేసి, సాయుధ సంఘర్షణ రాగలదు సుమా అన్నట్లు సైనిక విన్యాసాలు చూపిస్తున్నది. ఐతే- స్థానికంగా చిన్న చిన్న సంఘర్షణలకు తలపడుతుందా అంటే, ఇతమిత్థంగా ఎవరూ చెప్పలేరు. అసంభవమైతే కాదుగాని ఝళిపింపుతోటే ఆగిపోవచ్చు. స్థూలంగా చూస్తే సంఘర్షణల అవసరం చైనాకు లేదు లడక్ ప్రాంతాన్ని గట్టిగానే ఆక్రమించుకుంది అదీకాక, పెకింగ్ ప్రభుత్వానికి ప్రస్తుతం స్వదేశంలోనే బోలెడన్ని సమస్యలున్నాయి

ఐతే - తాను స్వయంగా తలపట్లలోకి దిగినా దిగక పోయినా, కొత్తగా నేస్తం కట్టిన పాకిస్తాన్‌ను పురిగొల్పి కాశ్మీర్ మీద దాడి చేయించవచ్చు. ఎప్పటికైనా ఆ ప్రమాదం ఉన్నదే ఇప్పుడు మరీ ఉన్నది పద్నాలుగేళ్ల నుండి పాకిస్తాన్ పోకడలను గమనిస్తే, వాటిలో ఒక పద్ధతి గోచరిస్తుంది. స్వదేశంలో అశాంతి అలజడి ఎక్కువైనప్పుడలా ఇండియా "బూచి"ని చూపించి ద్వేష ప్రచారాన్ని ఎక్కువ చేసి ప్రజలదృష్టి అటు మళ్లించడం పాకిస్తాన్ పాలకవర్గం కనిపెట్టిన చిట్కా. అయూబ్ ఖాన్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఇండియాపై ద్వేష ప్రచారాన్ని కొంత అదుపులో పెటాడు. సైనికనియంతృత్వపు మోజు కాస్తా ప్రజలకు తీరిపోయాక. ద్వేష ప్రచారం మళీ ఎప్పటిధృతికి వచ్చేసింది. పాకిస్తాన్‌లో మొన్న కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చాక. అసంతృప్తి ఒక్కుమ్మడిగా పైకివచ్చి పూర్వపు రాజకీయ నాయకులు మళ్ళీ తలలెత్తుతున్నారు ఏం చెయ్యాలో తోచక అయూబ్ ఖాన్ చికాకు పడుతున్నాడు అందుచేత ఇండియా "బూచి"ని పైకి తియ్యడానికి యిది సరియైన తరుణం. కాశ్మీర్‌పై దాడికి ప్రజలను రెచ్చగొట్టవచ్చు చైనా ప్రోద్బలం, సహాయం, కూడా లభిస్తాయి

అందువల్ల లడక్ ప్రాంతంలో భారత గస్తీ సైన్యాలకు ఉభయపార్శ్వాల నుండీ ప్రమాదం పొంచి ఉంది

ప్రమాదాలను నివారించడానికి ఇండియా చేయగలిగింది ఏమీలేదు. అప్రమత్తంగా ఉండి. ఎప్పటికప్పుడు పరిణామాలను జాగ్రత్తగా ఎదుర్కొనవడ మొక్కటే మనకర్తవ్యం.

అవన్నీ స్పష్టంగా బైటకి కనబడే ప్రమాదాలు పాకిస్తాన్ చైనాలకు మద్దతుగా— మన దేశంలోనే ఉన్న అదృశ్య శక్తుల మాటేమిటి? పాకిస్తాన్ గూఢచారులూ చైనా గూఢచారులూ. మనదేశంలోనే సమృద్ధిగా ఉన్నారు. వాళ్ళ చర్యలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో మనకు తెలియవు. కాని, బలమైన తీవ్రమైన చర్యలు తీసుకోవడానికి మన పాలకవర్గం వెనుకాడుతున్నదనే సంగతి. మాత్రం లీలగా అప్పుడప్పుడు లీలగా బైట పడుతూంటుంది. ఉదాహరణకు లడక్‌లో ఉదంతం వెలువడిన నాడే మరొక వార్త కూడా ప్రచురింపబడింది. వియాంగ్ పీ చియాంగ్ అనే చైనావాడు ఢిల్లీలో ఒక క్షవరశాలను నడిపిస్తూండేవాడట. అతడు ఇండియా వ్యతిరేక చర్యలు నడిపిస్తూండడం వల్ల, దేశం విడిచిపొమ్మని కేంద్ర హోమ్ శాఖ అతడిని ఆజ్ఞాపించిందట అయితే అతడు దేశం విడిచి పోలేదు. మకాం మాత్రం ఢిల్లీ నుండి బొంబాయి మార్చాడు ఆరోగ్య కారణాల వల్ల మరొక మూడు మూసాల పాటు తనను ఇండియాలో ఉండనివ్వవలసిందని అతడు అర్జీ పెట్టుకుంటే. హోమ్‌శాఖ అంగీకరించిందట బొంబాయిలో కూడా అతడు గూఢచారి చర్యలలో పాల్గొంటున్నాడని సి ఐ డీ పోలీసుల అనుమానం. కాని హోమ్‌శాఖ అనుమతించి నందువల పోలీసులు ఏమీ చెయ్యలేక పోతున్నారు. పోలీసులు హోమ్‌శాఖకు మళ్లీ గట్టిగా ఉత్తరాలు వ్రాశారట

ఇండియానిండా చైనా, పాకిస్తాన్ గూఢచారులున్నారు వాళ్ళందరిపట్లా కేంద్రప్రభుత్వం ఉదారంగా ప్రవర్తిస్తున్నది. ఈ ఔదార్యమే మనకు ముప్పు తెస్తున్నది ఇండియాలోని ప్రతిపట్టణంలోనూ చైనీయులు జోళ్ళ దుకాణాలనీ, పంటి వైద్యమనీ, హోటళ్ళనీ, మంగలిషాపులనీ పెట్టుకుని సమృద్ధిగా ఉన్నారు. పాకిస్తానీయుల సంగతి సరేసరి. తాత్కాలికమైన పాస్ పోర్టులతో వచ్చి యిక్కడ ఉండిపోయినవారు కేరళలోనూ బొంబాయిలోనూ ఆంధ్రప్రదేశ్‌లోనూ. ఉత్తర ప్రదేశ్‌లోనూ వందల కొద్దీ ఉన్నారు. ఇక్కడే యిలా ఉన్నప్పుడు లడక్ ప్రాంతంలో పరిస్థితి మరీ అయోమయంగా ఉండి ఉంటుంది.

ఇలా ఎటు చూసినా ఇండియా ప్రభుత్వానికిది పరీక్షా సమయం. ఎంతో అప్రమత్తతతో. జాగరూకతతో ప్రవర్తించి. ధైర్యమైన చర్యలు తీసుకుంటేగాని దేశ భద్రతకు ముప్పు వచ్చేటట్లున్నది.

వినాయకుడి వీణ

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గారి కేరళ యాత్ర నిష్ఫలమే అయినట్టుంది. అంత శ్రమపడి అమాంతాన అందరు నాయకులనూ కలుసుకొని మంతనాలు జరిపి చివరకాయన తేల్చిన దేమిటంటే యిప్పుడున్న మంత్రివర్గం యిలాగే కొనసాగుతుందని. అంతకంటె గత్యంతరం ఆయన రాజ్యతంత్రానికి కూడా పట్టలేదు. తీగలాగితే డొంకంతా కదులుతుంది ఏ మాత్రం మార్పు తెచ్చినా మొదటికే ముప్పు వచ్చేటట్టుంది. అందుచేత మిశ్రమ మంత్రివర్గం యిప్పుడున్నట్లే కొనసాగాలని ఆయన సముచితమగు పద్ధతిలో తీర్పుచెప్పారు. థాను పిళ్ళేగారు యథాతథంగా ఉంటారు. పి. ఎస్. పి. తో విడిపోయి కాంగ్రెస్ పార్టీ స్వశక్తిమీద ఆధారపడి మంత్రి వర్గాన్నేర్పరచాలనే కేరళ కాంగ్రెస్ నాయకుల కోరిక కోరికగానే మిగిలిపోయింది. విజయం ఎవరిది?

* * *

అసలా కేరళకు రాజకీయంగా అస్థిరత తప్పదు అక్కడ ఎవరికి వారే బలవంతులు. కాలొకరు లాగితే కొమ్మొకరు లాగుతారు. పి.ఎస్.పి.లో అవినీతి ఎక్కువయిందని కాంగ్రెసు వారంటె కాంగ్రెస్‌లో మాత్రం తక్కువుందా అని పి. ఎస్. పి. వారు అంటారు. ఒకరికొకరికి పడదు. అయినా నిర్బంధ దాంపత్యంవలె రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. మంత్రివర్గంలో ఏకీభావం లేకపోవడం వల్ల రాష్ట్రంలో రాజకీయమైన అస్థిరత ఏర్పడినా సరే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడినా సరే కాంగ్రెస్ పార్టీకి కావలసింది ఎలాగైనా అధికారంలో ఉండడం. [illegible] ఈ సదాశయాన్ని కాదనగలవారెవరు?

* * *

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ మొన్న నొక ఫీట్ చేశారు. కలకత్తానుండి భువనేశ్వరం విమానంలో ప్రయాణం చేస్తూ ఆకాశం మధ్యలో విమాన చోదకుడిని తప్పుకోమని తామే విమానాన్ని నడిపారు. వాతావరణం సరిగా లేనందువల్ల సగం దూరం వచ్చాక విమానాన్ని తిరిగి కలకత్తా మళ్లించాలని పైలట్ నిర్ణయించాడట. కాని-పట్నాయక్ గారికి భువనేశ్వరంలో అర్జంటు పనులుండడం వల్ల వెనక్కి మళ్లడం ఆయన కిష్టం లేక పోయింది. అందుచేత పైలట్‌ను తప్పుకోమని తనే పైలట్ అయి విమానాన్ని సురక్షితంగా భువనేశ్వర్ చేర్చారు అయితే ఆయనకూడా గంట సేపు అవస్థపడవలసి వచ్చిందట.

అంతవరకూ బాగానే ఉంది. ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రికి విమానం నడిపే విద్య తెలుసునంటే అందరికీ సంతోషమే. శ్రీ పట్నాయక్ గారు "ఏ" క్లాస్ పైలట్. చాలా యేళ్ళ క్రితం తమ స్వంత విమానంలో ఇండోనీషియా నాయకుడు సొకార్నోను జకార్తానుండి ఢిల్లీ తీసుకువచ్చిన సాహసి. అదంతా నిజమే అయినా మొన్నటి సర్వీస్ విమానంలో పైలట్‌ను తోసిరాజని తాను విమాన చోదనను చేత పట్టడం ఎంతవరకూ సమర్థనీయం? సర్వీస్ విమానాలకూ పైలట్లకు కొన్ని నిబంధనలు ఉంటాయిగదా! విధులుంటాయిగదా! వాటిని అతిక్రమించి విమానం నడపడం తెలుసుకనుక పట్నాయక్ గారు అలా జోక్యం చేసుకోవచ్చునా? మరొక విమాన చోదకుడెవడైనా అలా మధ్యలో జోక్యం చేసుకుంటే ఏ ప్రభుత్వ అధికార్లు ఊరుకుంటారా? ఇన్సూరెన్సు కంపెనీలు ఊరుకుంటాయా?

* * *

మంత్రి పదవులలోకి వచ్చిన వాళ్ళలో అనేక వృత్తులవాళ్లుండవచ్చును-మంత్రిగా ఉన్న డాక్టర్లు అర్ధాంతరంగా ఆసుపత్రికి వెళ్ళి ఇంజెక్షను లిచ్చి ఆపరేషను చేసేస్తే [illegible]? ఈ లెక్కన మంత్రులు రైలు ఇంజను నడపవచ్చును; కాలేజీలలోకి వెళ్ళి ప్రొఫెసర్లను తప్పుకోమని తామే పాఠాలు చెప్పవచ్చును. మంత్రులు గనుక ఏది చేసినా చేయవచ్చుననే సిద్ధాంతాన్ని అంగీకరిస్తే - చివరకది మనల్ని ఎక్కడికి తీసుకువెళుతుందో తెలియదు.

* * *

అందరూ బిజయానంద పట్నాయక్‌లు కారుగనుక మనం బతికిపోయాం. లేకపోతే కష్టమే. ఒక చివర పట్నాయక్ వంటివారుంటే యింకొక చివర

(మిగతా 8వ కాలంలో)

వ్యాఖ్యలు / విమర్శలు

'సమితి దశవర్ష అభివృద్ధి కృషి'

ఐక్యరాజ్య సమితి దశవర్ష అభివృద్ధి కార్యక్రమంపై చర్చలో పాల్గొంటూ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రపంచంలో ఒకవంక కోట్లాదిజనం కనీస జీవిత సౌకర్యాలు విద్యావైద్య సహాయం లేక అలమటిస్తుంటే మరొకవంక కోట్ల కొలది డాలర్లు అంతరిక్ష పరిశోధనకు సంపన్న రాజ్యాలు వెచ్చిస్తున్నాయని అన్నారు.

సరిగా ఇదే సందర్భంలో కైరోలో బడుగుదేశాల ఆర్థిక సమస్యలను గురించి చర్చించడానికి ఆసియా. ఆఫ్రికా. దక్షిణ అమెరికా ఖండాలకు చెందిన దేశాల మహాసభ జరుగుతున్నది.

ఈనాడు రష్యా అమెరికా లాంటి కొన్ని సంపన్న దేశాలుమినహా ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందని దేశాలు ఒకే రకమైన సమస్యల్ని ఎదుర్కొంటున్నవి.

సంపన్న రాజ్యాలు సమితి ద్వారా కాక వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాలు చేయడానికి ఇష్టపడుతున్నవి. ఈ మధ్య అమెరికా రాయబారి హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు సమితి ద్వారా ఆర్థిక సహాయం చేయడం అసాధ్యం అవాంఛనీయం అనికొట్టి పారేశాడు:

స్తోమతగల సంపన్న రాజ్యాలు ఇంత పెద్ద మొత్తాలను సమితి ఆధీనంలో ఉంచడానికి ఒడంబడటం సాధ్యంకానిది. ఎంతైనా డబ్బుడబ్బే అని ఆయన వ్యాఖ్యానించారు. షరతులు లేకుండా ఆర్థిక సహాయం చేస్తున్నట్లు అమెరికా ఎంతచెప్పుతున్నప్పటికీ భారత సహాయ సంఘం ఇటీవల కనబరచిన ధోరణిని బట్టి సంపన్న రాజ్యాలకు తమ సహాయాన్ని కాంక్షిస్తున్న దేశాల రాజకీయ విధానాలపైన ప్రత్యేక దృష్టి ఉన్నదని యిజువైంది.

అందుకే సంపన్న రాజ్యాల సైనిక బడ్జెటులు ఎలావున్నా ప్రపంచ ఆర్థిక సాంఘిక అభ్యున్నతికి సమితి సమస్త నిధులు సేకరించి ముందుకు సాగిపోవాలని ఉథాంట్ అన్నారు అయితే స్తోమత కలిగివున్న దేశాలు ఈ కార్యక్రమానికి ఎంతవరకు చేయూత నిస్తాయో వేచిచూడవలసి వున్నది.

మన ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ మట్టుకు వాస్తవ పరిస్థితిని ఊహించి అభివృద్ధి చెందుతున్న దేశాలే నిధులు సమకూర్చుకొని కార్యక్రమనిర్వహణకు ఉపక్రమించాలని కనీసం ఈ దేశాల ఎగుమతులకు ప్రతిబంధకాలను తొలగించడం ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు సహాయపడాలని అన్నారు.

అభివృద్ధిచెందిన దేశాలు అన్నీ కూడ [illegible] తమ ఆర్థికాభ్యున్నతికి కృషి చేస్తే సమితి పూనుకొంటున్నదశ వర్ష అభివృద్ధి కృషికి తోడ్పాటు నివ్వడానికి సంపన్న రాజ్యాలు తామంతట అవే ఉత్సుకతను వెల్లడిస్తాయి.

* * *

అధికాహారోత్పత్తి సమాజవికాసం

రాష్ట్రంలో సమాజ వికాసకృషికి ఇంత వరకు 22 1/2కోట్ల రూపాయలు వ్యయమైనా ప్రజల్లో వికాస కార్యక్రమాల పట్ల అంతగా సదభిప్రాయం ఇంకా ఏర్పడలేదు. అందుకు కారణం పంచాయతీ సంస్థల్లో రాజకీయ ప్రయోజనాలను సాధించే దృష్టి అధిక పాళ్లల్లో వుండి నిర్మాణ కృషి లోపించడమే. వికాస కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది కూడా అంకెలలో అభివృద్ధిని చూపించడానికి అలవాటుపడి ఆరంగంలో అరితేరి పోయింది ఉదాహరణకు సమాజవికాస కృషి ఆరంభమైనవాటినుండి నేటి వరకు ఒక బ్లాకులో అంకెల ప్రకారం త్రవ్వ బడిన ఎరువు గుంటలను లెక్కవేసితే వందల సంఖ్యను దాటి వేల సంఖ్యకు చేరుకోవాల్సింది. కాని తీరా గ్రామాల్లో చూస్తే పెద్దఊళ్లలోనే ఎక్కడ పడితే అక్కడే పెంట దిబ్బలు కన్పిస్తాయి! మరి ఈ ఎరువు గుంటలను ఎక్కడ త్రవ్వారో దేవుడి కెరుక వికాస కేంద్రాలకు చెందిన అధికారులు అనధికారులు నిర్మాణ దృష్టిని అలవరచుకోవాలి ప్రతి బ్లాకు తనలక్ష్యాన్ని ఎంత వరకు సాధిస్తున్నదో పరిశీలించేందుకు ఏజన్సీ కూడా లేదు పరిశీలన కోసం ఒకఏజన్సీ ఉండాలి

ఆహారోత్పత్తి లక్ష్యాల్ని పెంచితే మరో పది కోట్ల రూపాయలు కేంద్రం సహాయం చేస్తానంటున్నది. మూడవ ప్రణాళిక అంతంవరకు 50 శాతం అధిక ఆహారోత్పత్తిని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రణాళికశాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధిక ఆహారోత్పత్తి సాధించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను రాష్ట్ర అసెంబ్లీలో వివరించారు.

గ్రామ వ్యవసాయోత్పత్తి ప్రణాళికలను తయారు చేయడానికి ప్రత్యేక

(మిగతా 7వ కాలంలో)

ఏనాటి కానాడు మాటలలో కొత్తదనాన్ని చూపించిన నోబెల్ బహుమతి గ్రహీత ఫాక్నర్

ఆక్స్‌ఫర్డ్ (మిసిసిపి) జూలై 6

ఇరవయ్యో శతాబ్ది ప్రముఖ గ్రంథ కర్తలలో ఒకరు అయిన విలియమ్ ఫాక్నర్ తన 64వయేట తనను రచనలకు ప్రేరేపించిన అమెరికా దక్షిణాది బస్తీలో దివంగతులైనారు,

1949లో సాహిత్యంలో నోబెల్ బహుమానం పొందిన పలచని ప్రశాంత వదనుడైన శ్రీ ఫాక్నర్ తనను గురించి ఒక సందర్భంలో ఇట్లా చెప్పుకొన్నారు "నేను రచయితను కాను కేవలం కథలు చెప్పుకొని బతికే వాడిని" "ఏనాటి కానాడు తన మాటలలో కొత్తదనం చూపించటంలో ఆయన సామర్థ్యం వర్ణనాతీతం; అంటారు విమర్శకులు.

ఫాక్నర్ మిసిసిపి రాష్ట్రం న్యూ ఆల్బనీలో 1897 సెప్టెంబరు 25న జన్మించారు. తరువాత కొన్ని సంవత్సరాలకు ఆయన కుటుంబం ఆక్స్‌ఫర్డ్‌కి తరలిపోయింది ఆయన పాఠశాలలో చదివింది చాలాతక్కువైన ఆయన విస్తృతంగా కావ్యపఠనం చేసినవారు. 1919లో అచ్చయిన ఆయన తొలిరచన పద్యం తరువాత ఆయన రచించిన పలు పద్యాలు. వ్యాసాలు అచ్చయినవి. 1924లో ఒక మిత్రుని ఆర్థిక సహాయంతో ఆయన తొలి పద్యగుచ్ఛం అచ్చయింది. దానిపేరు "దిమార్బుల్ ఫాన్".

ఆ తర్వాత ఫాక్నర్ మిసిసిపి యూనివర్సిటీలో పోస్టుమాస్టరుగా చేసి సంపాదించిన డబ్బుతో న్యూ ఆర్లియన్సుకి వెళ్ళారు. అక్కడ ఆయన గ్రంథకర్త షేర్‌వుడ్ ఆండర్సన్ పరిచయమైనారు. ఆయన ప్రోత్సాహంతోనే ఫాక్నర్ కథారచనకు ఉపక్రమించారు.

ఫాక్నర్ తన తొలినవల 'సోల్జర్స్ పే'ని (1926లో) ఆరువారాలలో పూర్తిచేశారు. మరుసటి సంవత్సరం ఆయన "మస్కిటోస్" (దోమలు) అనే నవల వ్రాశారు. న్యూ ఆర్లియన్సు బోహీమియన్లను దృష్టిలో పెట్టుకొని వ్రాసిన వ్యంగ్య రచన అది 1929లో ఫాక్నర్ నిజతత్వాన్ని [illegible] ఆయన "సార్టోరిస్" అనే నవల వెలువడింది. దానితో ఆ అంశానికి సంబంధించిన నవలలు వరుసగా వెలువడినవి యోక్నాపటావ్పా అనే కల్పిత కౌంటీ దానిముఖ్య పట్టణం జెఫర్సన్ గురించిన కథలు అనేకం వ్రాశారాయన [illegible] ఫాక్నర్ ఊరిని పోలి ఉంటుంది.

"సౌండ్ అండ్ ఫ్యూరీ" అనే నవల ఫాక్నర్ ప్రథమ విజయవంతమైన రచన అమెరికన్ కథా సాహిత్యంలో దీనికి సరిసాటిగా చాలా తక్కువ అని దీన్ని విమర్శకులు కొనియాడారు తర్వాత ఫాక్నర్ వ్రాసిన "యాజ్ ఐ లే డయింగ్" అనే నవలకూడా విమర్శకుల ప్రశంసల నందుకొన్నది. అయితే ఫాక్నర్ "శాంక్చ్యురీ" అనే నవల తొలిసారిగా పాఠకుల మన్ననలకు పాత్రమైంది.

మరుదశంలో ఫాక్నర్ 5 నవలలు చిన్న కథలు వ్రాశారు. కొంతవ పద్య గుచ్ఛాన్ని ప్రచురించారు. హాలీవుడ్ సినిమాలకు అనేక కథలు (స్క్రీన్ ప్లే) వ్రాసి ఇచ్చారు. ఆయన వ్రాసిన నవలలలో విమర్శకులు ఉత్తమోత్తమమైనదిగా పరిగణించబడిన "లైట్ ఇన్ ఆగస్టు" ఒకటి ఇంకా [illegible] అంతర్యుద్ధ కాలపు [illegible] "అబ్‌సోలమ్ అబ్‌సోలమ్" గ్రంథం 1936 "అన్ వాన్ క్విష్డ్" అనే [illegible] గ్రంథం 1939 వ్రాశారు.

1940 దశాబ్దంలో ఫాక్నర్ రచించిన ప్రముఖ గ్రంథాలు ఇవి. 'ది హామ్లెట్' సద్యకావ్యం "గోడౌన్ మోసెస్" ఇతర కథలు "ఇంట్రూడర్ ఇన్ ది డస్ట్" నీగ్రో శ్వేతజాతీయుల మధ్య సంబంధాల పరిశీలన "రిక్వియమ్ ఫర్ ఏ

(మిగతా 6వ పేజీలో)

సమితి శాశ్వత కార్యదర్శిగా ఉథాంట్

నార్వే విదేశాంగ మంత్రి సూచన

ఆస్లో, జూలై 11

సమితి ప్రస్తుత తాత్కాలిక ప్రధాన కార్యదర్శి భవిష్యత్తులో కూడా శాశ్వత ప్రధాన కార్యదర్శిగా కొనసాగాలని నార్వే విదేశాంగ మంత్రి హాల్వర్డ్ లాంగ్ కోరారు.

మొన్న రాత్రి ఇక్కడకు వచ్చిన సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ గౌరవార్థం ఏర్పాటయిన విందులో ప్రసంగిస్తూ హాల్వర్డ్ పైవిధంగా అభ్యర్థించారు

సమితి శాశ్వత ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికకు పోటీ చేయాలా లేదా అనే విషయంపై తానింకా ఎట్టి నిర్ణయమూ గైకొనలేదని ఉథాంట్ తమ సమాధానంలో పేర్కొన్నారు.

ధనిక బీద రాజ్యాలుగా ప్రపంచాన్ని రెండుగా విభజించడమే ఉద్రిక్త పరిస్థితికి కారణమని ఉథాంట్ అన్నారు.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం సంపన్న దేశాలు మరింత సంపదను చేకూర్చుకొంటుండగా బీద రాజ్యాలు మరింత బీదవిగా తయారవుతున్నాయని ఉథాంట్ పేర్కొన్నారు. ఆదర్శ ఆశయాల దృష్ట్యా ప్రపంచాన్ని విభాగించడంకంటె ఈఅఖాతమే తీవ్రతరమైనదని ఉథాంట్ అన్నారు

ఈ అఖాతాన్ని పూడ్చే సమస్యే నేటి దశాబ్దంలో ప్రధాన సమస్య అనీ, ఇదే రానున్న దశాబ్దాలకు కూడా వ్యాపిస్తుందనీ ఉథాంట్ అన్నారు.

సంపన్న దేశాల వనరులు శక్తినీ వర్ధమాన దేశాల పరిస్థితిపై ప్రయోగిస్తే ఈ అఖాతాన్ని రూపుమాపడమే కాక ప్రజానీకంలో శాంతి సౌభ్రాతృత్వాలను పెంపొందించడం జరుగుతుందనీ తద్వారా నవశకారంభమవుతుందనీ ఉథాంట్ అన్నారు. (ఏ.పి.)

పాక్ ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య ఇరాన్ మధ్యవర్తిత్వం

టెహరాన్ జూలై 11

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌ల మధ్య వివాదాల పరిష్కారానికి ఇరాన్ మధ్యవర్తిత్వాన్ని ఆఫ్ఘన్ ప్రభుత్వం అంగీకరించిన సందర్భంలో షా కాబూల్‌ను సందర్శించవచ్చునని ప్రధాని అలీ అమీ నిన్న తెలిపారు.

పాకిస్తాన్ షా ప్రతిపాదనను సంతోషంగా అంగీకరించినదని ఆయన వెల్లడించారు. (ఏ.పి.)

హైస్కూలు టీచర్ల పదవీ విరమణ వయస్సు

58 సంవత్సరాల వరకూ పెంచే విషయం పరిశీలిస్తున్నట్లు అసెంబ్లీలో విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 11

ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల వరకూ పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు నేడు అసెంబ్లీలో తెలిపారు. ప్రస్తుతం వారి పదవీవిరమణ వయస్సు 55 సంవత్సరాలు.

ప్రభుత్వ పంచాయతీరాజ్, బ్లాకులు పురపాలక సంఘాల క్రింద ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఇప్పటికే ఈ కార్యాన్ని వర్తింపచేయడం జరిగినదని ఒక్క ప్రశ్నకు శ్రీ రాజు సమాధానమిచ్చారు.

పదవీ విరమణ వయస్సు పెంచడం వల్ల కొత్తగా శిక్షణ పొందినవారు నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవలసివస్తుందనే వాదనను మంత్రి తిరస్కరించారు. యోగ్యతగల ఉపాధ్యాయుల కొరత వల్ల శిక్షకుల సర్వీసులుపూర్తిగా వినియోగించుకోవాలనీ. అందువల్లనే ప్రభుత్వం ఆ విధంగా ఉత్తర్వు చేసినదనీ అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు

ఈ విషయంపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు నమూనాను శ్రీ రాజు సభకు సమర్పించారు.

పదవీ విరమణ వయస్సు 58 గానీ 60 సంవత్సరాలకు గానీ పెంచే విషయాన్ని ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆ ఉత్తర్వులో పేర్కొనబడింది.

సవరించిన స్కేల్సు ప్రకారం రు. 60-150 ల మధ్యలోను అంతకులోపు స్కేలుగల వారి పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాలనుంచి 58కి పెంచడానికి నిర్ణయించినదనీ, అయితే వారి శరీర దార్ఢ్యత, సమర్థతలు విద్యాశాఖ డైరెక్టరుకు సంతృప్తి కలిగించాలనీ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఆరంభంలో ఈనిర్ణయం గైకొన్నదనీ ఈ ఉత్తర్వులో పేర్కొన్నారు

పూర్వ తెలంగాణా గ్రేడు ప్రకారం రు. 81-150ల స్కేలు పొందుతూ సవరించిన స్కేల్ ప్రకారం రు 60-150 పొందుతున్న ఉపాధ్యాయులకూ. రు. 81-180ల స్కేలునుంచి రు 75-150 ల స్కేలు వర్తింపచేసి అనంతరం సవరణ స్కేల్సు ప్రకారం రు. 110-180లు పొందుతున్న ఉపాధ్యాయులకు కూడా ఈ ఉత్తర్వు వర్తిస్తుంది.

శరీర దార్ఢ్యత లేక సామర్థ్యాన్ని, సర్వీసు రికార్డును పరిశీలించి 60 సంవత్సరాల వరకూ పదవీ విరమణ వయస్సు పెంచే విషయాన్ని యోచించడం జరుగుతుంది.

రవాణా సాధనాల్లో సమన్వయం

శ్రీ జగ్‌జీవన్‌రాం ఉద్ఘాటన

మదరాసు జూలై 11

దేశంలోని వివిధ రవాణా సాధనాల్లో ఇతోధిక సహకారం ఉండాలని కేంద్ర రవాణా మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడిక్కడ అన్నారు

"రైల్వేలలోగానీ నౌకల్లోగానీ రవాణా పథకంలోని ఏ శాఖలోనైనా అవరోధం ఏర్పడితే అది దేశపురోగమనాన్ని అరికడుతుంది" అనివారన్నారు.

మదరాసు హార్బరులోని రెండస్తుల ట్రాన్సిట్ షెడ్డుకు పునాదిరాతినుంచుతూ శ్రీ జగ్‌జీవన్ రాం. "రేవుల్లో వ్యాపారసరుకులను తొందరగా నిలువ చేసినంత మాత్రాన చాలదనీ వానిని త్వరగా రైళ్ళలోనో, రోడ్లమీదనో పంపే ఏర్పాటు కూడ చేయాల్సి ఉంటుంది." అని వారన్నారు.

దేశంలోని వివిధరవాణాసాధనాల్లో పరస్పరం సహకారం ఉంటేనేఇదిసాధ్యమౌతుందని కేంద్ర మంత్రి అన్నారు.

15 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఈ క్రొత్త భవనం, వచ్చే సంవత్సరం డిసెంబరు వరకు ఉపయోగం కొరకు పూర్తి అవుతుంది. యు. ఎన్‌.ఐ.

బెంగాల్ కౌన్సిల్‌కు కొత్త అధ్యక్ష, ఉపాధ్యక్షులు

కలకత్తా, జూలై 11

బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సునీతికుమార్ చటర్జీ డాక్టర్ ప్రతాపచంద్ర గుహరాయ్ తిరిగి ఎన్నికైనారు. పి. టి. ఐ.

(5వ కాలం తరువాయి)

మరొక రకం మంత్రులున్నారు. కనీసం ఉండేవారు. లోగడ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఒక తెలుగు మంత్రిగారు. తనకు వారం రోజులు సెలవు కావాలని సెలవు దరఖాస్తు చీఫ్ సెక్రటరీకి పంపారట! మరొకసారి ఒక పేద వ్యవసాయకూలీ తనకు అయిదెకరాల భూమి యిప్పించవలసిందని మంత్రిగారికి దరఖాస్తు పెట్టుకుంటే ఆ దరఖాస్తు మీద మంత్రిగారు "గివ్ హిమ్ ఫైవ్ యాకర్స్ ఆఫ్ ఎర్త్" అని నోటు వ్రాశారట. అలాంటి లీలలు ఎన్నో ఆ మంత్రిగారు చేసేవారని కథలుగా చెప్పుకునేవారు. ఇప్పుడు అలాంటి యిబ్బంది లేదు. ఇంగ్లీషు రాని మంత్రులు హాయిగా తెలుగులోనో ఉర్దూలోనో తమ బాధలు ఫైళ్ళలో వ్రాయవచ్చు. లాంఛనప్రాయమైన చదువుసంధ్యలు లేకపోయినా మొగల్ చక్రవర్తి అక్బరు అత్యాశ్చర్యకరమైన ప్రతిభతో దేశాన్ని పాలించి రాజ్యతంత్రాన్ని నడపలేదా?

* * *

రాజస్థాన్ గవర్నరు డాక్టర్ సంపూర్ణానంద గారు ఒక కొత్త సిద్ధాంతాన్ని లేవదీశారు దేశంలోని మత సంకుచిత్వాలకూ మత విద్వేషాలకూ కారణం మన దేశచరిత్ర అని ఆయన కనిపెట్టారు అసలా చరిత్రకారులు వ్రాసిన హిస్టరీ పుస్తకాలు అని ఆయన భావం కావచ్చు చరిత్ర వ్రాసే విధానంలో కొంత లోపం ఉండవచ్చునేమో గాని అసలు జరిగిన చరిత్రే కాదని చరిత్రకారులు గతాన్ని ఎలా తిరగ రాస్తారు? వ్రాస్తే అది చరిత్ర ఎలా అవుతుంది? ఆకాశంలో గ్రహాల గతికి పంచాంగాలు కారణం అంటే ఎంత సందర్భంగా ఉంటుందో సంపూర్ణానంద్ గారి సిద్ధాంతమూ అంతే సందర్భంగా ఉంది వర్తమానపు విలువలతో గత చరిత్రనూ గతకాలపు విలువలతో వర్తమానాన్నీ వ్యాఖ్యానించడానికి ప్రయత్నిస్తే రెండింటిని సరిగా అర్థం చేసుకోలేము. ముప్ఫై యేళ్ళ క్రితం "లవకుశ" నాటకాన్ని వ్రాసిన ఒక నాటక కర్త అందులో లవకుశలచేత "ఆ" హాత విధీ! భారతదేశమెంతటి దీనావస్థలో ఎంత దాస్యస్థితిలో ఉన్నది!" అనిపించాడు. ఆ నాటక కర్త-పాపం-దేశభక్తి వల్ల పొరబడి అలా వ్రాశాడు. ఆ ప్రేరణలో లవకుశుల నాటికాలం ఏమో మరచిపోయాడు.

(గోరా)

ఎన్నికలకుముందు నియోజక వర్గాలలో మంత్రుల పర్యటనలు

సముచితంకాదని అసెంబ్లీలోముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైద్రాబాదు జూలై 11

ఉప ఎన్నిక సందర్భంలో మంత్రులు ఆనియోజక వర్గానికి అధికార పర్యటనల "కార్యక్రమంపైన వెళ్ళ కూడదని ముఖ్యమంత్రి శ్రీ యన్ సంజీవరెడ్డి ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య చేసిన సూచనతో తన ఏకాభిప్రాయం తెలిపారు. అనేక అనుబంధ ప్రశ్నలను ఎదుర్కొనవలసి వచ్చిన ముఖ్య మంత్రి తన మట్టుకు తాను ఈ సూత్రాన్ని పాటిస్తున్నాననీ ఇతర మంత్రులుకూడా పాటిస్తున్నట్లు విశ్వసిస్తున్నాననీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ పోతరాజు అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్పుతూ ఏప్రిల్ ఆయిదు పదిహేను తారీఖులమధ్య ఆరుగురు మంత్రులు విజయవాడ పర్యటనలు సలిపారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఒకసారి తాను స్వయంగా విజయవాడ వెళ్లివచ్చాననీ. అయితే రోజువారీ అలవెన్సు [illegible] కోలేదని ప్రభుత్వ పనిమీద వెళ్ళాను కాబట్టి కేవలం 41 రూ. ల రైలు చార్జీలు మాత్రం పుచ్చుకున్నాననీ ముఖ్యమంత్రి తెలిపారు శ్రీ అన్వారుల్ అజీఖాన్ నిర్మాణాలు రవాణాశాఖ మంత్రి విజయవాడ పర్యటన అనధికార పర్యటనగా పరిగణించారు కాబట్టి టి.ఏ. కోరలేదు

ఆరోగ్య శాఖమంత్రి శ్రీ యస్. ఆర్. వై. శివరామప్రసాద్ ఇతర ప్రాంతాల పర్యటనలతోపాటు విజయవాడకూడా పర్యటించారు కాని ఇంతవరకు టి.ఏ. బిల్లు ఆ పర్యటనకోసం సిద్ధం చేయుటం జరుగలేదు ఆబ్కారీ మద్య నిషేధ శాఖల మంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావు ఇతర ప్రాంతాలలో సహా విజయవాడకూడా పర్యటించారు. టి.ఏ. ఇతర అలవెన్సుల క్రింద 433-60 రూ. లు వారు కోరారు.

శ్రీ ఆలపాటి వెంకటరామయ్య పౌర సరిపాలన శాఖకు సంబంధించి గుంటూరు జిల్లాల అధికార పర్యటన సందర్భంలో విజయవాడ వెళ్లారు టి.ఏ. ఇతర అలవెన్సుల క్రింద 228.50 రూ. లు కార్మిక మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి [illegible]తం ప్రయాణానికి టి.ఏ. ఇంకా ఇతర అలవెన్సుల క్రింద 232. రూ. లు కోరారు.

శ్రీ కె.యల్. నరసింహారావు (కమ్యూనిస్టు విజయవాడ) ఉపఎన్నికకు శ్రీ యం. ఆర్. అప్పారావు ఎలక్షన్ ఇన్చార్జిగా ఉన్నారు.ఎన్నికలు ముగిసే దాకా ఆయన అక్కడే ఉన్నారు వారు 436.00 రూ. లు ఆ కాలంలో అలవెన్సు క్రింద పుచ్చుకున్నట్లు ముఖ్యమంత్రి ఇప్పుడే తెలిపారు ఇది అధికారాన్ని దుర్వినియోగ పరచడం కాదా?

ముఖ్యమంత్రి: శ్రీ యం ఆర్. అప్పారావు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాబట్టి అక్కడ చాలా కాలం వుండవలసివచ్చింది. ఆ సమయంలో ఇతర జిల్లాల్లో చేసిన పర్యటనల కోసం టి.ఏ. తీసుకున్నారు.

శ్రీ అప్పారావు అంతెక్కడికి వెళ్లలేదని ఆ సమయంలో ఆయన విజయవాడలోనే ఉన్నాడని శ్రీ కె. యల్. నర్సింహారావు అనగా వ్యక్తుల్ని రచ్చకీడ్వడం మంచిది కాదని ఒక్క మంత్రిని గురించి మాత్రమే చెప్పడమేమిటి! మంత్రులందరికీ ఆదివర్తిస్తుందని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

ముఖ్యమంత్రి: మంత్రులు అనేక స్వయంగా విజయవాడలో కొన్ని

[మిగతా 6వ పేజీలో]

(5వ కాలం తరువాయి)

ఉపసంఘాలను ఏర్పాటు చేయవలసిందని పంచాయతీలను ప్రభుత్వం కోరినట్లు ఆయన తెలిపారు ఈ ఉపసంఘాలు ప్రతి కుటుంబం ఆహారోత్పత్తి ప్రణాళికను స్థిరంచేసి తర్వాత గ్రామ ప్రణాళికలను రూపొందిస్తాయి తర్వాతపంచాయతీసమితి ప్రణాళికరూపొందుతుంది.

ప్రభుత్వం చేసిన ఈ పథకం బాగానే వుంది. అయితే అధికాహారోత్పత్తి ప్రణాళికతో పాటు అందుకు అవసరమైన సౌకర్యాలను కూడా గ్రామ పంచాయతీలు కోరదలచినప్పుడు ప్రభుత్వం గ్రామావసరాలను తీర్చడానికి కూడా అవసరనిధులను సమయానికి అందజేస్తే అధికాహారోత్పత్తి లక్ష్యం తప్పక నెరవేరుతుందనడానికి సందేహంలేదు.

అల్జీరియా రాజ్యాంగ సభకు ఆగష్టు 12న ఎన్నికలు

జూలై 3వతేదీకి పూర్వం జరిగిన అన్ని 'నేరాలకు' క్షమించినట్లు తాత్కాలిక ప్రభుత్వ ప్రకటన

అల్జర్స్ జూలై 11

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం జాతీయ రాజ్యాంగ సభకు అల్జీరియా అంతటా ఆగస్టు 12 న ఎన్నికలు జరుగగలవని నేడు ప్రకటించింది

అల్జీరియా భూభాగం పైన ఫ్రెంచి సామ్రాజ్యాధికారం సమాప్తం కావడానికి ముందు అంటే జూలై 3 కు పూర్వం జరిగిన సామూహిక చట్టవ్యతిరేక చర్యల గురించి ప్రభుత్వం క్షమా ప్రకటన చేసింది.

అల్జీరియా స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. అయితే యూరోపియన్ రహస్య సైనికోద్యమ సంస్థ అల్జీరియా స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా వేలాది హత్యలు ప్లాస్టిక్ ప్రేలుడులు మొదలైన ఘాతుక చర్యల ద్వారా సాగించిన భూదగ్ధ విధానానికి సంబంధించిన రాజకీయ నేరాలకు ఈ క్షమా వర్తింపు ఉండబోదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

తాత్కాలిక ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనతో జూన్ 17 న ప్రభుత్వ సాధారణ వ్యవహారాల డైరెక్టరు షేక్ ముస్తఫా. రహస్య సైనికోద్యమ నాయకుడు జీన్ జాక్విస్ మధ్య జరిగిన ఒప్పందాన్ని గురించి ఎక్కడా పేర్కొనలేదు. శాంతి నెలకొనడంతోనే రహస్య సైనికోద్యమ నేరస్థులను కూడా ప్రభుత్వం క్షమించి వదలి పెడుతుందని డాక్టర్ ముస్తఫా అప్పట్లో వాగ్దానం చేశారు.

అల్జీరియా రాజ్యాంగ సభ ఎన్నికల నిర్వహణ చట్టానికి ఫ్రాన్సు సాంకేతిక సహాయం గురించి చర్చించడానికి డాక్టర్ ముస్తఫా గత వారాంతంలో పారిస్ కు బయల్దేరి వెళ్ళారు.

తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించిన మరొక ఉత్తర్వు ద్వారా తొమ్మిది దక్షిణ పక్ష వార్తాపత్రికలను మెగ్ జైనను అల్జీరియా అంతటా విక్రయించడం ముద్రించడం. అమ్మడాన్ని నిషేధం చేయటం జరిగింది.

ఈ పత్రికలు అల్జీరియా స్వాతంత్ర్యానికి భంగకరంగానూ, ప్రజల్లో అనైక్యతను సృష్టించడంద్వారా శాంతి భద్రతలకు ప్రమాదం నేకూర్చే విధంగానూ వ్రాశాయని ప్రభుత్వ డిక్రీ పేర్కొన్నది.

బెన్ బెల్లాతో రాజీ చర్చలు ఫలించే సూచన

అల్జీరియా ఉపప్రధాని మొహమ్మద్ బెన్ బెల్లాకు బెన్ యూసుఫ్ బెన్ ఖెడ్డాకు ఇద్దరికి మధ్య సాగుతున్న రాబట్ సామరస్య పరిష్కార ప్రయత్నాలు కొంతవరకు ఫలించే అవకాశాలున్నాయని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ వర్గాలు నేడిక్కడ సూచించాయి.

అల్జీరియన్ సమాచార యంత్రాంగ శాఖకు చెందిన ఒక బాధ్యతగల అధికారి సామరస్య పరిష్కార అవకాశాలు ఉన్నాయని ఆశాభావాన్ని వ్యక్తం చేసినట్లు మధ్య ప్రాచ్యవార్తా సంస్థ ప్రసారం చేసింది

సహాయ ప్రధాని బిల్ ఖాసింకరీం ఆ వార్తా సంస్థ ప్రతినిధితో మాట్లాడుతూ బెన్ బెల్లాతో అంగీకారానికి రావటం మొహమ్మద్ ఖాదర్ తో రాజీ కుదుర్చుకోవడం కంటే సులభమన్నాడు

ఖదర్ రాష్ట్రశాఖ మంత్రి పదవికి రాజీనామా ఇచ్చాడు కాని తాత్కాలిక ప్రభుత్వం దాన్ని అంగీకరించనైనా లేదు నిరాకరించనైనా లేదు అని బిల్ ఖాసి కరీం అన్నాడు.

మొహమ్మద్ బిన్ ఖెడ్డాకు ఆయన రాయబారులు సమాచార శాఖ మంత్రి మొహమ్మద్ యజిద్, సైనిక వ్యవహారాలను చూస్తున్న రాష్ట్రశాఖ మంత్రి రాబెన్ టొబాట్ దగర నుంచి నిన్న నేడు ఉదయం అనేక సమాచారాలు ఆ దిన పిమ్మట తాత్కాలిక ప్రభుత్వ వర్గాలు రాబెట్ సంప్రదింపుల్లో రాజీ అవకాశాలున్నట్టు తెలియజేశాయి.

వారిరువురు బెన్ బెల్లాతోనూ ఖిద్దర్ తోనూ సంప్రదింపులు జరిపారు

ఈ సమావేశాల ఫలితంగా ఏర్పడిన పరిస్థితుల గురించి చర్చించడానికి తాత్కాలిక ప్రభుత్వం నెడొక సమావేశాన్ని ఏర్పాటు చేసింది

(ఏ. పి.)

అల్జీరియాలో జాతి విచక్షణకు తావులేదు

నేరస్థులను శిక్షిస్తామని ప్రభుత్వ హెచ్చరిక

ఓరాన్ జూలై 11

శ్వేతజాతీయులు ముస్లింలు అనే విచక్షణ లేకుండా హంతకులను దొంగలను ఏ విధంగా శిక్షించడం జరుగుతుందో నిదర్శనగా మూడువందల మంది ముస్లిం ఖైదీలను ఓరాన్ నగర వీధుల గుండా త్రిప్పి బహిరంగ గా శిక్షించడం జరుగుతుందని స్థానిక సైనిక నాయకుడు నిన్న ఇక్కడ ప్రకటించాడు

ఓరాన్ ప్రాంతంలోని జాతీయ విమోచన సంఘటన కమాండర్ కెప్టెన్ బక్తి నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ జాతి విచక్షణ లేకుండా ఒకరికి మరొకరి నుంచి అపకారం జరగకుండా చూడడం జరుగుతుందని ఆయన అన్నారు

స్వాతంత్ర్య సుపాదనానంతరం శ్వేత జాతీయుల [illegible] జరుపుతూ అనేక మందిని ఈ ఖైదీలు అపహరించారని ఆయన ఆరోపించారు శ్వేత జాతీయులు ముస్లింలు మొత్తం 104 మంది మరణించిన దిగువ ఓరాన్ వీధి పోరాటాలలో వలువురికి పమేయం ఉన్నదని ఆయన అన్నారు

రెండు వందల మంది శ్వేత జాతీయులను అపహరించారనేది అతిశయోక్తి కానవచ్చని వారిలో ఎవరైనా ఇంకా సజీవులై ఉన్నారా అనేది తనకు అనుమానమని ఆయన అన్నారు

ఓరాన్ చుట్టు పక్కల జైళ్ళలో ఉన్న ఈ ఖైదీలను పత్రికా విలేకరులకు చూపించారు వీరిలో శ్వేతజాతీయులు కూడా ఉన్నారు ఓరాన్ ప్రాంతంతో 200 మంది శ్వేతజాతీయుల జాడ తెలియడం లేదని ఫ్రెంచి వర్గాల వారు అన్నారని దానిపై తనకేమీ తెలియదని అతడు వాదిస్తున్నాడనీ రేపో మాపో అతనిని విడుదల చేయడం జరుగుతుందని ఒత్తి తెలియ జేశారు.

అమెరికా పశ్చిమ రాజ్యాలు 1960లో సహాయాన్ని ఆపు జేసినప్పుడు తమ స్వాతంత్ర్యోద్యమానికి చైనా ఎంతో సహకరించినదనీ ఆదేశ ప్రజలకు మావో సేటుంగ్ కూ సర్వదా తాము కృతజ్ఞులుగా ఉంటామనీ తెలుపుతూ కమ్యూనిస్టు చైనాలవంటి ప్రభుత్వాన్ని తాము నెలకొల్పమనీ అందువల్లనే పశ్చిమ రాజ్యాలకు చెందిన వారైనా ఈ విలేకరులను ఆహ్వానించామనీ ఆయన అన్నారు.

నిరాయుధీకరణ సమస్యపై రస్క్ అభిప్రాయాలు

వాషింగ్టన్ జూలై 11

నిరాయుధీకరణపై మాట్లాడుతూ మొన్న టెలివిజన్ ఇంటర్వ్యూలో రస్క్ వచ్చే వారం జెనీవాలో 18–రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం తిరిగి ప్రారంభమైనప్పుడు "నిరాయుధీకరణను భౌతికంగా ప్రారంభించటానికి గల మార్గాలు"గురించి లేక అణ్వాయుధ పరీక్షల నిషేధం గురించి అమెరికా పట్టుబడుతుంది" అన్నారు.

రస్క్ ఇంకా ఇటూ చెప్పారు

"ఈ విషయంలో ఎదురౌతున్న ఒక ముఖ్య సమస్య అన్ని పక్షాలు ఒప్పందాన్ని సక్రమంగా అమలు జరుపుతున్నారా లేదా తెలుసుకోటానికి ఒడంబడికకు తగు రక్షణలు ఏర్పాటు చేసుకోటానికి అంతరంగా సోవియట్ యూనియన్ రహస్య విధానం అవరోధంగా ఉండటమే"

అమెరికా బ్రిటన్ సోవియట్ యూనియన్ కి చేసిన ప్రతిపాదనలో సోవియట్ భూభాగంలో సంవత్సరానికి 1/2000వ వంతు భూభాగాన్ని మాత్రమే కంట్రోళ్ళు తనకి క్రింద తీసుకొనే విధంగా ఉన్నది అన్నారాయన.

ఇతర అంశాలపై విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యానాలు ఇవి:

వియత్నాం: ఇందులో ప్రధాన విషయం. వియత్నాం సైన్యాల చొరవ తీసుకొంటున్నవి. కమ్యూనిస్టు గెరిల్లాలను తరిమి వేస్తున్నవి. గెరిల్లాల సంఘటనల సంఖ్య తగ్గిపోతున్నది.

క్యిమాయ్-మట్సు: ఇప్పటి పరిస్థితులను బట్టి చైనా కమ్యూనిస్టులు ఫార్మోజా తీరస్థ దీవు పై పెద్ద యత్నానికి సిద్ధం కావటం లేదని నాకు తోస్తున్నది

అల్జీరియా. ప్రస్తుతం అల్జీరియాలో ఏ ఒక వర్గాన్ని అమెరికా బలపరచదు.

లావోస్‌లో సంఘర్షణలు

వియంటైన్ జూలై 11

లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గం యుద్ధ విరమణను ప్రకటించిన గతనెల 24 అనంతరం కూడా తటస్థ కమ్యూనిస్టు అనుయాయి సమిష్టి దళాలకూ మితవాద పక్ష దళాలకు సంఘర్షణలు జరిగినట్టు సమాచారశాఖ నిన్న తెలిపింది. (ఏ పి

ఇబ్రాహింపట్నంలో 8వ గ్రేడుకు పారంభోత్సవం

ఇబ్రాహింపట్నం జూలై 10

స్థానిక విద్యా కమిటీ ప్రెసిడెంట్ శ్రీ పి హనుమంతరావు ఇక్కడ నూతనంగా వేసిన షెడులో 8వ గ్రేడును 8వ తేదీనాడు ప్రారంభం చేశారు. తర్వాత జరిగిన సమావేశానికి సర్పంచ్ శ్రీ జి. వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. శ్రీ కాశీనాథ్ భూమారావు మురళీధర ఉపన్యసించారు, ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకట రామారావు సమావేశమునకు వచ్చిన పుర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు ఓ.వి.

"ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనా నియమావళికి స్వస్తిచెప్పాలి"

వరంగల్ ఎన్. జి. ఓ. ల సమావేశంలో శ్రీ శ్రీరాములు అభ్యర్థన

వరంగల్, జూలై 11

ప్రభుత్వానికి వెన్నెముకగా ఉండే ఎన్ జి ఓ లు ఒక పెద్ద కుటుంబంలోని వ్యక్తులవలె భక్తి భావంతోనూ బాధ్యతతోనూ పని చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అన్నారు.

వరంగల్ జిల్లా శాఖా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ వసతి రవాణా సౌకర్యాలే వారెదుర్కొంటున్న ప్రధాన సమస్యలని అన్నారు.

గృహనిర్మాణ అవకాశాల కొఱకు తాము రెండు స్థలాలను చూచినామనీ త్వరలోనే వారొక స్వంతగృహనిర్మాణ సహకార సంఘం స్థాపించుకొంటే ప్రభుత్వం దాన్ని మంజూర్ చేస్తుందని తెలిపారు.

రాకపోకల ఇబ్బందిని స్థానికంగా తొలగించ వచ్చునని వారన్నారు.

ఆఫీసులో దినదినం చేసే పనిమాత్రమే కాక వినోద కొరకొక క్లబ్బును స్థాపించుకొని వివిధ క్రీడలు సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా వారు పాల్గొనాలని అన్నారు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘపు ప్రధాన కార్యదర్శి శ్రీ వామన్ రావు అంజుర్కర్ మాటలాడుతూ. యూనియనిజంలో నమ్మకంతో వారు ఒక యూనియన్ క్రింద చేరాలనీ తద్వారా తమన్యాయమైన కోర్కెలను సాధించుకోవాలనీ అన్నారు.

శ్రీరాములు సూచన

ఆంధ్రప్రదేశ నాన్ గెజిటెడ్ ఉద్యో[illegible]గుల సంఘాధ్యక్షులు శ్రీ శ్రీరాములు మాటలాడుతూ అత్యవసర వస్తువుల ధరలు క్రమక్రమంగా పెరుగుతున్నాయనీ. వాటిని అరికట్టేందుకు తగిన కంట్రోళ్లు కనబడడంలేదనీ తెలిపారు.

"ఈ సమస్యను పరిష్కరించుటకు ప్రభుత్వమే తీవ్రంగానూ శాస్త్రీయంగానూ ప్రయత్నించాల్సి ఉన్నది. బ్రిటిషు వారి నుంచి వారసత్వం క్రింద మనకు సంక్రమించిన గవర్నమెంట్ ఉద్యోగుల కాండక్ట్ రూల్స్ ఉద్యోగుల చొరవనూ ఉత్సాహాన్నీ అరికడుతూ వారి అభివృద్ధికి కొన్ని ఆటంకాలు కలిగిస్తూ ఉన్నందున వాటికి స్వస్తి చెప్పాలని సూచించారని ప్రజాస్వామ్య వ్యవస్థలో దానికి కాలదోషం పట్టింది, రాజ్యాంగం క్రింద గ్యారంటీ చేసిన హక్కుల కవిభంగం కలిగిస్తున్నాయి" అని వారన్నారు వినియోగదారుల సహకార సంఘంగా ఏర్పడి ప్రభుత్వాన్ని కోరినచో అత్యవసర పదార్థాలను సప్లై చేస్తామని ప్రభుత్వం సూచించిందని వారు తెలిపారు.

ఇది తమకొక సవాలు కాబట్టి ఈ సహకార సంఘాలను చాల సమర్థవంతంగా నడుపాల్సి ఉన్నదని వారన్నారు. ధరలలో 20% తగ్గించివియ్యం పప్పు నూనె వంటి వస్తువుల ధరలలో సహాయాన్ని అందజేయాలని సంఘం చేసిన సూచనను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వారు తెలిపారు ఇంతవరకూ కచ్చితమైన జవాబేదీ రాలేదని వారన్నారు

హైదరాబాదు ఎన్ జి ఓ ల సంఘాధ్యక్షుడు [illegible]

విమాన ప్రమాద స్థలంనుంచి మృత దేహాల తరలింపు

జన్నార్ జూలై 11

గత శనివారం సంభవించిన ఆలిటాలియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో నేటి ఉదయం 11 గంటల వరకు ఏడుగురి దేహాలను మాత్రమే దావంద్య పర్వతాగ్రం నుంచి నిమ్‌గిరి శిబిరానికి సైనికులు చేర్చినట్టు ఇక్కడకు చేరిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది

హాతువి బధువుల ద్వారా మరో శవాన్ని కూడా నిమ్‌గిరికి చేర్చారు

పని చురుకుగా సాగకుండా వాతావరణ ప్రతిబంధకంగా ఉన్నప్పటికీ సైనికులు మృతదేహాల తరలింపు కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. మిగతా 88 మృత దేహాలనూ నిమ్‌గిరికి నేటి సాయంత్రానికి చేర్చవచ్చని భావిస్తున్నారు.

బొంబాయి చేరాలని గత శనివారం నాటి ఉదయం విమాన ప్రమాదం సంభవించిన విషయ ఈ విమానంలో ఉన్న 85 మంది ప్రయాణికులు 9 మంది సిబ్బందీ మరణించిన విషయం పాఠకులకు విదితమే

ఈ సైనిక వర్గానికి నాయకత్వం వహించిన పూనా సబ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ యస్ యన్ భాటియా నిన్న సాయంత్రం 7 30 గంటలకు నిమ్‌గిరి చేరారు అత్యంత ప్రకాశవంతమైన పెట్రొమాక్స్ లైటు లాంతర్ల సహాయంతో రాత్రి 10-30 గంటలకు ప్రమాద స్థలానికి చేరారు. అత్యంత కష్టభూయిష్టము దుర్గమము అయినఆరు మైళ్ళ కాలిబాట గుండా పర్వతాగ్రం నుంచి మృత దేహాలను క్రిందకు చేర్చే కార్యక్రమాన్ని తక్షణమే ప్రారంభించారు.

మృత దేహాలను పూనా చేర్చేందుకై సైనిక పోలీసు ట్రక్కులను పదింటిని సిద్ధంగా ఉంచినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది ఇంకా గుర్తు పట్టేందుకూ. మృతుల బంధువులకు వాటిని అప్పగించేందుకూ గుర్తు తెలియని శవాలను మృత దేహాలను పూనాలోని శవాలను ఉంచే చోటికి చేరుసారు.

మరణించిన వారిలో క్రైస్తవమత విశ్వాసులైన 85 మంది దేహాలను కొని వచ్చేందుకై శవ పేటికలను తరలించారు

మిగతా తొమ్మిది మందీ ఇతర మతాలకు చెందిన వారైనట్టు తెలుస్తున్నది. [పి టి ఐ.]

ఏహానా,నీలగిరిపర్వత శిఖరాలు

అధిరోహణ ప్రయత్నానికి స్వస్తి

న్యూఢిల్లీ జూలై 11

గర్‌వాల్ కుమాన్ హిమాలయాలలోని మానం 23, 861 అడుగులు నీల్గిరి పర్వత 21 241 అడుగులు శిఖరాలను అధిరోహించడానికి బయలుదేరిన భారత సైనికదళం తాలూకు జట్టు వాతావరణ పరిస్థితులు గడ్డుగా వున్నందున ప్రయత్నాన్ని వదులుకోవలసి వచ్చింది. కెప్టెన్ [illegible] సింగ్ నాయకత్వాన వెళ్లిన ఈ జట్టు రెండవ ప్రయత్నంలో ఆ శిఖరం చేరడానికి ఇంకా 600 అడుగుల దూరంలో వుండగానే ప్రయత్నాన్ని విరమించుకోవలసి వచ్చింది ఆ జట్టులోని ఒక సభ్యుడుయిద్దరు షెర్పాలు కాలుజారి 51 అడుగులు క్రిందికి జారిపోయారు. అయితే అదృష్టవశాత్తు వారు గాయపడలేదు.

నీరు ఆవిరికాకుండా నిరోధక చర్యలు

జాతీయ రసాయనిక ప్రయోగ కేంద్రంలో ప్రత్యేకిగోష్ఠి

న్యూఢిల్లీ జూలై 11

పూనాలోని జాతీయ రసాయనిక ప్రయోగ కేంద్రంలో ఈ ఏడు డిసెంబరు 17 నుంచి 20 వరకూ నీరు ఆవిరికాకుండా నిరోధించడం అన్నవిషయం పై జరిగే గోష్ఠిలో వివిధ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొంటారు.

భారత వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి. ప్రపంచ వైజ్ఞానిక సంస్థ తాలూకు దక్షిణాసియా శాస్త్ర సహకార కార్యాలయం సమష్టిగా ఈ గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నాయి. ఆఫ్ఘనిస్థాన్ బర్మా నేపాల్ పాకిస్థాన్ సింహళాల ప్రతినిధులు వస్తారు. ఈ గోష్ఠిలో పాల్గొన దల్చినవారు తమ ప్రసంగ వ్యాసాల సారాంశాలను 1962 జూలై 31 లోగా యీ క్రింది చిరునామాకు పంపాలి. డాక్టర్ ఎ.వి విశ్వాస్ య. సి. ఐ., పూనా.

సౌవన్నఫౌమా అమెరికా పర్యటన

వాషింగ్టన్, జూలై 11

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం లావోస్ ప్రధాని సౌవన్న పౌమా వచ్చే నెలలో రెండు రోజుల అధికార పర్యటనపై అమెరికావస్తారని తెలుస్తున్నది.

తమ మిశ్రమప్రభుత్వానికి అమెరికా సహాయాన్ని గురించి ఫౌమా ఇక్కడ అధికారులతో [illegible]

గోవానాయకుని నిరశనదీక్ష

వెంటనేవిరమించాలని కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

పాంజిం జూలై 11

అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె షా డాక్టర్ ఆంటోని యో కొలాకోను లోకసభకు నామినేట్ చేశారన్న కారణంగా గత సోమవారం నుండి ప్రాయోపవేశం చేస్తున్న గోవానాయకుడు శ్రీ రోక్ శాంటా ఫెర్నాండీస్ ను ఉపవాస ప్రతాన్ని విరమించవలసిందిగా కోరారు

శ్రీ ఫెర్నాండీస్ కు వ్యక్తిగతంగా ప్రాయోపవేశాన్ని విరమించవలసిందిగా కోరుతూ ఉత్తరం వ్రాస్తానికూడా శ్రీ షా పత్రికా విలేఖరులతో అన్నారు.

గోవాకు రాజ్యాంగవ్యవస్థ సిద్ధింకా ఏర్పడలేదు కాబట్టి రాష్ట్రపతి డాక్టర్ పి ఓ గాయిటోండే డాక్టర్ కొలోకోలాను లోకసభకు నామినేట్ చేశారు.

డామన్ డయ్యూ ప్రాంతాలు తమ ప్రతినిధిని త్వరలోనే ఎన్నుకొంటాయి [పి టి ఐ]

పాకిస్తాన్‌లో భారత అనుకూల ప్రభుత్వ స్థాపనకు యత్నం

అమెరికాపై అయూబ్ సోదరుని ఆరోపణ

కరాచీ జూలై 11

భారతదేశం విధిస్తున్న షరతులు ప్రాతిపదికగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవలసిందిగా పాకిస్తాన్ పైన అమెరికా ఒత్తిడి చేస్తున్నదని పాక్ అధ్యక్షుడు అయూబ్ సహోదరుడు స్వతంత్ర పక్ష నాయకుడు బహాదుర్ ఖాన్ రావల్పిండిలో జరుగుతున్న జాతీయ అసెంబ్లీలో మాట్లాడుతూ అమెరికాపై ఆరోపణచేశారు

ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు చేయడమే అమెరికా ఉద్దేశమని కూడా ఆయన అన్నాడు.

"ఆమాటకొసె రెండు స్వతంత్ర రాజ్యాలుగా దేశాన్ని విభజించాలని ఎందుకు కోరేవాళ్ళం? సమైక్య ఇండియా గానే ఉండిపోయేవాళ్ళం" అని ఆయన అన్నాడు.

ప్రస్తుత ప్రభుత్వం కొనసాగడం అమెరికాకు ఇష్టంలేదని తన కాశ్మీర్ సూచనను అంగీకరించే ప్రభుత్వాన్ని పాకిస్తాన్‌లో ఏర్పాటు చేయడానికది చూస్తున్నదని బహాద్దుర్ ఖాన్ అమెరికాపై ఆరోపించాడు. రాయిటర్

ఆర్య విద్యా పరిషత్తు ఆహ్వానసంఘసమావేశం

ఈనెల 15న నగరంలో ఏర్పాటు

హైదరాబాదు. జూలై 11

శ్రీ బూరుగుల రామకృష్ణారావు అధ్యక్షతన ఈనెల 15 ఉదయం గం. 9-30 నిIIకు ఆర్య విద్యా పరిషత్తు ఆహ్వాన సంఘ సమావేశం జరుగుతుంది.

కాంగో కటాంగాల ఉద్రిక్తత నివారణకై జనరల్ రిఖే కృషి

రెండు గంటల సేపు షోంబేతో చర్చలు

లియోపాల్డ్ విల్, జూలై 11

సమితి ప్రధాన కార్యదర్శి తరపున ప్రత్యేక ఆహ్వానితుడుగా భారత్ బ్రిగేడియర్ జనరల్ ఇ జె రిఖే కటాంగా రాజధాని ఎలిజబెత్ విల్ ను సందర్శించి మొన్న రాత్రి ఇక్కడకు వచ్చారు

ఎలిజబెత్ విల్ లో ఉన్న మూడు రోజులలోను సందర్భంలో అక్కడి సమితి దళాధికారి మేజర్ జనరల్ దివాన్ ప్రేమ్‌చంద్ భారత బ్రిగేడియర్ కమాండర్ ఆర్. యస్. నోరోన్హాలతో ఆయన సంప్రదింపులు జరిపారు

కటాంగా అధ్యక్షుడు షోంబేతో కూడా గత శనివారంనాడు రెండు గంటలు చర్చలు జరిపారు. అదోలా షోంబే సంప్రదింపులు విఫలమైన ఫలితంగా నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించే అవకాశాలను అన్వేషించడానికి అధిక కాలాన్ని ఆయన వ్యయపరిచారు

ఎలిజబెత్ విల్ లో ప్రస్తుతం నెలకొన్న ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా నేడు జరగవలసిన స్వాతంత్ర్యోత్సవాలు నిరాడంబరంగా కొనసాగుతాయని షోంబే హామీ ఇచ్చినటు తెలుస్తున్నది

షోంబే ను గత నెల 25 వ తేదీన అరెస్టు చేయాలని కాంగో సేనాధిపతి జోసెఫ్ మొబుటూ పథకం వేసినట్టు బ్రస్సెల్స్ పత్రిక ఒకటి నిన్న ప్రకటించింది.

ఈకథనాన్ని సమర్థించుకోవటానికై షోంబేతో అది సంప్రదింపులు జరుపుతున్న సందర్భంలో అదే రోజు కాంగో వ్యవహారాలమంత్రి కమిటూటో వ్రాసిన లేఖను ఈ పత్రిక పేర్కొన్నది

జూన్ 25 లోపల ఒప్పందం కుదరకపోతే షోంబేను అతని సహోదరులనూ జనరల్ మొబుటూ ఉత్తర్వుపై అరెస్టు చేయడం జరుగుతుందని కిమటూటో జూన్ 14న వ్రాసిన లేఖలో పేర్కొన్నటు ఈ పత్రిక ప్రచురించింది ఈ అరెస్టుకు ఒక రోజు ముందే ఎలిజబెత్ విల్ తో గల టెలిఫోన్ సౌకర్యాన్ని విమానసౌకర్యాన్ని తొలగించివేయడం జరుగుతుందని కూడఆ లేఖలో ఉన్నట్టు ఈ పత్రిక ప్రకటించింది.

ఈ పథకంపై మొబుటూతోటి కాంగో విదేశాంగ మంత్రి జస్టిన్ బొంబాకో తోటి చర్చలు జరిపినట్టు ఈ లేఖ ద్వారా తెలుస్తున్నదని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

ఈ పథకం వివరాలను చర్చించే నిమిత్తం సమావేశానికి హాజరు కావలసినదిగా ఆహ్వానిస్తూ మొబుటూకు గతనెల 19న మరో లేఖ వ్రాసినట్టు కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

ఈ సమావేశం 22 వ జరిగినదని. అయితే కమిటూటో తన యత్నంలో విఫలమైనట్టు కనిపిస్తున్నదనీ ఈ పత్రిక పేర్కొన్నది.

యు. యన్. ఐ. డి. సి. ఇ.

ఫాక్నర్

[2వ పేజీ తరువాయి]

వన్" 1951కి పెద్దపేరు రాలేదుగాని 1954 లో ఆయన రచించిన "ఏ ఫేబుల్" అనే దానికి పులిట్జర్ బహుమతి లభించింది ఇదే తనరచనలలో ఉత్తమోత్తమమైనదని ఫాక్నర్ అభిప్రాయం.తర్వాత ఆయన "ది టౌన్" "ది మాన్షన్" అనేవి వ్రాశారు గత వసంత కాలంలో ప్రచురిల్లబడిన ఆయన చివరి గ్రంథం "రీవర్స్" 1905లో ఒక బాలుని సాహసగాథ ఇది

ఫాక్నర్ రచనలు మృదువుగా ఉండవు దుర్మార్గాన్ని అశుద్ధిని అన్యాయాన్ని ఆయన ఘాటుగా విమర్శిస్తారు. అయితే ఆయన రచనలలో మానవ ఔదార్యాన్ని ఘనతను సహనాన్ని గురించికూడా గొప్పగా వ్రాశారు. 1950 లో నోబెల్ బహుమానాన్ని అందుకొంటూ చేసిన ప్రసంగంలో ఫాక్నర్ ఇట్లా వక్కాణించి ఉన్నారు. మానవుడు కేవలం జీవించుట మాత్రమే కాదు. మానవుడు విజయగామి అతడు అమరుడు అందుకు హేతువు జీవకోటిలో దేనికి లేని వాణి అతడు కలిగి ఉండటం కాదు. అతడిలోని ఆత్మ అందుకు కారణం. జాలి త్యాగం సహన శీలతలు మానవునిలో ఉండటానికి హేతువు ఆత్మ వీటిని గురించి వ్రాయటం కవులు రచయితల ధర్మం.

ఫాక్నర్ ఇటీవల సంవత్సరాలలో వర్జీనియా విశ్వవిద్యాలయంలో అమెరికన్ సాహిత్యాన్ని గురించి ఉపన్యాసాలిస్తూ రచనలు చేస్తూ గడిపారు. 1960 లో ఆయన "విలియమ్ ఫాక్నర్ ఫౌండేషన్" స్థాపించారు. సాహిత్యాన్ని అందరూ అర్థం చేసుకొనేటట్లు చేయటం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలోని నీగ్రోవిద్యార్థులకు స్కాలర్‌షిప్ లు ఇవ్వటం ఉద్దేశ్య [illegible]



సొగసుగాను, శుభ్రంగాను,
మరియు తెల్లగాను, కాంతిగాను, వుంటవి.
మీ బట్టలను వుతికే సన్‌లైట్
గుణం అదే: మీ బట్టలన్నిటినీ ఇంట్లో
సన్‌లైట్‌తో వుతుక్కోండి.

సన్‌లైట్ ఉత్తమ నురగనిచ్చే శుద్ధమైన సబ్బు

S. 32A-X32 TL హిందుస్థాన్ లీవర్ తయారీ

ధన్యవాదాలు—నేను కూడా సిజర్సు* మాత్రమే కాలుస్తాను

ఈ యిద్దరేకాదు — ఏభై సంవత్సరములకు పైగా పల్లె పల్లెంలోనూ వాద వాదలలోనూ దేశమంతటా అనేక తరహాల వేలాది ప్రజలు 'సిజర్సు' సిగరెట్టును కాల్చి కొనియాడుచున్నారు. దినదినాభివృద్ధి చెందుచున్న దాని వాడకమే 'సిజర్సు' యొక్క విలువకు తార్కాణము. 'సిజర్సు' నాణ్యమైన సిగరెట్టు —దాని రుచి మరచి పోరానిది— దాని సువాసన అద్భుతము. చలికాలమైనా, వేసవి కాలమైనా, వర్షాకాలమైనా సరే 'సిజర్సు' ఎల్లవేళలయందును,సంతృప్తి పరచును

[illegible] 'సిజర్సు' టిస్సు లేక ప్యాకెట్టు ప్రఖ్యాత డబ్ల్యు. డి. & [illegible] కంపెనీ.

JWTS 2040

అగ్రరాజ్యాల అణ్వాస్త్ర పరీక్షలు

మానవుని మనుగడకే ప్రమాదం తేగలవని సమితికి సమర్పించిన నివేదికలో ఇండియా హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, జూలై 11

మానవాళిని మట్టు పెట్టే ఆధునిక ఆయుధాల ఉత్పత్తిలో అగ్రగణ్యుల మనిపించు కొనవలెనని పోటీపడి అగ్రరాజ్యాలు కొనసాగిస్తున్న పాటవ పరీక్షల ఫలితం అంతర్జాతీయ ఉద్రిక్తతను పెంపొందిస్తున్నదని భారతదేశం నేడిక్కడొక మెమొరాండంలో వెల్లడి చేసింది

ఈ పరీక్షలు యింకా కొనసాగితే మానవాళి మనుగడకే పూర్తిగా ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడటం తథ్యమని భారత ప్రతినిధి సి.యస్. ఝా హెచ్చరించారు.

అత్యున్నత గగన తలంలో అమెరికా నిన్నటి పరీక్షకు జరుపక మునుపే జూన్ నెల 29 వ తేదీన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి ఈ మెమోరాండం సమర్పించ బడింది.

అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిషేధపు అత్యావశ్యకత విషయం సెప్టెంబర్ 18 వ తేదీన ప్రారంభ మవనున్న సర్వసభ్య సమావేశంలో చర్చనీయాంశంగా చేర్చాలన్న భారత దేశపు ప్రతిపాదన వెంట వివరణాత్మక నివేదికగా ఈ మెమోరాండంను భారత దేశం సమర్పించింది.

16 వ సర్వసభ్య సమావేశంలో ఈ విషయం చర్చించబడినప్పటికీ దురదృష్ట వశాత్తు పాటవ పరీక్షల నిషేధాన్ని గురించి ఒడంబడిక జరగకపోవటాన్ని గూడా భారత దేశం ప్రస్తావించింది.

ఆయుధ ఉత్పత్తి పోటీకి దోహదకారి అవుతున్న అణ్వస్త్ర పాటవ పరీక్షల కొనసాగింపు 'తీవ్రఆందోళనను' కలుగు చేస్తున్నదని కూడా భారత దేశం పేర్కొన్నది.

ఈ విషయంలో ఒక ఒడంబడిక ఏర్పరటానికి ముందు, వెంటనే పాటవ పరీక్షలు నిలుపుదల జరిగితే సంతృప్తికరంగా ఉంటుందని కూడా ఈ మెమోరాండంలో ఉద్ఘాటించబడింది.

(రాయిటర్)

'ఆర్థిక స్వాతంత్ర్యంలేని రాజకీయ స్వాతంత్ర్యం అర్థరహితం'

మదరాసు రాష్ట్రదళిత జాతిసంఘం వార్షికోత్సవంలో శ్రీ జగ్జీవన్‌రామ్ అభిభాషణ

మదరాస్ జూలై 10

ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం అర్థరహితమైనదని కేంద్ర రవాణా వార్తా సౌకర్యాల శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ పేర్కొన్నారు. మదరాసు రాష్ట్ర దళిత జాతి సంఘ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ, దేశంలో వెనుక బడిన తరగతులు సిమ్మ జాతులవారికి సమతో సమాన అవకాశాలు కలిపించటం కొందరు స్వార్థపరులకు యిష్టం లేదని, వీలాంటి అవకాశాలు కల్పిస్తే వారు గూడా తమను ఎక్కడ మించుతారో నన్న భయమే దీనికి కారణమని అంటూ సమాజంలో ప్రతివ్యక్తి తనతటతాను అభివృద్ధి చెందటానికి అనువైన అవకాశాలను పరిస్థితులను కల్పించ టానికి మనం కృషి చేయటం అవసరమని కూడా శ్రీ జగ్జీన్ రాయ్ పేర్కొన్నారు. [యు. యస్. ఐ]

మదరాస్ టెలిప్రింటర్స్ కార్మాగార నూతన భవనాలకు శంకుస్థాపన

మదరాను జూలై 10

కేంద్రప్రభుత్వానికి చెందిన హిందూస్తాన్ టెలిప్రింటర్స్ భవనాలకు కేంద్ర ప్రభుత్వం వార్తాసౌకర్యాల శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నేడిక్కడ శంకుస్థాపన చేశారు.

ఇటలీ ఒలివెట్టిస్ సంస్థతో సాంకేతిక సహాయంతో 1960లో ప్రారంభించబడిన ఈ కర్మాగారం మద్రాసు ప్రభుత్వ పారిశ్రామికప్రాంతం గిండీలో వున్న కార్మాగారానికన్న పురాతనమైనది.

పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా యిచ్చిన 38ఎకరాల విస్తీర్ణంగల స్థలంలో నిర్మింపబడనున్న ఈ నూతన భవనాలకు 20లక్షల రూపాయలు వ్యయం కావచ్చునని అంచనా వేయబడింది.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఈకర్మాగారం ఉత్పత్తి చేసే టెలిప్రింటర్లు దేశంలో ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి వార్తా సౌకర్యాలను మరింత వేగంగా అందించేందుకు కృషి చేయటమే కాక దేశంలో ఐక్యత ఏకాగత నెలకొనటానికి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

(యు. యస్. ఐ.)

విశ్వకవి విజ్ఞానకేంద్ర వార్షికోత్సవం

హైదరాబాదు, జూలై 11

పిల్లల సంస్థ అయిన విశ్వకవి విజ్ఞాన కేంద్ర వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది. కార్యదర్శి శ్రీ వి. విష్ణువర్ధనరావు నివేదిక చదివారు. పిల్లల గ్రంథాలయానికి శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రారంభోత్సవం చేయగా వ్రాతప్రతి "బాలభారతి"ని నగర మేయరు శ్రీ రామమూర్తి నాయుడు ఆవిష్కరించారు. శ్రీ బి. పూర్ణచంద్రరావు సంపాదకత్వాన వెలువడిన ఈ మేగజైను కౌన్సిల్ సభ్యురాలు, సంస్థ అధ్యక్షురాలు అయిన శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి సమీక్షించారు శ్రీ పూర్ణచంద్రరావు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనంకూడా జరిగింది. కుమారి శ్రీకళ దర్శకత్వాన నృత్య ప్రదర్శన జరిగింది శ్రీ ఎనుపాక శ్రీహరి సమకూర్చిన సంగీతంసభ్యులను అలరించింది

సైనిక నౌకాదళాలలో రిక్రూటింగ్

హైదరాబాదు, జూలై 11

25 సంవత్సరాలలోపు యువకులను సైనిక నౌకాదళాలలో చేర్చుకోడానికై గుంటూరు హిందూ కళాశాల గ్రౌండ్స్‌లో జులై 13 14 15 16 తేదీలలో ఒక ర్యాలీ జరుగుతుంది.

ఎస్. ఎస్. ఎల్. సి. ఉత్తీర్ణులైన అభ్యర్థులు గుమాస్తాలుగాను, సాంకేతిక శిక్షకులుగాను అర్హులుగాపరిగణింపబడతారు. సాంకేతిక నిపుణులను జనరల్ రిజర్వు ఇంజనీరింగ్ ఫోర్స్ క్రింద చేర్చుకుంటారు. రిక్రూట్ కాగోరే అభ్యర్థులు తమ పాఠశాల సర్టిఫికెట్‌ను నడవడి పత్రాలను తీసుకురావాలి.

నైజీరియాపై బ్రిటిష్ పత్రికల ద్వేషం

లండన్, జూలై 11

బ్రిటిష్ పత్రికలు నైజీరియా పట్ల అనుసరిస్తున్న వైఖరిని నైజీరియా విదేశాంగ మంత్రి జాజా వాచుకు నిన్న విమర్శించారు. బ్రిటిష్ పత్రికలు అత్యంత ద్వేష పూరితమైన వైఖరిని ప్రదర్శిస్తున్నాయని దానిపై చర్చ జరపడానికే ఈ విలేకరుల గోష్ఠిని ఏర్పరచానని ఆయన అన్నారు.

పరిస్థితిని చక్కదిద్దడానికి అవకాశమున్నదేమోనని చూడడానికే నేను మిమ్మల్ని పిలిపించానని" ఆయన బ్రిటిష్ విలేకరులతో అన్నారు.

(ఏ పి)

పశ్చిమ జర్మనీలో పనివాళ్ళ కొరత

బెర్లిన్ జూలై 11

పశ్చిమజర్మనీలో ఉండే ప్రతినిరుద్యోగికి ఆరు ఖాళీ ఉద్యోగాలున్నట్లు ఫెడరల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయంవారు యిటీవల విడుదల చేసిన అంకెల్నిబట్టి తెలుస్తున్నది. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం ఉండే మొత్తం నిరుద్యోగుల సంఖ్య 110 000లు దేశంలోని మొత్తం పనివాళ్ళ సంఖ్య 0.5 శాతం మే నెలలో ఖాళీగా ఉన్న 8 ఉద్యోగాల సంఖ్యలో 612 000 లు పెరిగాయి. అందువలన 880.000ల పురుషులు 252.000ల మంది స్త్రీలు కావాల్సి వస్తున్నది. ఈలోగా ఫెడరల్ రిపబ్లిక్‌లో పనిచేసే జర్మనేతరుల సంఖ్య 670 000ల యుంది. ఈ సంఖ్య వర్తమాన సంవత్సరానికి 100000 అవుతోందని అనుకోబడుతున్నది. ఇంతవరకు దేశంలోని పనివాళ్ళ కొరతను నివారించేందుకు పశ్చిమ జర్మనీలో ఎలాంటి ఆశ కనిపించడం లేదని ఫెడరల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ అధ్యక్షుడు హెర్ సబెల్ యిటీవల జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు. ఈ పనివాళ్ళ కొరత ముఖ్యంగా భవన నిర్మాణ పరిశ్రమలో కనిపిస్తున్నది. [నఫెన్]

ఉస్తాద్ అల్లాఉద్దీన్ శతజయంతి

భోపాల్, జూలై 11

ప్రఖ్యాత శరద్ వాయిద్యకారుడు అయిన ఉస్తాద్ అల్లాఉద్దీన్‌ఖాన్ శతజయంత్యుత్సవం మధ్యప్రదేశ్‌లో పెద్ద యెత్తునవచ్చే అక్టోబరులో జరుపబడనున్నది. దుర్గాష్టమి రోజున ఆయన వయస్సు 100 సంవత్సరాలుంటుంది. ఉస్తాద్ అల్లాఉద్దీన్‌కు పద్మ విభూషణ బిరుదు ప్రదానం ప్రెసిడెంట్ అవార్డు లభించాయి. ఆయన కుమారుడు అలి అక్బర్ ఖాన్ కూడా ప్రఖ్యాత సంగీత శాస్త్రజ్ఞుడు సంగీత దర్శకుడు.

(నఫెన్)

సముద్ర గర్భ రహస్యాలు

యుగయుగాలుగా సముద్రం మానవునికి యెంతగానో ఉపయోగ పడుతున్నది. దేశదేశాలు తిరిగి రావటానికి రహదారిగా ఉపయోగ పడుతున్నది. కోటానుకోట్ల ప్రజలకు ఆహారాన్ని చేకూర్చి పెడుతున్నది అయినప్పటికీ సముద్ర గర్భ రహస్యాలను తెలుసుకో

రచన:

వి.పి. బొగొరోవ్

టానికి పరిశోధనలు యీ శతాబ్దంలోనే ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా గడిచిన పది సంవత్సరాల్లో యీ పరిశోధనలు యెక్కువగా జరిగాయి. ఈ విషయంలో "విత్యాజ్" మిఖైల్ లొమెనొసోవ్", "జర్యా" సోకాల్స్కి మొదలైన సోవియట్ పరిశోధన నౌకలు ప్రముఖ పాత్రనువహించాయి. సముద్రంలో 6-7 కిలోమీటర్ల లోతున్న ప్రాణి కోటి మనుగడ సాధ్యమవుతుందా అని పన్నెండు సంవత్సరాల క్రితం చర్చలు జరుగుతూ ఉండిన విషయం నాకు యీనాటికీ బాగా గుర్తున్నది.

ఇప్పుడీ సమస్య పరిష్కారమయింది. సముద్రంలో యెంతలోతునైనా ప్రాణి మనుగడ సాధ్యమవుతుంది. "విత్యాజ్" పరిశోధన నౌక జరిపిన పరిశోధనలు యీ విషయాన్ని ధృవపరుస్తున్నాయి. సముద్రపు అతి లోతుల్లోకూడా ప్రాణికోటి కనుగొనబడింది. జీవశాస్త్రజ్ఞులు నావికులు. రచయితలు యిదివరకు సముద్రపు అతి లోతుల్లో బ్రహ్మాండమైన ప్రమాణం గల జంతువులే ఉంటాయని అనుకొంటుండేవారు. కాని సముద్రంలో 10 కిలోమీటర్ల లోతున అతి సూక్ష్మ పరిమాణంలోగల ప్రాణులు కాటిలోనూ అధికభాగం వర్ణరహితమైన ఉంటున్నాయని పరిశోధనవల్ల తేలింది.

వింతైన జంతుజాలం

సముద్రపు అతిలోతుల్లో అనేక వింతైన జంతువులు ఉన్నాయి వాటిలో పొగొనోపోర్ అనేది ముఖ్యమైనది. ఈ రకం జంతువులు ప్రపంచంలో యింత వరకు 100 మాత్రమే దొరికాయి వాటిలో "విత్యాజ్" పరిశోధక నౌక జలజీవ శాస్త్రజ్ఞులు సేకరించినవి 90. ప్రొఫెసర్ ఎ.వి. ఇవనోవ్ అనే లెనిన్‌గ్రాడ్ విజ్ఞాన శాస్త్రవేత్త పొగొనోఫోర్‌ను గురించి పరిశోధనలు జరిపి జంతు ప్రపంచంలో అవి ఒక ప్రత్యేక జాతికి చెందినవని రుజువు చేశారు. ఈ పరిశోధన జరిపినందుకు ఆయనకు లెనిన్ బహుమతి యివ్వబడింది

సముద్ర గర్భంలోని జంతుజాలం విషయమేగాక, సముద్రం అడుగున ముఖ్యంగా అఖాతాలు ఉన్న ప్రాంతాల్లో భూమిపై భార నిర్మాణం యేవిధంగా ఉన్నదో తెలుసుకోటానికి గూడా పరిశోధనలుజరిగాయి. విత్యాజ్" పరిశోధక నౌకసాధించినమహత్తర విజయాలలోఒకటియేమిటంటేసముద్రంలో భూమండలం అంతట్లోకి లోతైన ప్రాంతాన్ని కనిపెట్టడం ఈ ప్రాంతంలో సముద్రం 11 034 మీటర్ల లోతు ఉన్నది.

సముద్రపు అఖాతాల గురించిన పరిశోధనలు ఒక్క సాగర శాస్త్రజ్ఞులకే గాక, భూగర్భశాస్త్రజ్ఞులకూ, భూపదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులకు కూడా ఆసక్తిని కల్పిస్తున్నది. వెడల్పు 20 కిలోమీటర్లకు మించక పోయినా అనేక వేల కిలోమీటర్ల పొడవు ఉండే సముద్రంలోని యీ అఖాతాల గురించి జరిగే పరిశోధనల ద్వారా వెల్లడయ్యే సమాచారం భూమి యేవిధంగా యేర్పడింది అనే విషయాన్ని గురించి తెలుసుకోటానికి దోహదం చేయవచ్చును

సముద్రం అడుగున ప్రవాహాలు

సముద్రంలోనీరు, ముఖ్యంగా సముద్రపు అఖాతాలలోని అట్టడుగుననీరు యేదిక్కును సరించి ప్రవహిస్తుంది అన్న విషయంపైన సాగర శాస్త్రజ్ఞుల్లో తీవ్ర వాదోపవాదాలు జరుగుతూ వచ్చాయి. సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞులుజరిపిన పరిశోధనలఫలితంగా సముద్రం అడుగునఅడుగున, నీరు ప్రవహిస్తూ ఉంటూనే ఉంటుందనీఒక్కొక్కప్పుడుఆ ప్రవాహం పై భాగంలోఉన్నంత వేగంగా ఉంటుందని తేలింది.

విజయ వంతంగా అమెరికాచే టెలిస్టార్ ఉపగ్రహ ప్రయోగం

కేప్ కాన్వెరాల్. జులై 11

ప్రపంచవ్యాప్త టెలివిజన్ ప్రసారాలను సాధ్యంచేసే మానవ సంబంధాలలో నవశకారంభంగా పేర్కొనదగిన టెలిస్టార్ ఉపగ్రహాన్ని అమెరికా నేడు దాదాపుగా పరిపూర్ణమని చెప్పదగిన కక్షలోకి ప్రయోగించడంలో కృతకృత్యమైనది.

అమెరికాకు మిగతా ప్రసారానికి రేడియో కేబుల్స్‌ద్వారా జరుగుతున్న సమాచార ప్రసారమంతా "టెలిస్టార్" బంతిగా నిర్వహించ గలుగుతుంది

90 అడుగుల నిడివిగల థార్-డెల్టా మూడంచలల రాకెట్ సహాయంతో రోదసిలోకి ప్రయోగించిన ఈ ఉపగ్రహం గరిష్ఠవేగం గంటకు 18 380 మైళ్ళు కాగా కనిష్ట వేగం 11220 మైళ్ళు

ఈ ఉపగ్రహం సక్రమంగా పనిచేస్తున్నదని పెద్దగా స్పష్టంగా వినిపించే సంకేతాలను ప్రసారం చేస్తున్నదని అధికారులు ప్రకటించారు.

భూమినుంచి ఉపగ్రహ కక్ష్య గరిష్ట దూరం 3502 మైళ్ళు కాగా గరిష్ట దూరం 593 మైళ్ళు. ఇది భూమధ్య రేఖకల 44.1 డిగ్రీలలో ఉన్నది. గ్రినచ్ కాలమానం ప్రకారం నేటి రాత్రి 11 గంటలకు అర్ధరాత్రికి మధ్య కాలంలో న్యూడెర్బి, మెయిన్ గ్రౌండ్ స్టేషన్లనుంచి ఈ ఉపగ్రహం ద్వారా టెలిఫోన్ సంభాషణను టెలివైజ్ చేయనున్నట్టు ఇంజనీర్లు ప్రకటించారు ఈ సంభాషణలో పాల్గొనే వారిలో అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఒకరని అనధికారికంగా తెలుస్తున్నది.

రెండు వారాలలోగా ప్రథమ పర్యాయంగా అంతర్జాతీయ టెలివిజన్ ప్రసారం జరగనున్నట్టు కూడా తెలుస్తున్నది

(రాయిటర్)

మెదకుజిల్లా వార్తలు: సిద్దిపేటలో అంజుమన్ తరక్కీ ఉర్దూసమావేశం

(స్వకీయ విలేఖరి

సిద్దిపేట జులై 11

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఉర్దూ ప్రాముఖ్యాన్ని అంగీకరించిన దాన్ని రాష్ట్రంలోని రెండవ భాషగా ఉంచక తప్పలేదు" అని అంజుమనె తరక్కి ఉర్దూ, సిద్దిపేట తాలూకా సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ పి. వి. రాజేశ్వర్ రావు అన్నారు ఇంత స్పష్టంగా ప్రభుత్వ విధానం ఉన్నప్పటికీ కొందరు అధికారులు దీన్ని అమలులో పెట్టుటలో వ్యతిరేకంగా నడుస్తూ మనకు అవమానాన్ని కలిగిస్తున్నారన్నారు.

ఉర్దూ వ్యాప్తికి, ఉత్సాహవంతులైన కార్యకర్తల నెన్నుకొనట ఎంతో అవసరం అనీ, సిద్దిపేట హైస్కూల్ లోని జూనియర్ ఉర్దూ బేసిక్ ట్రైనింగ్ క్లాసును మూసివేసేందుకు దారితీసిన పరిస్థితులను గూర్చి ప్రభుత్వం తగు విచారణ జరుపుమని కోరుతూ ఒక తీర్మానం అంగీకరించాలనీ తిరిగి ఆ తరగతిని వెంటనే నడిపించాలనీ అంజుమన్ కార్యదర్శి శ్రీ అక్బర్ అడిబ్ అన్నారు

సర్వశ్రీ కె. నాగభూషణం అడ్వొకేటు గాంధీ కాలేజిప్రిన్సిపాల్ ఎం. కాదిం, అధ్యాపకులు ఉపన్యసించారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు తమ అధ్యక్షోపన్యాసంలో "అంజుమన్ శాఖలను జిల్లా అంతటా స్థాపించి సమాజంలోని అన్ని రంగాల్లోనూ ఉన్న ఉర్దూ మాట్లాడే వారికి కలుగుతున్న ఇబ్బందులను తెలిసికొని వానిని నివారించేందుకు చర్యలు గైకొనవలసి ఉన్నది. ఈ ఒక్క సంస్థ వివిధ సమాజాలను ఒక్క చోటికి తెచ్చి పరస్పర సహకారంతోనూ ఐక్యమత్యంతోను మెలగునట్లు చేస్తున్నది" అన్నారు.

తరువాత కొత్తఎన్నికలు జరిగాయి. శ్రీ పి వి. రాజేశ్వరరావు అధ్యక్షులుగానూ శ్రీ యుతులు కాదిం, అన్వర్ అదిబులు కార్యదర్శులుగానూ, శ్రీ ఎం. ఏ రజ్జాక్ కోశాధికారిగానూ ఎన్నికైనారు. కార్యనిర్వాహక సంఘంకూడ ఏర్పాటైంది.

నర్సాపురం

మెదకు బి. డి. ఓ. శ్రీ యస్. నయీముల్లా మూసవీ నర్సాపురంలో ఒక్క మొక్కను నాటి వనమహోత్సవ వారాన్ని ప్రారంభించారు.

మెదకు

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జగన్నాథం తమ మెదకు పర్యటన సందర్భంలో మెదకులోని మాడల్ ప్రైమరీస్కూల్ లో ఉర్దూ కొఱకు ఒక కొత్త ఎడవతరగతిని ప్రారంభించుటకు మంజూరీనిస్తూ ఉర్దూ ఎనిమిదవ తరగతిని మల్టీపర్పస్ హైస్కూలుకు మార్చుటకు ఆర్డరీ జారీచేశారు.

ఎం. పి. ఎచ్. ఎస్. అక్కౌంటంటు సంగారెడ్డి డి. ఇ. ఓ. కార్యాలయానికి బదిలీఐన కారణంగా ఇచ్చట ఉపాధ్యాయ సంఘం ఒక వీడ్కోలు విందుచేసింది. మల్టీపర్పస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమహమ్మద్ హారూన్ అధ్యక్షత వహించారు

జహీరాబాదు

సంగారెడ్డి డి. యస్. పి. శ్రీఖాజా మొయినుద్దీన్ వద్యారం యస్. ఐ శ్రీ అల్తాఫ్ హుసేన్ జహీరాబాదు యస్. ఐ. శ్రీ వెంకటేశ్వరరావు వెంట ఒక బందిపోటు ముఠాను పట్టుకొని వారి స్వాధీనంలో నుండి ఆరు లైసెన్సు లేని తుపాకులను రాబట్టుకొన్నారు నిందితులపై ఐ. పి. సి. 397 సెక్షన్ క్రిందనూ ఆయుధ చట్టంలోని 9 14 సెక్షనుల క్రిందనూ ఛార్జి పెట్టారు.

చరకపల్లి పోలీసు స్టేషన్ క్రింద పర్వతాపూరం గ్రామంలో నిందితులు బందిపోటు చేశారని ఆరోపింపబడుతున్నది. సంబంధించిన పోలీసు స్టేషన్‌వారు కేసు ఆచూకీ తీయలేకపోయారు.

నార్వేలో మరిరెండు విశ్వవిద్యాలయాల స్థాపన

ఓస్లో జులై 11

నార్వేజియా విశ్వవిద్యాలయాల్లో చదివేవిద్యార్థుల ప్రస్తుతసంఖ్య 9 100ల మంది సాలుకు ఉంటే విశ్వవిద్యాలయాల్లో 1970 నాటికి సాలుకుయింతకు రెండింతలు అంటే 18 500 ల మందిని చేర్చుకునేందుకు సౌకర్యాలు కల్పించే ఒక విద్యావిస్తరణ కార్యక్రమం 10 సంవత్సరాలుగా కొనసాగవలసిన దానిని స్టార్టింగ్ (శాసన సభకు) ప్రభుత్వం యిటీవల సూచించింది. ఈ కార్యక్రమంలో ట్రాండ్ హెయిమ్‌లో ఒకటి ట్రామ్సోలో యింకొకటి మొత్తం రెండు క్రొత్త విశ్వవిద్యాలయాలను స్థాపిస్తారు. ట్రాండ్ హెయిమ్ విశ్వవిద్యాలయం అక్కడ ఉండే సాంకేతిక యితర బోధనా కళాశాలల పద్ధతి ననుసరించి యేర్పడుతుంది. దానిలో విద్యార్థులను చేర్చుకునే శక్తి ప్రస్తుతం ఉన్న 2 000ల నుంచి 4 000 లకు పెంచబడుతుంది. ఓస్లోలోని యీ శక్తి ప్రస్తుతం 6,000లు బెర్గెన్‌లో 1,200 లు వరుసగా యీ సంఖ్యలు 10600లకు 4 000 లకు 1970 నాటికి పెరుగుతాయి. ఈ విస్తరణ కార్యక్రమంలో క్రొత్తగా భవనాలను నిర్మించేందుకు పరికరాలను యేర్పాటు చేసేందుకుదాదాపు 28,000 000పౌండు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. అంతేకాక అధ్యాపకులసంఖ్య 1965 నాటికి మరి 1800 లు పెరగనున్నది. [నఫెన్]

రష్యాలో నిర్బంధిత జపాన్ జాలర్ల విడుదల

టోక్యో జూలై 11

జలమార్గంలో రష్యాకు చెందిన మేరకు అతిక్రమించారనే ఆరోపణపై మే నెల 16 న నిర్బంధించిన 19 మంది జపాన్ జాలర్లను గత నెల 18 న ప్రమాదం నుంచి రక్షించిన మరి 12 మంది జాలర్లనూ సోవియట్ యూనియన్ నిన్న విడుదల చేసింది. ఎ పి.

అవసరమైన లోహాల ఉత్పత్తి

త్వరలో పరిశీలక బృందం నివేదిక

జెంషెడ్పూర్, జులై 11

ఇనుముతప్ప ఇతర లోహాలనుఉత్పత్తి చేసే పరిశ్రమలను పరిశీలించే నిమిత్తం జాతీయ ఉత్పత్తి అభివృద్ధి మండలి 7 గురు సభ్యులతో నెలకొల్పిన పరిశీలక బృందం దేశంలో పర్యటన ముగించిన పిమ్మట, ఈ ప్రాథమిక లోహాలను ఉత్పత్తి చేయడానికి కొన్ని రకాల లోహ మిశ్రమాలను ప్రాసెసింగు చేయడానికి ఇండియాలో ఎంతో అవకాశం ఉందని అభిప్రాయపడింది. స్వదేశంలో లభించే వనరులను విరివిగా వినియోగించు కొని ఆధునికమైన ఉత్పత్తి విధానాలను అవలంబించి పరిశోధనలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించినట్లయితే ఈ లోహాల ఉత్పత్తి విషయంలో ఎంతో పురోగమించ వచ్చునని పరిశీలక బృందం భావిస్తోంది.

దేశంలోని వివిధప్రాంతాలలోసిబ్బంది ఉత్పత్తి పెట్టుబడి దృష్ట్యా ఈ లోహాలను ఉత్పత్తి చేసే స్వదేశీ పరిశ్రమలను ముఖ్యంగా చిన్న తరహా పారిశ్రామిక సంస్థలను ఈ బృందం పరిశీలించింది జాతీయ లోహశాస్త్ర పరిశోధనాలయం డైరెక్టరు డాక్టరు బి.ఆర్. నరుఖాన్ పరిశీలక బృందానికి నాయకత్వం వహించారు ఈ లోహపు వనరులను ఎలా వృథా కాకుండా కాపాడుకోవాలో ఎలా సద్వినియోగం చేయాలో, వీటి దిగుమతులను ఎంత వరకు తగ్గించ వచ్చునో ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న కీలకమైన లోహాల స్థానే స్వదేశంలో లభించే ఏయే లోహాలను ఎలా వినియోగించుకోవచ్చునో వివరిస్తూ పరిశీలక బృందం త్వరలోనే తన నివేదికను సమర్పిస్తుంది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్ష పదవి

జఫ్రుల్లాఖాన్ అభ్యర్థిత్వానికి ఇరాక్ మద్దతు

బాగ్దాద్, జూలై 11

సమితి సర్వసభ్య సమావేశ అధ్యక్ష పదవికి జఫ్రుల్లాఖాన్ నామినేషన్‌ను బలపరచడానికి ఇరాక్ నిశ్చయించినట్టు విదేశ వ్యవహారాల మంత్రి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ఎ. పి.)

ఒరిస్సా కాంగ్రెస్ వాదుల పార్టీ వ్యతిరేక చర్యలు

ఎ. ఐ. సి. సి. ప్రతినిధి దర్యాప్తు సమాప్తి

భువనేశ్వర్, జూలై 11

ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించిన కాంగ్రెసు వాదుల చర్యలను దర్యాప్తు చేయడానికి యీ నెల 6వ తేదీనుంచి యిక్కడవున్న అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధి శ్రీ ఆర్. ధారమన్ దర్యాప్తు పూర్తి చేశారు.

ఆయన సోమవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్, న్యాయశాఖా మంత్రి శ్రీ బిరేన్ మిశ్రా, హోం మంత్రి శ్రీ నీలమణి రౌత్రాలను కలిసి కొన్నారు.

విద్యా శాఖామంత్రి శ్రీ పి. యం ప్రధాన్‌ను అంతకు పూర్వమే కలిసి కొన్నారు కూడా.

(యు. యన్ ఐ.)

ఉమ్మడి మార్కెట్‌లో చేరాలని స్పెయిన్ అభిలాష

లండన్ జూలై 11

యూరోపియన్ ఉమ్మడి మార్కెట్ లో సభ్యురాలుగా చేరాలని స్పెయిన్ అభిలషిస్తున్నదనీ. యిందుకు అనుగుణ్యంగా కొన్ని ప్రజాస్వామిక సంస్కరణలు ప్రవేశ పెట్టాలని తలపోస్తున్నట్టు జనరల్ ఫ్రాంకో తెలియచేశారని లేబర్ పార్టీ సభ్యుడు ఆర్. జాన్ హిండ్ పేర్కొన్నారు.

(డి పి.ఎ.)

వ్యవసాయ కూలీలకు గృహవసతి సౌకర్యం

రాష్ట్ర ప్రభుత్వాలకు 5 కోట్ల రూపాయలు కేటాయించినట్లు కేంద్రమంత్రి ఖన్నా ప్రకటన

మైసూర్, జులై 10

రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణ స్థలాలను సాధించి అభివృద్ధి పరచి వాటిని భూమిలేని పేద వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు పంచే అవకాశాన్ని కల్పించేందుకు తృతీయ ప్రణాళికా కాలంలో 5 కోట్ల రూపాయిలను ప్రత్యేకించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినదని కేంద్ర గృహనిర్మాణ సరఫరాశాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా నేడిక్కడ పేర్కొన్నారు.

మూడు రోజులపాటు ఇక్కడ జరుగనున్న గ్రామీణ గృహ సౌకర్య సదస్సును ప్రారంభిస్తూ గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద కేంద్రప్రభుత్వం ప్రత్యేకించిన నిధిలో 25 శాతం ఎన్నికచేసిన కొన్ని గ్రామాలలో బాటలు, మురుగుపీడులు, ఇంతఫిరసాక సౌకర్యాల అభివృద్ధికి వినియోగించవలసి యుంటుందని కూడా శ్రీ ఖన్నా పేర్కొన్నారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకం అమలు జరుపుటలో ఎదుర్కొనవలసి వస్తున్న సాధక బాధకాలను గురించి చర్చించే ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని కేంద్ర గృహనిర్మాణాలు సరఫరా మంత్రిత్వశాఖఏర్పాటుచేసింది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు దాదాపు అధికారులు పందమంది హాజరయినారు.

[యు. యన్. ఐ.]

సెప్టెంబర్‌లో బ్రెజ్నేవ్ యుగోస్లావియా పర్యటన

బెల్‌గ్రేడ్. జూలై 10

సోవియట్ ప్రెసిడెంట్ బ్రెజ్నెవ్ సెప్టెంబర్ నెలలో యుగోస్లావియాలో పర్యటిస్తారు. 1956 లో ప్రెసిడెంట్ టిటో జరిపిన రష్యా పర్యటనకు బదులుగా ప్రెసిడెంట్ బ్రెజ్నెవ్ ఈ పర్యటన జరుపనున్నారు.

కృత్రిమంగా చేపల ఉత్పత్తికి ప్రయోగాల సాఫల్యం

స్వకీయ విలేఖరి)

తాడేపల్లిగూడెం, జూలై 11

పశ్చిమ గోదావరి జిల్లా కాదంపూడి గ్రామంలోని మత్స్యకేంద్రంలో పెద్ద చేపల పెంపకపు ప్రయోగాలు ప్రప్రథమంగా జరిగాయి.

నదులలో గ్రుడ్లుపెట్టె చేపలను నిలువ కట్టిన నీటిలోనికి తెచ్చి పిట్యూటరి హార్మోన్ ఇంజక్షన్ ద్వారా గుడ్లు పెట్టేందుకు ప్రోత్సహించారు.

రెండు ప్రయోగాల్లో రమారమి 18 లక్షల బొచ్చచేపలు గ్రుడ్లు పెట్టాయని తెలిపారు, వానిని కాదంపూడిలోని మత్స్యకేంద్రానికి పెంపకం కొరకు పంపారు. జిల్లాలోని గ్రామ పంచాయతులకూ, ప్రైవేటు మత్స్యపోషకులకు ఈ విధమైన చేపల పెంపకం చాల లాభకారిగా ఉంటుందని తెలుస్తున్నది.

హైదరాబాదు సెంట్రల్ ఫిషరీస్ ఎక్స్‌టెన్షన్ యూనిట్ కు చెందిన శ్రీ కె. మధుసూదనరావు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎల్. బ్యావరావు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. నారాయణరాజు సహాయంతో ఈ ప్రయోగాలను జరిపారు.

ప్రభుత్వం సహాయం చేసినందువల్ల మత్స్యపారిశ్రామికులూ, పెంపకందారుల సంఖ్య, పంచాయతీలవి పోగా బాగా పెరిగింది.

బ్రతికిఉన్న చేపలూ, మంచు లో ఉంచినవీ రెండూ పశ్చిమ గోదావరి నుండి పశ్చిమ బెంగాల్ కు ప్రతిదినంగా ఎగుమతి అవుతున్నాయి. వీనిలో అధిక భాగం కొల్లేరు సరోవరంనుండి పంపుతున్నారు.

ఉర్దూ అభివృద్ధికి చర్యలు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు జూలై 11

ఉర్దూ భాషాభివృద్ధికై గైకొంటున్న చర్యలను ముఖ్యమంత్రి శ్రీఎన్. సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో వివరించారు.

తెలుగురాదనే కారణంగా ఇంతవరకూ ఏ అభ్యర్థిని తిరస్కరించిన దృష్టాంతరం లేదని ముఖ్యమంత్రి స్పష్టీకరించారు.

అంజుమనే తరఖ్ఖీఏ ఉర్దు (ఉర్దూ సంరక్షక సంఘం) సమర్పించిననివేదికపై ప్రభుత్వం ఏమి చర్యలు గైకొన్నదని శ్రీ సైదయ్య ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి పై విధంగా సమాధానమిచ్చారు. ఈ నివేదికలోని 9 అంశాలలోనూ, ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవనీ. వాటిపై పూర్తిగా పరిశీలన జరిగినదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

[ఎ. ఎస్. ఎస్.]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు ప్రసిద్ధి వహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటలవరకు హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగాగల మెదకు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

నెం.	పనుల పేర్లు	కంట్రాక్ట్ పద్ధతి	బయాన ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	మహబూబునగర్ జిల్లా హైదరాబాదు కర్నూలు రోడ్డు (N.H.W.No.7) మైలు 62/4లో ఆర్.సి.సి.-టి.బీమ్. మరియు స్లెబ్ వంతెన బావిపునాదులతో నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ. 7220/-	రూ. 7220/-	18 నెలలు	రూ. 27.54	28-7-62	21-7-62 నుండి 23-7-62
2	మహబూబునగర్ జిల్లా హైదరాబాదు కర్నూలు రోడు N.H.W.No.7 మైలు 92/4లో ఆర్.సి.సి. వంతెన నిర్మాణము	కె-2	రూ. 1300/-	—	—	రూ. 16.32	,,	,,
3	మహబూబునగర్ జిల్లా హైదరాబాదు కర్నూలు రోడ్డు (N.H.W No.7 మైలు 59/0 మరియు 60/6 లో కల్ వర్టు మరియు వంతెన నిర్మాణము.	కె-2	రూ. 980/-	—	—	రూ. 12 24	,,	,,
4	మహబూబునగర్ జిల్లా హైదరాబాదు కర్నూలు రోడు N.H W.No 7)మైలు 53/4 54/4 మరియు 54/5లో కల్ వర్టుల నిర్మాణము.	కె-2	రూ. 710/-	—	—	రూ. 11.22	,,	,,

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకపుపన్ను సహా రొఖ్ఖంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు పరోజునైనా ఉదయం 10-30 గంటలు నుండి సాయంత్రము 5-00 గంటలవరకు పొందవచ్చును.

ఎం. రంగస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు పి డబ్ల్యు డి.
మెదకు సర్కిల్ హెడ్ క్వార్టర్స్ హైదరాబాదు.

రాష్ట్రవ్యాప్తంగా అదనపు శిస్తు బిల్లు వ్యతిరేకోద్యమం

స్వతంత్రపార్టీ సంకల్పించినట్లు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాదు, జూలై 11

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి సంకల్పించిన అదనపు శిస్తు విధింపునకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తమైనఉద్యమాన్ని సాగించటానికి తమ పార్టీ నిర్ణయించిందని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఏ విధంగా చూచినా శిస్తు హెచ్చింపు వచ్చిన నిర్ణయం సమంజసమైనది కాదని ఆయన అన్నారు. భూమి విలువ హెచ్చిందని, వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగాయని చెప్పి ప్రభుత్వంతన నిర్ణయాన్ని సమర్థించి చూడడం సబబు కాదని స్వతంత్రపార్టీ నాయకుడు అన్నారు.

వ్యవసాయ ఖర్చులూ, వినియోగ వస్తువుల ధరలుకూడా పెరిగిన విషయం గమనించాలని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు. భూమిశిస్తు హెచ్చించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం విరమించుకోడం సముచితమని ఆయన అన్నారు. భూమిశిస్తు హెచ్చించినందువల్ల రైతు దెబ్బతినడమే కాక, వ్యవసాయోత్పత్తి కూడా పెరిగిపోయి, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకె పెద్ద దెబ్బ తగులుతుందని స్వతంత్రపార్టీ ఆంధ్రశాఖ అధ్యక్షుడు అన్నారు. [పి టి ఐ.]

న్యూజిలాండ్‌కు ఆస్ట్రేలియా ప్రజల వలస

సిడ్నీ, జూలై 11

ఆస్ట్రేలియా తన చరిత్రలో ప్రప్రథమంగా అసంఖ్యాకులైన ప్రజలను న్యూజిలాండ్‌కు కోల్పోతున్నది భవిష్యత్తులో న్యూజిలాండ్‌లో స్థిరపడాలనే కోరికతో విచారణలుచేసే వారిసంఖ్య విపరీతంగా ఉన్నట్టు ఆస్ట్రేలియాలోని న్యూజిలాండ్ హైకమిషన్‌కు చెందిన ఒక అధికారి తెలిపాడు ఈ విచారణలో చాలావరకు ఆస్ట్రేలియాలో జన్మించిన వారినుండే వెల్వాయని కాని అలాంటి విచారణల్లో అధిక సంఖ్య ఆస్ట్రేలియాకు ఇంగ్లాండ్, ఐరోపా దేశాల నుంచి వచ్చి స్థిరపడ్డ వారినుంచి వచ్చారని తెలుస్తున్నది. ఈ వలస, 1960లో ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రజలపైన తీవ్రమైన ఆర్థిక ఆంక్షల్ని ప్రవేశ పెట్టడం వల్ల యేర్పడ్డది. ఇలా జనాభా న్యూజీలాండ్‌కు వెళ్ళడంతో 1960లో న్యూజీలాండ్ నుంచి వచ్చి ఆస్ట్రేలియా జనాభాలోని పెరుగుదల 2,298 అయితే 1961లో యిది 3,783 సగంగా పరిణమించింది. ఈ సంవత్సరం మొదటి మూడుమాసాల్లో 781 మంది న్యూజీలాండ్‌లో స్థిరపడేందుకు ఆస్ట్రేలియా నుంచి వెళ్ళారు. అందులో 478 మంది ఆస్ట్రేలియాకు వలసవచ్చిన వారు.

(ఏ. ఏ. ఎస్. ఎస్)

ప్రణాళికకు ఉదారుల విరాళాలు

న్యూఢిల్లీ జూలై 11

ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టవలసిందని కోరుతూ దేశంలోని ఉదారస్వభావులు, దాతలు కొందరు ప్రణాళికా సంఘానికి ధనరూపంలో బహుమతులిస్తున్నారు. ఈ సంవత్సరం ధనరూపంలో వచ్చిన బహుమతుల మొత్తం రు. 13,000 అయింది. దీని వలన యీ డబ్బును ఎలా వ్యయంచేయాలి. ఎలా లెక్క చెప్పాలి అనే సమస్య యేర్పడింది. చట్టంప్రకారం ఆ డబ్బును ప్రణాళికా సంఘం వారితో ఉండే ఒక ప్రత్యేక నిధిలో వేస్తూ లాభదాయకమైన పథకాలు నిర్వహించే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వదగిన వాటికి ఋణాలని ప్రభుత్వ కార్యాలయం [సెక్రెటేరియట్] అభిప్రాయం వెలిబుచ్చింది. కాని యీ డబ్బు దేశం యొక్క శిస్తు మొత్తంలో చేరాలని కేంద్రశాసన సభ [పార్లమెంట్] అనుమతిలేనిదే యీ డబ్బు ఖర్చు పెట్టబడగూడదని ఆర్థికమంత్రిత్వ శాఖ వారి అభిప్రాయమైఉన్నది. ఈ మొత్తం చిన్నదైనప్పటికి పదో దారిన రోయే వ్యక్తికి పంచవర్ష ప్రణాళికఅంటే ఎంత శ్రద్ధ ఉందో దీని వలన వ్యక్తమౌతున్నది. [న ఫెన్]

నీటిపారుదల పథకాల అభివృద్ధి

హైదరాబాదు జూలై 11

కడంప్రాజెక్టుకు సంబంధించిన సివిల్ పనులు పూర్తి అయినవి ఇప్పుడు షట్లర్లను అమర్చాల్సిఉంది షట్టర్లను అమర్చిన తర్వాత వచ్చే సంవత్సరం నుండి యీ ప్రాజెక్టుక్రింద ఆయకట్టుకు నీటి [illegible]రా జరుగుతుంది.

జంటనగరాలకు విద్యుచ్ఛక్తిసరఫరా

మీటరు రీడింగ్ బిల్లులు ఇచ్చే యేర్పాట్లు

హైదరాబాదు జూలై 11

1962 జూలై నుండి జంటనగరాలలోని విద్యుచ్ఛక్తి వాడకందార్ల గృహాలకు ప్రతినెలా మీటర్ రీడింగ్ సిబ్బందివచ్చి ఆ నెల విద్యుచ్ఛక్తి వాడకం మీటర్ రీడింగ్ చేసి అరోజే బిల్లును యిచ్చే ఏర్పాటును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చేసింది. ఐతే ప్రథమంలో పూర్వం మీటర్ రీడింగ్ చేసిన తేదీ, బిల్లు ఇచ్చిన తేదిలు ప్రస్తుతం మార్పు చేసిన తేదీలలో కొంత తేడా కావచ్చు. కొన్ని సందర్భాలలో 30 రోజులు మరికొన్ని చోట్ల అంతకుమించి తేడా కనిపించవచ్చు. కొంత కాలం తర్వాత ప్రతి వాడకం దారుకు మీటర్ రీడింగ్, బిల్లు ఇచ్చే తేదీలకు ప్రత్యేక తేదీ ఉండగలదని ఆశించబడుతున్నది

విద్యుచ్ఛక్తి వాడకం దార్లు మీటర్ రీడింగ్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలను కలిగించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. వారి గృహాలలో ఉంచిన తెల్లని మీటర్ కార్డులను మీటర్ రీడింగ్ సిబ్బందికి చూపించి రీడింగ్ రికార్డును దానిపై నోటు చెయ్యాల్సిందిగాఅడగాలి. విద్యుచ్ఛక్తి వాడకం దార్లు కూడా అప్పుడప్పుడు రీడింగ్ తనిఖీ చేయాలని కూడా విజ్ఞప్తి

శ్రీ రఘురామయ్యకు గుంటూరులో సన్మానం

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు, జూలై 11

నగరంలోని సాంఘిక, కళా, వర్తక వ్యాపార సంస్థల పేరిట శ్రీ కొత్త రఘురామయ్య గారికి గౌరవార్థం ఏర్పాటైన పౌర సన్మానసభలో పుష్పమాలలు సమర్పించినవి ఈ సభ మెడికల్ కాలేజిలో జరిగినది.

డాక్టర్ డి. జగన్నాథరెడ్డిసభాధ్యక్షత వహించారు. శ్రీ యుతులు దెబ్రోలు హనుమయ్య ఎం. ఎల్. ఏ. డి. ఎన్. మూర్తి, వై. తిరుపతయ్య వెనిగళ్ళ సత్యనారాయణ ప్రభృతులు శ్రీ రఘురామయ్య గుంటూరుజిల్లా వాసులకు ఆంధ్రులకు చేసిన సేవను ప్రశంసించారు.

తమకు జరిగిన పౌర సత్కారానికి శ్రీ రఘురామయ్య కృతజ్ఞతను తెలియచేస్తూ కాముకుల, మత వర్గ, వివక్షత లేకుండా ఎల్లరకు సేవ చేయగలనని అన్నారు కుల తత్వం, మత తత్వం అనేవి అర్థలేనివని అవి దేశానికి పరమ శత్రువులని వానిని నిర్మూలించాలని అన్నారు పాకిస్థాన్‌నుగాని చైనానుగాని నమ్మటానికి వీలేదని చైనా నమ్మించి మోసం చేసిందని కాని మనం ఈ శత్రువుల విషయంలోఅదుర్దా పడనవసరం లేదని ఆయన అన్నారు.

పట్టణ కాంగ్రెసు కమిటీఅధ్యక్షులు శ్రీకొత్త వెంకటేశ్వర్లు వందన సమర్పణ గావించారు.

మార్లాడ గ్రామంలో అగ్రవర్గాలపై హరిజనుల ఆరోపణ

ప్రభుత్వానికి చేరినదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ జూలై 11

అనంతపూర్ తాలూకా మార్లాడ గ్రామంలో అగ్రవర్ణాల వారు రూ 2080లు బలవంతంగా తమనుంచి వసూలు చేశారని హరిజనులు చేసిన ఆరోపణ చేరినదని శ్రీ టి నాగిరెడ్డి వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి నేడు అసెంబ్లీలో సమాధానమిచ్చారు (ఎ ఎస్ ఎస్.)

రెవెన్యూమంత్రి పర్యటన

రెవెన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి జూలై 20వ తేదీ సా. 5 గంటలకు సంగారెడ్డి తాలూకాకు వెళ్ళి ఆదేరాత్రి 11 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.

"ఆంధ్రభూమి" "డక్కన్ క్రానికల్" సంస్థల టెక్నికల్ డైరెక్టర్ కె. ఆర్. గోవిందరాజ్‌కు డాక్టర్ రాజబహదూర్ మొదలియార్ కుమార్తె సౌభాగ్యవతి నళినికి ఈ నెల 9వ తేదిన అత్యంత వైభవంగా వివాహం జరిగింది గవర్నర్ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి మొదలైన ప్రముఖులు వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. పై చిత్రంలో "ఆంధ్రభూమి", డక్కన్ క్రానికల్ సంస్థల మానేజింగ్ పార్ట్‌నర్ శ్రీ కె ఆర్ నందగోపాల్, డక్కన్ క్రానికల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్, డాక్టర్ కె ఆర్. విఠల్ రావు మొదలైన కుటుంబ సభ్యులను వధూవరులను చూడవచ్చును.

కాంగో సమస్యా పరిశీలనకు భద్రతా మండలి సభ

అదౌలా, షోంబేల మధ్య రాజీకుదరకపోతే ఏర్పాటు చేస్తానని ఉథాంట్ ప్రకటన

ఆపో, జూలై 11

షోంబే అదౌలాలమధ్య సామరస్యం సాధించడానికి జరుగుతున్న ప్రయత్నాలు విఫలమైతే జూలై ఆఖరులోగాని, లేక ఆగస్టు ప్రారంభంలోగాని కాంగో పరిస్థితిని పరిశీలించే నిమిత్తం భద్రతామండలి సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని, ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ నేడు ఇక్కడ అన్నారు.

భద్రతా మండలి కాంగో సమస్యను మరొసారి పునస్సమాలోచించి, తనకు ఒకకొత్త ఆదేశాన్ని ఇవ్వడమో లేక ప్రస్తుతపు ఆదేశాన్ని స్పష్టీకరించడమో చేయగలదని ఆయన అన్నారు.

నార్వేలో 41 గంటలసేపు జరిగిన పర్యటను సమాప్తిలోపత్రికా విలేఖరులు గోష్ఠితో మాట్లాడుతూ ఉథాంట్ పై విధంగా అన్నారు.

కాంగో కాటాంగాలమధ్య సామరస్య ప్రయత్నాలు విఫలమైన పక్షంలో గైకొనవలసిన చర్యలను గురించి తాను అగ్ర రాజ్యాల ప్రతినిధులతో చర్చించనని కూడా సమితి సెక్రటరీ జనరల్ తెలియ జేశారు

"కాంగో సమస్య కటాంగా సమస్య కాటాంగా సమస్య ఆర్థికసంబంధమైంది. అనగా యూనియన్ మినిరె సమస్యతో ముడి పట్టుకుని ఉన్న సమస్య. ఈసమస్య పరిష్కారమవుతే కాంగో సమస్య పరిష్కారమైనట్టే" అని ఉథాంట్ వివరించారు.

ఇండియాలో ప్రథమరాగి గొట్టాల కర్మాగారం

రాజస్థాన్‌లో ఏర్పాటుచేయడానికి సన్నాహాలు

కలకత్తా జూలై 11

రాగి, ఇత్తడి గొట్టాలను తడీలను కాపర్ ప్రింట్ రోల్సును ఉత్పత్తి చేసే నిమిత్తం రాజస్థాన్‌లోని కోటవద్ద కొత్తి వాన్ ఫ్రెంచి ఫాబ్రికేటింగ్ ప్లాంటునిర్మాణానికి ఇండియన్ పబ్లిక్ కంపెని అర్గనైజ్ చేసే విషయంలో తుది ఏర్పాట్లు జరిగినట్లు కలకత్తా మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేటు లిమిటెడ్‌కు చెందిన శ్రీ ఆ డి. ఓజాసి, న్యూయార్క్ కావర్ బ్రాస్ కార్పొరేటివ్ రెవెరీ బోరు అధ్యక్షుడు జె ఎస్. కెన్నెడీ ప్రకటించారు.

వస్త్ర పరిశ్రమలో ఉపయోగించే కాపర్ ప్రింటింగ్ రోల్స్ ఉత్పత్తి చేసే కర్మాగారం భారత దేశంలో నెలకొల్పడం ఇదే ప్రథమం.

దీనికి రెవెరీ బోరు సాంకేతిక సహాయాన్ని సమకూరుస్తుంది. శ్రీ బినాని ఆయన సహచరులూ, రెవెరీ మూడింట ఒక వంతు ఈ క్విటీ కాపిటల్‌ను పెట్టుస్తారు. మిగతా పెట్టుబడిని భారతదేశంలోని బాటాదర్లను చేర్చుకొంటారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది.

అల్జీరియా సరిహద్దు సమీప పట్టణానికి బెన్ బెల్లారాక

ఉజ్‌దా వాయవ్య మొరాకో జూలై 11

అల్జీరియా ఉపప్రధాని బెన్ బెల్లా నేడు అల్జీరియా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఔజ్‌దా నగరానికి వచ్చినట్టు తెలుస్తున్నది ఆయనకు స్వాగతం చెప్పడానికై అనుచరులు అనేకవేలమంది సరిహద్దుకు ఆవలివైపు కాచుకొని వున్నారు. [రాయిటర్]

ముఖలింగంలో బౌద్ధ శిధిలాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

తాడేపల్లిగూడెం, జూలై 11

శ్రీకాకుళంజిల్లా, పాతపట్నం తాలూకా ముఖలింగంగ్రామాన పురావస్తుశోధనశాఖ వారు బౌద్ధశిధిలాలను కనుగొన్నట్లు తెలుస్తున్నది. ఆశిధిలాల్లో అశ్వముద్రగల నాణెములు మరికొన్ని వస్తువులు దొరకినట్లు కూడా తెలిసినది. ఆ చైత్య నిర్మాణానికి ఉపయోగించిన ఇటుకలు చాలా పెద్దవి.

శ్రీపంచాది భీమేశం 5 రాగిరేకులున్న శాసనాల కడియం సేకరించారు బహుశా గంగరాజులనాటివై ఉంటాయనుకొంటున్నారు.

క్రీ.శ. 8–10 శతాబ్దాల మధ్య వేంగీ చాళుక్యుల వలెనే కళింగ ప్రాంతీయ చరిత్ర వివరంలేదు పై వాటివల్ల కొంత వివరం జరుగునేమో.

గంగవంశీయులు 23 శాఖలు కళింగాన్ని సుమారు వేయి సంవత్సరాలు పాలించారు. గంగామంకులముల తెలివిగాంగులు క్రీ.శ. 6వ శతాబ్దాంతపానం నుండి 2 శతాబ్దాలు పైగా పాలించారు వారి రాజధానులు దంతపురం, కళింగ నగరం అని రెండు. కీ. శే. జి. వి. రామమూర్తి నేడు పగరికటకము-ముఖలింగం అనబడుచున్న గ్రామములే నాటి కళింగనగరమని నిర్ధారణచేసినారు.

మలిగాంగులు: గంగాసామాన్యయులు 'రూవగాంగు'ల మన్నారు వీరు రాజ్యవిస్తరణ చేశారు. వీరిలో "అనంతవర్మ చోడగంగదేవ చక్రవర్తి (క్రీ.శ. 1135లో కటకం(ఒరిస్సా)కుమార్చువరకు రాజధాని నగరమే ముఖలిగనగరి కటక అతని పట్టాభిషేకముగూడా ఈ నగరమునందే జరిగెను వీరి శాసనము కూడా దంతపురం కళింగనగరముల నుండి వెల్వడెను.

శాసనాధారమున క్రీ.శ. 11–15 శతాబ్దం మధ్య ఈ ప్రాంతాన్ని కొఠాకవర్తని కొలువర్తని, కులవంశీరి యశాహారిని పలధాం ఎదమగట్టుగల ముఖలింగాన్ని కళింగావని నగరి త్రికళింగవనినగరి నిప, విక్రమపక్కంధావాను నగరము ప వీడు గోకర్ణ యన్నట్లు వంశధారను గంగ యన్నట్లు తెలియుచున్నది.

అశ్వ ముద్రగల నాణెములు అర్క మేధాయాజిత్తైన ఇక్ష్వాకు, సుత్తైవిష్ణు కుండైన, శైలోద్భవ రాజులెవరివై నా కావచ్చును. ఇతరములు క్రీ.శ. 10వ శతాబ్దం పూర్వం ముద్యాంగా క్రీ.శ. 1–6వ శతాబ్దాల మధ్య ఈ ప్రాంతాన్నేలినవారోవరు పలిసాడు. పరిశోధనానంతరం తెలిపేది కావచ్చును.

చైత్యాలయ నిర్మాణంలో ఇటుకలు శ్రీకాకుళంజిల్లా వంశధార కుడిగట్టున గోపన బడిన శాలిహుండంచైత్యం పశ్చిమ గోదావరిజిల్లా గుటువల్లిలో కనుగొనబడిన తాడేపల్లి గూడెం తాలూకా అరుగోలనువద్ద కన్పించే ఇటుకలు శతాబ్దం పూర్వంనాటివికావచ్చు ముఖలింగ చైత్యాలయం శాలిహాహాన. ఇక్ష్వాకుల నాటిదై యుండును.

[illegible] జూలై 11

పశ్చిమ ఇరియన్‌లో అయామూరు సమీపంలో ఆదివారంనాడు ముమ్మరంగా జరిగిన పోరాటంలో పదిమంది డచ్ సైనికులు మరణించారు.

టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

[నగర కాండిడేట్లు]

HYDERABAD, July 11.

The following is the list of successful candidates in Typewriting (written examinations) and they will have to undergo the Oral and Practical Examinations, which will be held from July 27 to July 31 at the Centres where the written examinations were previously held:

ENGLISH (LOWER GRADE)

5492 94 95.
5500 03 16 26 27 28 48 56 74 77 78 83 84 86 91 97 99.
5604 09 13 15 18 24 28 32 35 37 43 48 59 61 62 65 92 93 97.
5701 03 04 05 09 12 14 42 43 51 *5764 67 70 72 75 99.
5803 05 08 09 11 13 14 15 16 17 18 19 26 61 64 66 67 70 71 72 80 83 97.
5900 03 08 12 15 17 19 24 32 72 73 75 79 84 91 96.
6007 08 09 10 13 16 17 21 22 23 29 31 35 39 43 45 46 47 84 86 89 90 91 97 98 99.
6100 01 02 04 05 06 07 08 09 14 20 27 33 34 36 38 39 66 76 78 93 94 95 96 99.
6201 07 09 15 23 27 29 32 34 36 47 51 58 65 84 85 86 87 91 98.
6300 01 02 04 06 08 11 15 18 19 26 28 30 31 53 64 66 70 71 73 92 93 95.
6407 09 12 14 22 29 30 31 35 59 63 67 72 75 76 77 78.
6505 09 16 17 23 29 30 31 32 36 38 44 45 46 58 60 61 62 74 79 85 88 92 96 98.
6615 22 28 35 37 47 49 51 56 57 60 61 74 82.
6704 06 10 88 89 90 91 95 96 98 99.
6803 04 07 08 10.
7101

*The admission of the candidate with the Register No. 5764 to the said Oral & Practical Examination is only provisional

ENGLISH (HIGHER GRADE)

5463.
5538
5667 70 75 82.
5721 27 31 79 84
5830 35 41 44 48 49 50 54 55 85 90.
5937 39 45 51 52.
6032 34 57.
6156 59 60 61 84.
6273.
6398.
6437 38 41 42 44 48 81 82 83.
6551.
6610 13 14 31 41 53 64 91.
6767 73.
6818 32 36 39 46 48.

TELUGU (LOWER GRADE)

6811 only.

అమ్మకంపన్ను సమగ్ర శాసనం

(1వ పేజీ తరువాయి)

ప్రణాళికా పథకాలను విజయవంతంగా అమలు జరపదలచిన పక్షంలో అదనపు పన్నులు తప్పవని పేర్కొన్నారు. అమ్మకం పన్నును నొష్టవమైన ముఖ పద్ధతిలోకి మార్చడం శక్యమైనప్పటికి అదనపుఆదాయం కొంతకూడా ప్రయత్నించడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాంటి ఏ ప్రతిపాదనమూలంగా వ్యాపారాలకు పెద్దదెబ్బ తగలదని మాత్రం తాను హామీ యివ్వగలనని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యాపార వాణిజ్యాలకు హానికలిగించడం ప్రభుత్వ అభిమతం కాదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

అమ్మకం పన్ను పద్ధతిపై లోతుగా పరిశీలన జరపడానికి విచారణా సంఘాన్ని నియమించాలన్న సమాఖ్యకోరికను ప్రస్తావించి యీ విషయాన్ని తర్వాత చూచుకోవచ్చునని అన్నారు.

బిల్లు ప్రతిపాదించిన తర్వాత అది సెలెక్టు కమిటీ పరిశీలనకు వెళ్లుతుంది నిబంధనలపై తిరిగి పరిశీలనలు జరపడం అవసరమని తోచినపక్షంలో అప్పుడు ఉపసంఘాన్ని నియమించ వచ్చునని ఆయన పేర్కొన్నారు.

తమ ప్రతిపాదనవల్ల సమాజంలోని ఏ ఒక్క వర్గానికి దెబ్బతగల రాదన్న ఉద్దేశంతోనే పరిశీలన జరపవలసిందిగా ప్రభుత్వ నిపుణులను ఆహ్వానించిందని అవసరమని తోచినప్పుడల్లా వర్తక ప్రతినిధులతో సంప్రదించడానికి ప్రభుత్వం వెనుకాడబోదని ముఖ్యమంత్రి వివరించారు.

సమాజ శ్రేయస్సు కొరకు కొంత స్వార్థ త్యాగంతో అయినా కృషిచేయడానికివ్యాపారస్థులు సిద్ధంగావుండాలని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు

తొలుత సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కొత్తూరు సీతయ్యగుప్తా ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ అమ్మకం పన్ను పద్ధతిపై విచారణ జరపాలని నిర్ణయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత వెల్లడించారు

ప్రధాన కార్యదర్శి శ్రీ తారాచంద్ అగర్వాల్ వందనసమర్పణ చేశారు

రాష్ట్ర మంత్రులలో చాలామంది సభకు హాజరైనారు. సమాఖ్య తరఫున అనుబంధ వ్యాపారసంస్థల తరఫున మంత్రులందరూ పుష్పమాలాలంకృతులు గావించబడ్డారు

గ్రామాలకు మంచి నీరు

హైదరాబాదు, జూలై 11

గ్రామాలలో మంచినీటి సమస్యను పరిష్కరించే పథకాల సందర్భంగా బావులస్థల నిర్ణయానికి అంచనాల తయారీకి ముఖ్య కేటాయింపులకు సంబంధించినంత వరకు ఖమ్మంజిల్లా పరిషత్తు ఒక ఉద్యమాన్ని చేపట్టి వాటిని ముందుగానే పూర్తి చేసింది. ఇందువల్ల గ్రాంటులు సక్రమంగా వినియోగపడగలవు ఈసందర్భంగా బావులను మంజూరు చేయాలని కోరుతూన్న గ్రామ పంచాయతీ విజ్ఞప్తులను కూడా యీ జిల్లా పరిషత్తు స్వీకరించింది.

కలకత్తా జూలై 10

నేటి ఉదయం సమావేశమైన పశ్చిమ బెంగాల్ శాసనసభ కార్యక్రమమేమీ జరుపకుండానే స్వర్గీయ శ్రీ బి.సి రాయ్ స్మృతి చిహ్నంగా వాయిదా పడింది.

పి టి ఐ

ప్రణాళికా కార్యక్రమాల సమీక్ష

సలహా సంఘం తొలి సమావేశం

న్యూఢిల్లీ జూలై 11

కార్యక్రమాల సమీక్షా సంఘం యిప్పుడు బాగా స్థిరపడినదని, దాని కార్య కలాపాలు విస్తరింప చేయబడుతున్నాయని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, కేంద్ర కార్మిక, ఉద్యోగ వ్యవహారాల మంత్రి అయిన శ్రీ గుల్జారీలాల్ నందా సమీక్షా సలహా సంఘ తొలి సమావేశంలో చెప్పారు ఈ సంస్థ యిటీవలె డాక్టర్ వి. కె ఆర్. వి. రావు అధ్యక్షత క్రింద నెలకొల్ప బడింది

పరిశీలనకు సమస్యలను ఎంచుకోడంతో సలహాలు సమీక్షా కలాపాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడడం, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడంలో విధానాలు, పద్ధతులు విషయంలో ప్రణాళికా సంఘానికి సలహా యివ్వడం యీ సంస్థ విధులు

రాష్ట్రాలలో ప్లానింగు సంస్థలను ఏర్పాటు చేయడంవల్ల సమీక్షాసంఘాలు కూడాఆ స్థాయిలో అవసరమైనాయనీ ఈ బోర్డు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడ సలహా యిస్తుందని శ్రీ నందా అన్నారు

అభివృద్ధి కార్యక్రమాల సమీక్షా ఈ సంస్థలు ప్రభుత్వ సంస్థలకు మాత్రమే పరిమితమై వుండనవసరం లేదని, విశ్వవిద్యాలయాల వంటివి కూడ పాల్గొనవచ్చునని శ్రీ నందా అన్నారు.

ఈ ఆగ్ర పరిశీలనలు జరిపి నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తుందని, తృతీయ ప్రణాళికా కాలంలో వేగ పురోభివృద్ధి కృషిలో అడ్డంకులు తొలగాలంటే వ్యవసాయోత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆయన చెప్పారు. అందువల్ల యీ సంస్థ ప్రస్తుతానికి గ్రామాభివృద్ధి వ్యవసాయోత్పత్తుల కార్యక్రమాలతో సంబంధం కలిగివుండక తప్పదని. తర్వాత యితర రంగాలకు విస్తరింప చేస్తారన్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ స్టేటు మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ వ్యవసాయ రంగంలోని యిబ్బందులను వివరించి చిన్న తరహా నీటి వనరుల కల్పన. రసాయనిక ఎరువులు. పెద్ద ప్రాజెక్టుల నుంచి అదనపు విద్యుచ్ఛక్తి. సేద్యపు నీటి సరఫరా మొదలైన వాటిని కల్పించవలసినదిగా ఆ మంత్రిత్వ శాఖ సూచించినదన్నారు.

రక్షణ మంత్రి శ్రీ వి కె. కృష్ణమీనన్ మాట్లాడుతూ, పరిశ్రమలకు సంబంధించిన కొన్ని విషయాలను వ్యవసాయం నుంచి వేరు చేయడానికి వీలు లేదని సమీక్షా కలాపాలు వాటికి కూడ విస్తరింప చేయాలన్నారు.

అదనపు కార్యదర్శి శ్రీ తార్లోక్ సింగ్ మాట్లాడుతూ, గ్రామ, నగర జీవిత కార్యక్రమాలు చిన్న తరహా పరిశ్రమల కలాపాలను కూడ సమీక్షించాలని సూచించారు.

ప్రాజెక్టుల ప్లానింగు నిర్వహణలలో విశేషంగా తోడ్పడానికి యీ సంస్థకు ఆర్థిక సహాయం ఎక్కువ చేయాలన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ్ మాట్లాడుతూ పాలక యంత్రాంగానికి తోడ్పడమే ఈ సంస్థ లక్ష్యమని. ఈ సంస్థ తాలూకు శిక్షణ పొందిన సిబ్బందే దేశవ్యాప్తంగా వున్నందున గ్రామ ప్రాంతాలలో కార్యక్రమాల సమీక్షకు యిది విశేషంగా తోడ్పడగలదన్నారు

మ్యూనిచ్ జూలై 11

[illegible] పత్రికలను నిర్వహించే జర్నలిస్టులు ప్రచురణ కర్తల బృందం ఒకటి నిన్న ఇక్కడికి వచ్చినది.

(ఏ. పి. ఏ.)

మతప్రాతిపదికపై కాశ్మీర్‌ను కోరటం అర్థరహితం

పాకిస్థాన్ వాదన ప్రమాదకరమని ప్రధాని నెహ్రూ విమర్శ

శ్రీనగర్, జూలై 11

రాష్ట్ర జనాభాలో అధికసంఖ్యాకులు ముస్లింలనే కారణంగా కాశ్మీర్ తమకు చెందాలనే పాకిస్తాన్ వాదాన్ని ప్రధానినెహ్రూ నేడిక్కడ నిరాకరించారు

ఈ వాదన ప్రమాదకరమైనదని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు శ్రీ యస్. యస్. ఫోతేదార్ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ మతమేమన్నదూ అటువంటి వాదాలను అంగీకరించలేదు. అని ప్రధాని నెహ్రూ అన్నారు.

పాకిస్థాన్ స్థాపనకు ఇండియా అంగీకరించినప్పటికి దేశ విభజనసూత్రాన్ని ప్రాతిపదికగా అంగీకరించలేదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రపంచంలో అత్యధిక ముస్లిం జనాభాకు ఆదేశాలలో ఇండియాది తృతీయ స్థానమని మతాన్ని విభజన ప్రాతిపదికగా అంగీకరించే పక్షంలో దేశంలోని ప్రతిగ్రామాన్ని విభజించవలసి ఉంటుందని ప్రధాని నెహ్రూ అన్నారు. ముస్లింలేతరుల అల్పసంఖ్యాక జనాభా కల పాకిస్థాన్‌కు ఇండియాకు కూడ ఇది అత్యంత ప్రధాన విషయమని ప్రధాని నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని జాతీయ సమైక్యతకు చిహ్నమనీ. కాశ్మీర్ ప్రజలు దేశంలోని ఇతర ప్రాంతాలలో కలహాలున్న సమయంలో కూడా మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టలేదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఇండియా అభివృద్ధి చెందుతున్న పద్ధతి పాకిస్థాన్‌కు గిట్టుటలేదని కాని ఆదేశం సంపన్నం కావాలనే మనం కాంక్షిస్తున్నామని "పాకిస్థాన్‌లో నివసిస్తున్నది మనసోదరులే" అని ప్రధాని నెహ్రూ అన్నారు. ఉభయులమధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకొని పరస్పరం తోడ్పడవచ్చునని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ చేసినరెండూ దురాక్రమణ దారు లేనని ఆయన అన్నారు.

దేశాభివృద్ధికి విదేశ సహాయం అవసరమే అయినప్పటికీ స్వాతంత్ర్య విషయంలో రాజీపడలేదని ఆయన అన్నారు.

మధ్యాహ్నభోజన పథకం

హైదరాబాదు జూలై 11

భద్రాచలం ఏజన్సీ ప్రాంతమినహా మొత్తం ఖమ్మంజిల్లాలోగల 10,500 మంది ప్రాథమిక పాఠశాలలకువెళ్లే విద్యార్థులకు యీ సంవత్సరం ఉచిత మధ్యాహ్న భోజనవసతి ఉంటుంది కేర్ సంస్థ సహాయంతో రాష్ట్రంలో పర్యటనం ప్రారంభమైన పథకంక్రింద యీ వసతి లభిస్తుంది.

జాతీయ ప్రయోగ కేంద్రాల డైరెక్టర్ల సమావేశం

హైదరాబాదు జూలై 11

జాతీయ ప్రయోగ కేంద్రాల డైరెక్టర్ల సమావేశం యివాళ యిక్కడ జరిగింది. కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ప్రారంభసమావేశానికి అధ్యక్షత వహించారు ప్రాథమిక పరిశోధనలు, వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలు పరిశ్రమలలో వినియోగాల విషయంలో వివిధ ప్రయోగ కేంద్రాలు నిర్వహించిన కృషిని యివాళ సమీక్షించారు. ఈ సమావేశం శుక్రవారంనాడు ముగుస్తుంది.

లక్ష్మీ మీనన్ మెక్సికో రాక

మెక్సికోసిటీ జూలై 11

భారత విదేశాంగ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మి మీనన్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు. యూనివర్సిటీ మహిళల అంతర్జాతీయ సమాఖ్య 14వ మహాసభకు హాజరయే నిమిత్తం ఆమె ఇక్కడికి వచ్చారు.

(ఎ. ఎఫ్. పి)

రాష్ట్రపతి నిలయం వార్తలు

హైదరాబాదు, జూలై 11

నిన్న మధ్యాహ్నం రాష్ట్రపతిని శ్రీ పి. వి. జి. రాజు శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ హబిబుల్లాఖాన్ కోకర్ డాక్టర్ చలపతి నాయుడు డాక్టర్ వి. కే. నాయకు సందర్శించారు.

(ఓ.ఎస్.ఎస్.)

లడఖ్‌లో ముట్టడి పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

సంబంధాలతో వ్యవహరిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ రేపు ఉదయం ఇక్కడకు తిరిగి వస్తారు. ఈ మధ్యాహ్నం మంత్రివర్గ సమావేశం జరుగుతుంది గాల్వాన్ లోయలోని తీవ్ర పరిస్థితి ప్రధాన చర్చనీయాంశం.

ఇండియా సైనికులు ప్రతిచర్యలు జరపక తప్పని పరిస్థితిని చైనాబలాలే కల్పించే అవకాశం లేకపోలేదని అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

మూడు దిశలనుంచి చుట్టుముట్టి దక్షిణ దిశను వదలివేయటంతో ఇండియన్ సైనికులు తిరోగమించేలా చేయటమే చైనా ఉద్దేశ్యంగా భావించవలసి వస్తున్నది.

తమ బలాలనే చుట్టుముట్టినట్లు చైనాప్రత్యారోపణ

హాంకాంగ్, జూలై 11

సాయుధ దురాక్రమణ ఉద్దేశాలను అణ్పాదన కల్పించుకోవాలని భారత దేశం యత్నిస్తున్నట్టు చైనాప్రభుత్వం ప్రత్యారోపణ చేసింది.

ఈ ప్రత్యారోపణను గతరైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

సింకియాంగ్ ప్రాంతంలో ఇండియా నాలుగు బలవత్తరమైన స్థావరాలను నెలకొల్పుకొనటం పట్ల ఆక్షేపణ తెలుపుతూ పెకింగ్ ప్రభుత్వం ఈ నెల 10వ తేదీన మరోలేఖ భారతప్రభుత్వానికి పంపినట్టు ఈ ప్రకటన పేర్కొన్నది.

టిబెట్‌లోని స్పాంగర్ సరస్సుకు పశ్చిమంగా ఇండియా చైనా సరిహద్దు రేఖపై ఇండియా మరోగస్తి స్థావరాన్ని నెలకొల్పుకోవడం వల్లకూడా పెకింగ్ ఆ లేఖలో ఆక్షేపించినది.

శాంతియుత పరిష్కారాన్ని కాంక్షిస్తున్నట్టు ఇండియా చెప్పుకొంటున్నదని, కాని చేతలతో మాటలకు పొత్తు లేని సాయుధ దండయాత్ర జరపాలనే సంకల్పాన్ని మరుగు పరచాలని ప్రయత్నిస్తున్నట్టుగా వ్యక్తమౌతున్నదని పెకింగ్ ఆరోపించింది.

చైనాసరిహద్దుఅవతలఅదియైకృదూరాన ఇండియా ఒకగస్తీ స్థావరాన్ని నెలకొల్పినదట "భారత సైన్యాలు నెలకొల్పిన ఈ దురాక్రమణ స్థావరాలను ప్రమాదకరంగా చుట్టు ముట్టి ఉన్నాయట.

చైనా సరిహద్దు రక్షణ దళాలను వేధించి రెచ్చగొట్టేందుకై భారతీయ దళాలు పెక్కు దిశలలో సంచరిస్తున్నాయట

భారత భూభాగంలోకి చైనా అనుదినం అక్రమ ప్రవేశాలు జరుపుతున్నదనటం నిజాన్నే అపహాస్యం చేయటమేనని చైనాఎల్లప్పుడు స్వయం రక్షణకై తమ భూభాగంపైననే ఉన్నట్టు ఆలేఖ వివరించింది.

ఈ చర్య వల్ల కలిగే తీవ్రపరిణామాలకు ఇండియాయే పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుందని కూడా ఈ లేఖ పేర్కొన్నది.

(యు. ఎస్. ఐ పి. టి. ఐ.)

బొంబాయిలో 30 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగుల సమ్మె

బొంబాయి, జూన్ 11

కరువు భత్యంలో సరిదిద్దుబాటులు ఎక్కువ చేయాలనికోరుతూ బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఉద్యోగులు 30 వేలమందికి పైగా నేటి అర్థరాత్రినుంచి సమ్మె ప్రారంభించారు.

సమ్మె చట్ట విరుద్ధమని మహారాష్ట్ర ప్రభుత్వం అంతకు పూర్వం ప్రకటించింది.

(పి.టి.ఐ.)

ఇటాలియన్ విమాన ప్రమాదం

పూనా పట్టణానికి మృతదేహాల తరలింపు

పూనా, జూలై 11

సహ్యాద్రుల మార్గమధ్య ప్రాంతంలో గత శనివారంనాడు జరిగిన ఇటాలియన్ విమాన ప్రమాదంలో మరణించిన వారిలో పదిమంది మృతదేహాలను నేటి సాయంత్రం ఇక్కడికి తీసుకొని వచ్చారు మిగతా మృతదేహాలను కూడా నగరానికి తరలిస్తున్నారు.

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

రోకీ 4256

100 కిలోగ్రాముల తూకం

బుధవారం 11-7-1962

బియ్యం కొ॥	38-00	60-00
[illegible]	50-00	58-00
[illegible]	54-50	57-50
[illegible]	52-00	58-00
[illegible]	45-00	46-00
[illegible]	67-00	68-00
[illegible]	34-00	35-00
[illegible]	59-00	60-00
[illegible]గాలు	34-00	35-00
[illegible]	31-00	
[illegible]	46-50	—
[illegible]	38-00	48-50
[illegible]	37-50	39-50
[illegible]	168-00	170-00
[illegible]	47-00	52-00
[illegible]	52-00	56-00
[illegible]	47-00	51-00
[illegible]ములు	70-00	80-00
[illegible]	44-00	46-00
[illegible]	28-50	29-50
[illegible]	55-00	58-00
[illegible]	140-00	206-00
[illegible]	70-00	106-00
[illegible]	14-00	16-75
[illegible]	61-00	38-00
[illegible] గోధుమలు	38-00	12-00
[illegible] గోధుమలు	47-00	48-50
[illegible]	67-00	68-00
[illegible]	108-00	180-00
[illegible]	76-00	81-00
[illegible]	108-00	104-00
[illegible]	59-00	60-00
[illegible]	85-50	89-00
[illegible]	18-28	
[illegible]	39-00	71-00
చిన్న [illegible]	34-00	66-00
[illegible]	105-00	109-00
[illegible]	38-00	39-00
[illegible]	51-00	56-00
[illegible]	38-00	39-00
[illegible]	50-00	51-00
[illegible]	55-00	57-50

[illegible] రామయ్య నారాయణ

[illegible] బంగారం వెండి వర్తకులు

సిద్ధంజిరీ బంగార్

రోకీ 5260

[illegible]	126-25
[illegible]	126-50
[illegible]	212-00
10 గ్రాములు	2-16
[illegible]	95-00

వాయిదా	126-75
ప్రత్తి-బెంగాళీ దేశీ	229-26
ఉమ్రా-డొలిరా	218-21
జెరిలా	229-256.
విజయ-గ్లోబ్	259-29
ఆముదాలు సెప్టెంబరు	165-87
వేరు సెనగ జూలై	321-75
అవిశె సెప్టెంబర్	40-56
ప్రత్తి గింజలు జూలై	102-75

మానెగింజలు (రెడీ)

వేరుసెనగ పెదవి	45-75
నిజాం	46 50
కోరమాండల్ రెడీ	47-65

మానెగింజలు [వాయిదా]

అవిశె పెదవి	39.50
" చిన్నవి	37.50
ఆముదాలు మద్రాసు	32.37
పెదవి	31-8
వేరు సెనగమానె రెడీ	19 00
అవిశమానె రెడీ	17-20
ఆముదం మొదటి రకం	18-50
రెండవ రకం	18-50
కొబ్బరి మానె	27-00
మిరియాలు	138-18
పాదరసం	2275
(డ్రామ్ రెడీ)	19-0
లవంగాలు	385-0
రాగితుక్కు	562-0
సీసం	154-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 11

బులియన్

[illegible] రెడీ	214-25
[illegible]యిదా	216-55
బంగారం రెడీ	126-25

సర్కార్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఫలితాలు

హైదరాబాద్ జూలై 11

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ కు మధ్య సర్కార్ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి శ్రీ కోలేటి [illegible] రాజు మధ్య సర్కార్ ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్య ఎన్నికైనట్టు నేడు ప్రకటించారు

శ్రీ కూర్మాచారి ఎన్నిక

విశాఖపట్నం జూలై 11

విశాఖపట్నం జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి రాష్ట్ర కౌన్సిల్ కు శ్రీ కూర్మాచారి ఎన్నికయ్యారు. (పి. టి ఐ.)

సమితి విమానంపై ఉత్తర కొరియా కమ్యూనిస్టుల కాల్పులు

పాన్ ముజ్ జామ్ (కొరియా) జూలై 11

విశ్రాంతి సంధి కృతముగా దక్షిణ ప్రాంతంపై ఎగురుతున్న ఐక్యరాజ్య సమితి విమానంపై ఉత్తర కొరియా కమ్యూనిస్టులు ఇటీవల కాల్పులు జరిపారని సమితి సైనిక కార్యాలయం ఆరోపించినది. ఎ.పి.యు ఎన్.ఐ

ఆకాశవాణి

శుక్రవారం 13-7-62

హైదరాబాద్-ఎ

(406.4 మీ 740 కిలోసై)

ఉ॥ 5-30 మంగళవాద్య 5-35 భక్తిరంజని 5-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము [illegible] ద్వారం దుర్గాప్రసాద రావు వయొలిన్ [illegible] [illegible] హిందిలో వార్తలు [illegible] హిందూస్తాని సంగీత [illegible] ప్రసార సమాప్తి

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు [illegible] నుండి రిలే 1-00 శ్రీ [illegible] హిందీ 1-30 మొహమ్మద్ [illegible] తుమ్రీ దాద్రా 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ [illegible] 2-10 [illegible]లో వార్తలు [illegible] హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-00 వానిక ప్రకటనలు [illegible] ప్రాంతీయ వార్తలు 5-15 [illegible] [illegible] 7-00 తెలుగులో వార్తలు [illegible] గాంధీవర్ ఉర్దూ 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాసు నుండి రిలే [illegible] [illegible] 9-30 నాటిక [illegible] 9-45 వార్తా 10-15 మెహాఫిల్ [illegible] తుమ్రీ దాద్రా 10-50 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

1-00 ద్వారం దుర్గాప్రసాదరావు వయొలిన్ 1-30 హైదరాబాద్ ఎవలె 2-00 భువనేశ్వరి స్వాతితిరునాళ్ కృతులు 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

60 12 మీ 4990 కిలోసై

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలితసంగీత్ 9-30 హైదరాబాదు ఎ వలె 9-45 ప్రకృతిసుధ 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

విజయవాడ

(367.1 మీ 840 కిలోసై)

ఉ॥ 5-30 శుభోదయం 5-35 భక్తిరంజని హైదరాబాద్ నుండి రిలే 5-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-30 హైదరాబాదు వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 11-30 లలిత సంగీతం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎమ్. నరసింగరావు: వీణ 1-30 బృందగానం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 వానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతకచేరి (మద్రాసు నుండి రిలే 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సుబద్ధ సంగీతం 9-30 నాటిక హైదరాబాద్ నుండిరిలే 9-45 ఎమ్. నరసింగరావు: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

30.12 మీ 4980 కిలోసై

ఉ॥ 5-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

ప్రసారం [illegible] తరువాయి

60.02 మీ 4120 కిలోసై

5-00 హైదరాబాద్ ఎ వలె [illegible]-45 ప్రసారం సమాప్తి

42.02 మీ 7140 కిలోసై

మ॥ 11-40 హైదరాబాదు ఎ వలె 12-10 వి. రామబ్రహ్మయ్య భాగవతార్ 12-30 హైదరాబాద్ ఎ వలె

'గ్రామరాజ్యానికి తోడ్పడకపోగా అపరోధాల కల్పన'

:(0):

పరిషత్తులు సమితుల పాత్రపై అసెంబ్లీలో తెన్నేటి, వావిలాల ప్రభృతుల నిశిత విమర్శ

హైదరాబాదు జూలై 11

ఎంతో "అట్టహాసం"తో రెండేడ్లకు పూర్వం ప్రవేశ పెటిన ప్రజాస్వామిక అధికార వికేంద్రీకరణ కాగితంమీది సంస్కరణగా మాత్రమే దిగజారి పోయిం"దని సమాజ వికాసము స్థానిక పరిపాలనా శాఖల పద్దుల శాసన సభలో నేడు చర్చ ప్రారంభమైనప్పుడు ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అన్నారు

ఆచరణలో అధికారాలన్నీ సెక్రటేరియట్ స్థాయిలో కేంద్రీకరించబడుతూ ఉన్నాయి ఫలితంగా ప్రజాశిక్షా శాఖ కూడా రెవెన్యూశాఖవలె కరుడు కట్టుకొని పోయిన "రెడ్ టేప్" వంటి కావాలతో వ్యవహరిస్తున్నది. సమాజ వికాస పద్ధతి సరైన దృక్పథాన్ని కలిగించే అవసరము ఎంతో ఉన్నదని వారన్నారు.

హైదరాబాదు నగరపు మాస్టర్ ప్లాన్ ను గూర్చి మాట్లాడుతూ దానిలో మధ్యతరగతి వర్గాలు గౌరవంగా జీవించేందుకు తగిన వసతులు కల్పించాలని వారన్నారు నగర వ్యతిరేక తత్వాలకు అన్నలభూమిగా మారుతున్నందువల్ల నగరంలోని మురికి పేటల నిర్మూలనా కార్యక్రమానికి తక్షణ ప్రాముఖ్యత నొసంగాలని వారన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం గ్రామీణ ప్రాంతాల్లో నవచైతన్యం కలిగించే సాధనంగా భావించబడ్డ పంచాయతీ రాజ్యపద్ధతి, రాజకీయ స్పర్థలకు నిలయంగా మారిందని అన్నారు. విశాఖపట్టణపు జిల్లా పరిషత్తు చేర్మన్ ఎన్నికపై కాంగ్రెసు పార్టీలోని కీచులాటలే విషయానికి నిదర్శనమన్నారు.

జిల్లా పరిషత్తులు, ఇప్పుడు పనిచేస్తున్న విధంలో, నిజమైనపంచాయతీరాజ్ వృద్ధికి ఆటంకాలుగా పరిణమిస్తున్నవి. తొలుత ఊహించిన విధంగా అవి పరస్పర సమన్వయ సాధనాలుగాక పంచాయితీ సమితులపై దౌర్జన్య సాధనాలుగా ఉన్నవి చిన్న చిన్న విషయాలకు కూడా సమితులు జిల్లా పరిషత్తుదయా దర్శాలపై పూర్తిగా ఆధారపడి ఉన్నాయని అన్నారు.

పంచాయతీ సమితులకు రోడ్లు మంజూరు చేసే అధికారం పరిషత్తుల నుండి తొలగించాలని శ్రీ విశ్వనాథం అన్నారు ప్రతివిషయానికీ ప్రభుత్వం ఒక న్యాయం పరిపాలిత సంఘాన్ని వారి మామూలు బాధ్యతలకు మించి ఏర్పాటు చేసే ప్రవృత్తిని వారు విమర్శించారు.

ప్లానింగు తొల్లొల్లి చిన్న చిన్న నీటి వనరులను పాట్టి పెట్టు కున్నది. ఎంత వఅకైతే చెరువులకూ. ఇతర చిన్న నీటి వనరులకూ వాని నిర్వహణకొరకున్నూ మరమ్మతు లకున్నూ తగినంత డబ్బు దొరకదో సాలీనా ఐదుశాతం ఆహార ఉత్పత్తులు పెరగాలనే ఆశించిన లక్ష్యాన్ని అందుకోలేము. "ప్రజలు నీటిపారుదల వనరుల కొరకు తపిస్తున్నారు కాని వర్గ నశానంబా నమాజ మందిరాల కొరకు కాద"ని వారన్నారు.

అరకులోయా, చీడవల్లి పాడేరు భాగాలూ ఆర్థికంగా బాగ అభివృద్ధి జెందే అవకాశాలున్నాయి. వానిని సవ్యంగా ఉపయోగ పరచుకున్నట్లైతే దేశ సంపద వృద్ధి జెందుతుందని వారన్నారు.

జిల్లాపరిషత్తు సిబ్బంది నియామకపు అధికారాన్ని పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి తొలగిస్తామని ప్లానింగ్ మంత్రి చేసిన సూచనను వ్యతిరేకిస్తూ శ్రీ విశ్వనాథం దీనివల్ల ఉద్యోగ నియామకంలో లోపాయకారీ పద్ధతులమూలోకి వచ్చి పరిపాలనా సామర్థ్యానికి వినాశకర పరిణామాలు సంభవిస్తాయని వారన్నారు. సివిల్ సిబ్బందిని హెచ్చించే "పిచ్చి" నరికట్టి పెరుగుతూన్న సివిల్ కర్చుల నడుపులో పెట్టాలి అని వారన్నారు

శ్రీ సి. జయరాజు (కాంగ్రెస్) విస్తరణ సిబ్బంది జీతాలను పెంచాలని చిన్న చిన్న గ్రామాలకు సహాయక విస్తరణాధికారులను నియమించాలని సూచించారు.

శ్రీ పేట బాపయ్య (కాం) వెనుక బడ్డ ప్రాంతాలను నిర్ణయించు నప్పుడు తాలూకాను మాత్రమే ఒక యూనిట్ గా గైకొనాలని జిల్లాను కాదని ఒకే జిల్లాలోగూడ వెనుకబడ్డతాలూకాలుంటాయని అన్నారు. స్థానికాభివృద్ధి కార్యాలకొరకు విరాళాల నిప్పులోలేని గ్రామాలను స్వేచ్ఛా పూర్వక విరాళాలిచ్చే మరతునుండి మినహాయించాలని కోరారు.

శ్రీ జె. నరసింగరావు (కాం) చిన్న నీటి పారుదల వసతులను వానిని నిర్వహణకూ మరమ్మతులకూ తగినన్ని మొత్తాలు కేటాయించకుండా పంచాయతుల పరం చేసినంత మాత్రాన లాభం లేదని అన్నారు చట్టాన్ని సవరించే అప్పుడు పంచాయతీ సమితి అధ్యక్షుని నాల్గింట మూడు వంతుల మెజారిటీతో తొలగించేందుకు అవకాశం కల్పించాలని వారన్నారు. జిల్లా పరిషత్తు స్థాయీ సంఘాల్లో నిష్పత్తివిధిబట్టి ప్రాతినిధ్య మివ్వాలని కోరారు

శ్రీ సి. ముత్యాలరావు [కాం] పంచాయతులకు స్థానిక అభివృద్ధి కార్యాల మొత్తాలను వినియోగించు కొనటంలో స్వేచ్ఛ ఉండాలని అన్నారు

శ్రీ ఎన్. జ్ఞానేశ్వరరావు [కాం] గ్రామీణ రోడ్లుల నిర్మాణ కార్యాలు నిర్వహించాలని కోరారు. నిర్బంధ విద్యా పథకం క్రింద ప్రారంభించిన పాఠశాలలకు ఉపాధ్యాయుల నియామకం జరగ లేదని ఆరోపించారు

శ్రీ కె వెంకటేశ్వరరావు సి డి. ఎల్ ఎఫ్. బెజవాడ మునిసిపల్ కౌన్సిల్ రద్దు చేయాలని కోరారు

శ్రీ జి. సి కొండయ్య కాం మురికి పేటల నిర్మూలన కొరకు కేంద్రా న్నుండి దొరికే మొత్తాలను ప్రభుత్వం వినియోగించు కోవడం లేదని విమర్శించారు నీటి సరఫరాలో. ముఖ్యంగా నెల్లూరు పట్టణానికి జరుగుతున్న అలస్యానికి సభ్యుడు విచారాన్ని వెలిబుచ్చారు

శ్రీ పి శేషావతారం కాం పోరంబోకు భూములపై పంచాయతులకు పరిపూర్ణాధికారం ఉండాలన్నారు; ప్రజా సేవకులను బ్లాకుల్లో సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసరులుగా నియమించాలని బ్లాకు హైస్కూల్యం నియోజక వర్గపు హైస్కూల్యాన్ని బట్టి ఏర్పాటు చేయాలని అన్నారు

శ్రీ రాందేవ్ కాం పెరుగుతున్న వైద్యం ఆవశ్యకాలను గుణంగా కౌరసౌకర్యాలను సమకూర్చేందుకు దాని ఆదాయంపై కలిగే ఒత్తిడి దృష్ట్యా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కు ఇచ్చే స్పెషల్ గ్రాంటును ముందుకు కూడా సాగించాలని అన్నారు

సిటివాటర్ వర్క్సును కార్పొరేషన్ ఆధిపత్యం క్రిందకి మార్చాలని కోరారు

మురికి పేటలు

శ్రీ ఎన్ వేంకటరావు [కాం] మురికిపేటల నిర్మూలనకు హెచ్చు మొత్తాలను కేటాయించాలి ఇండ్లమీద పన్నులు విధించే విధానం మారాలి, రోడ్డు రవాణాను జిల్లా పరిషత్తులకూ మునిసిపాలిటీలకూ అప్పగించాలి. మునిసిపాలిటీల కోర్టికంగా అధికారలివ్వాలని అన్నారు.

ప్రతి శాసన సభా నియోజక వర్గానికొక్క పంచాయతి సమితి చొప్పున ఏర్పాటు కావాలని శ్రీ వేంకటరావు అన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు [ఇండిపెండెంటు] హైదరాబాదుమునిసిపల్ కార్పొరేషన్ చట్టానికింతవఱకూ నియమావళి సిద్ధం కాలేదన్నారు మునిసిపల్ కార్పొరేషన్ కు రెండంతస్తుల విధానం ఉండాలని వారు సూచించారు ప్రతి మునిసిపల్ నియోజకవర్గంలోనూ పంచాయతులకువలె ఒక కమిటీని నియమించాలనీ ఆ కమిటీ చేర్మన్ కార్పొరేషన్ సభ్యుడుగా ఉండాలనిఅన్నారు.

శ్రీ టి. హయగ్రీవాచారి (కాం) హరిజనుల కొరకు ఇండ్లను కట్టుటకెక్కువ మొత్తాలుండాలని అన్నారు గ్రామాల కొరకెంతో చేయబడు తున్నప్పటికి నగరాలూ పట్టణాలనూ నిర్లక్ష్యం చేస్తున్నారని వారన్నారు మాజీ ఆంధ్రరాష్ట్రంలో కర్నూలు అభివృద్ధికి కేటాయించిన మొత్తాలు ఇప్పుడు హైదరాబాదు నగరానికి మార్చాలని అన్నారు. హైదరాబాదు నగరాభివృద్ధి కొఱకు ఒకకోటి రూపాయలైనా కనీసం ఇవ్వాలని వారన్నారు.

శ్రీ యస్. జగన్నాథం (స్వతంత్ర) శ్రీ బాబూరావు (పి. డి. ఎల్. ఎఫ్.) కూడా చర్చలో పాల్గొన్నారు

శాసనసభలో మజ్లిస్ కు చెందిన ఒకే ఒక సభ్యుడు శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ ప్రభుత్వం మెంత ప్రయత్నించినప్పటికి ఎంతవరకైతే అధికారపార్టీ సభ్యులు కార్పొరేషన్ కు చెందిన వ్యవహారాల్లో జోక్యం చేసికొనుట మానుకోరో అంతవరకూ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పరిపాలన బాగుపడజాలదని అన్నారు.

శాసనసభ ఐదుగంటలదాకా సమావేశమైతూండగా అధికార పార్టీ ప్రాబల్యంగల కార్పొరేషన్ మూడుగంటలే సమావేశమైతున్నది అప్పుడుకూడ కొన్ని కార్పొరేషన్ సమావేశాలు కేవలం పంచాయితీ శీర్మానాలు చేయుటకే పిలువబడి వెంటనే వాయిదా వేస్తారు కార్పొరేషన్ లోని కొందరు అధికారంలో ఉన్న పార్టీ సభ్యులకు రు 300 మండి రు 350 దాకా ప్రతినెలా సిట్టింగ్ ఫీ దొరుకుతున్నదని వారన్నారు.

ప్రత్యేక సంఘాలను వేసేటప్పుడూ ప్రతిపక్ష సభ్యులు నిర్లక్ష్యం చేయబడతారు.

ఎన్నికలలో అధికార పక్షపు సభ్యుల నెన్నుకొన్న వీధులలోనే అభివృద్ధి కార్యాలకు ఎక్కువ డబ్బు కర్చు చేస్తున్నారని దీనివల్ల ప్రజా ప్రాముఖ్య కార్పొరేషన్ లో ఒక ఫార్సుగా తయారైందని వారన్నారు.

ప్రభుత్వం సిట్టింగ్ ఫీసుకూ, సమావేశాల నేర్పాటుకూ సంబంధించి ఎన్నెన్నో అర్డర్లు జారీ చేసినప్పటికీ దానిని అతి, ఉల్లంఘిస్తున్నారని శ్రీ ఒవైసీ అన్నారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వాహనాలు దురుపయోగమవుతున్నాయని వారు ఆరోపించారు పాతనగరపు అభివృద్ధికై ఏమీచేయడం లేదనీ అక్కడి వారిలోని నిరుద్యోగం తొలగించుటకేమీ చర్యలు తీసికోలేదని వారన్నారు ప్రాతనగరంలోని కొన్ని స్థలాల్లో ప్రజలు నిలువలేక అభ్యోరిస్తూ ఉన్నపుడు ప్రభుత్వం మేమొఱకు ప్రదర్శనశాలలునిర్మిస్తూ ఉన్నది.

కార్పొరేషన్ కు ప్రభుత్వమిచ్చే 10 లక్షల గ్రాంటు చాలదని శ్రీ ఒవైసి అన్నారు నగరంలోని సైరన్ లన్నును తీసి వేయాలని వారన్నారు.

శ్రీ ఎం. ఎం. హాషిం కాం శ్రీ ఒవైసీ చేసిన కాంగ్రెసు సభ్యులకు నెలనెలా రు 300 నుండి 350 వఱకూ సిటింగ్ ఫీ దొరుకుతున్నదనే ఆరోపణను అది తప్పని పెడదోవనే పెట్టేదని ఖండించారు.

ప్రాతనగరంలోని నిరుద్యోగముందనిమాట సత్యమే అని ఐతే ప్రభుత్వం దాన్ని తొలగించేందుకన్ని విధాలా ప్రయత్నించుచు తున్నదని శ్రీ ఎం.ఎం హాషిం అన్నారు ఈసమస్యాపరిష్కారంలో ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శించకుండా దానితో సహకరించాలని అన్నారు.

శ్రీ హాషిం మాటలాడిన తరువాత స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇద్దరు సభ్యుల నడుమ వాదం చాలా ఆనక్తిదాయకంగా ఉన్నదని తమకు భాష రానందున బాధేమన్నది తెలియనప్పటికీ సభ్యుల కొందరి హావభావాలకొకరికి అర్థంమైనాయనే భావిస్తున్నానని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అందరూ ఇంత గంభీరమైనట్టి మధురమైనట్టి ఉర్దూ భాషను నేర్చుకోవాలని అన్నారు

రద్దయినట్టి గుంటూరు విజయవాడ విశాఖపట్టణం మునిసిపాలిటీలకు తిరిగి ఎన్నికలు జరపించాలని శ్రీ కె. నాగయ్య (సి డి.ఎల్ ఎఫ్. అన్నారు నీటి సరఫరా మురికి కాలువల కొరకు మునిసిపాలిటీలకు గ్రాంట్-ఇన్ ఎయిడ్ ఈయాలని గుంటూరు డ్రైనేజి పథకాన్ని తొందరగా ముగించాలని వారన్నారు.

శ్రీ వెంకటరత్నం [కాం] జిల్లా పరిషత్తుల స్థాయీ సంఘాలకు కలెక్టరులు అధ్యక్షత వహించుటను సమర్థించారు. చెఱకు పన్నును చెఱకు ఫ్యాక్టరీ ప్రాంతాల అభివృద్ధికై ఖర్చుపెట్టాలని వారన్నారు.

నూతన పంచాయితీల విషయంలో ప్రభుత్వ విధానాన్ని స్పష్టంగా పేర్కొనాలని శ్రీ మల్లారెడ్డి [ఇండి] అన్నారు. వీలయినంత త్వరలో వీటిని ఏర్పాటు చేయాలని కూడా ఆయన అన్నారు.

జిల్లా పరిషత్తు ప్రయోజనకరమైన పనులు చేయడం లేదని అందువల్ల వాటిని రద్దుచేయాలనీ శ్రీ గిరిప్రసాద్ (సి డి యల్. యఫ్.) సూచించారు. జిల్లాపరిషత్తు కార్యక్రమాలను పంచాయితీ సమితులకు అప్పగించాలనీ అవసరమైతే వాటి ఆజమాయిషీని విస్తరింపజేయాలనీ ఆయన సూచించారు.

నియోజక వర్గాలలో మంత్రుల పర్యటనలు

(2వ పేజీ తరువాయి

చోట్లకు పర్యటనపైన వెళ్ళి కొన్ని గంటలకోసం విజయవాడంలో ఆగారు అ తరువాత వారంతా విజయవాడకే వెళ్ళారనటం సరియైనది కాదు. నేను గంటలపాటు ఉండి రెండు ఎన్నికల సమావేశాల్లో ప్రసంగించాను

వుయ్యూరులో జరిగిన చెరకుఉత్పత్తిదారుల మహాసభలో పాల్గొనే నిమిత్తం అధికార పర్యటన కార్యక్రమం వేసుకున్నాను. కాని విజయవాడలో ఎన్నికల సభల్లో పాల్గొన్నాను కాబట్టి మొత్తం పర్యటనకు కూడా టి.ఏ పుచ్చుకొనలేదు.

ఇతర మంత్రులుకూడా పెనుగొండూరు లాంటి సమీప ప్రాంతాలకో వెళ్ళి మధ్యాహ్నకాలిలో విజయవాడలో కాసేపు ఆగి వుంటారు.

శ్రీ పి సుందరయ్య ఆంధ్రప్రదేశ్ లో 20 జిల్లాలున్నాయి. 300కు పైగా వర్గాలున్నాయి 20.000 గ్రామాలు ఉన్నాయి!

మంత్రు లందరికందరూ ఒకే సమయంలో ఒకేచోటికి పర్యటనల కోసం ఎన్నుకోవటంలోని విశేషం ఏమిటి? ఎక్కడైనా ఉప ఎన్నిక జరుగుతే ఆ ప్రాంతం లేక పరిసర ప్రాంతానికి అధికార పర్యటన కార్యక్రమం మంత్రులు వేసుకోరాదని ముఖ్యమంత్రి ఆర్డరు జారి చేస్తారా?

ముఖ్యమంత్రి: ఇలాంటి పద్ధతి ఆచరణ సాధ్యమూ కాదు. అనుసరణీయమూ కాదు. శ్రీ సి డి. నాయుడు స్వతంత్రపార్టీ చిత్తూరు లోకసభ ఎన్నిక దగ్గర పడుతున్న కొలది ఆ ప్రాంతానికి మంత్రుల అధికార పర్యటనలు అధికమౌతున్నాయి.

ముఖ్యమంత్రి వచ్చే నెలాఖరులోఎన్నిక జరుగుతుంది అప్పటి వరకు నామినేషన్లైనా కోరటం జరగలేదు. అధికార కార్యక్రమాలపైన వెళ్ళిన మంత్రుల పర్యటనలకు దురుద్దేశాన్ని ఆపాదించడం న్యాయంకాదు

నామినేషన్లు దాఖలైన తరువాత నియోజక వర్గానికి మంత్రులు వెళ్ళకూడదన్న సంప్రదాయముంది.

శ్రీ తెన్నేటి ప్రయాణాల కోసం ఎంత డబ్బు ఖర్చవుతున్నదన్న సమస్య కాదు. అధికారాన్ని ప్రజలపైన ప్రభావం వేయడానికి దుర్వినియోగ పరచటం ఆక్షేపణీయం. ఇలాంటి నియోజకవర్గాలలో మంత్రులు పర్యటించి "బస్సురూట్ల జాతీయకరణంలో మార్పు చేస్తాం" అని వాగ్దానాలు చేయకూడదు

ముఖ్యమంత్రి; వ్యవహారం మంచి చాలా దూరం వెళుతున్నకొద్దీ ఇది తీవ్రమైన ఆరోపణ అంగీకరించడానికి నేను సిద్ధంగా లేను.

ఈ సందర్భంలో సభాపతి ఎజెండాలోని తర్వాతి అంశాన్ని తీసుకున్నారు.

వచ్చే ఏడాది అమెరికన్ వ్యోమగాముల రోదసీ యాత్రలు

—•—

నాలుగుసార్లు జరుగుతాయని సెనెట్ లో లాబర్ కెరీ వెల్లడి

వాషింగ్టన్, జూలై 11

అంతరిక్షంలోకి మానవుని పంపి 18 సార్లు భూప్రదక్షిణం చేసే పథకాన్ని అమెరికా వచ్చే సంవత్సరంలో జరుపనున్నట్టు రోదసీ పరిశోధక సంఘాధ్యక్షుడు లాబర్టియన్ కెరి నిన్న సెనెట్ లో తెలిపారు ఇటువంటివి నాల్గుసార్లు జరపుతుందని కూడా ఆయన తెలియజేశారు.

వచ్చే సంవత్సరం జరిగే యత్నాలలో 24 గంటలలోనూ 18సార్లు భూప్రదక్షిణం 30 జరపాలని ఆయనఅన్నారు. (ఎపి)

బొగ్గు రవాణాకోసం మూతలుండే వేగన్లు

:(0):

రైల్వే కార్ఖానాలలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ జూలై 11

భారత రైల్వేలు తమ కార్ఖానాలలోనే మూతలుండే వేగన్ల ఉత్పత్తిని ప్రారంభించాయి. ఇంతవరకూ కంట్రాపారా అమృత్ సర్, గోరఖ్ పూర్, లాలగూడా, మహాలక్ష్మి (పెరెంబూర్) వర్క్ షాపులలో యిటి 104 వేగన్లు ఉత్పత్తి అయ్యాయి.

కొద్దికాలం క్రితం భారత రైల్వేలలో ప్రవేశపెట్టబడిన యిట్టి మూతలుండే వేగన్లు తృతీయ ప్రణాళికా కాలంలో బొగ్గు రవాణాకు వినియోగించబడతాయి. పాత వేగన్లలో 22 టన్నుల బొగ్గును మాత్రమే రవాణా చేయ వీలుండేది కాని యీ వేగన్లలో 55 టన్నుల బొగ్గును రవాణా చేయవచ్చును. త్వరితంగా రవాణా చేయడానికికూడా వీలుంది.

భారత రైల్వేలకు వేగన్లను ప్రధానంగా ప్రయివేటు రంగంలోని పరిశ్రమలే సరఫరా చేస్తున్నాయి. తృతీయ ప్రణాళికా కాలంలో అదనంగా చేరవేయ వలసివున్న సరుకు నిమిత్తం అవసరమయ్యే 12000 మూతలుండే వేగన్లలోనూ ఎక్కువ భాగాన్ని ప్రయివేటు రంగపు పరిశ్రమలే ఉత్పత్తి చేస్తాయి. ప్రతినెలా దాదాపు యిట్టి 450 వేగన్ల ఉత్పత్తి అవుతున్నాయి.

ఉక్కు కార్మాగారాలకు బొగ్గు రవాణా చేసేందుకు యిప్పుడు భారత రైల్వేలలో వాడుకలో వున్న మూతలు గల వేగన్ల సంఖ్య అయిదు వేలకు [illegible].

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E., Editor: Gora Sastri.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు :

రెవెన్యూ బోర్డు రద్దు సమస్య ఉద్యోగులకు శిక్షలు పరిపాలనా సంస్కరణలు

హైదరాబాద్ జులై 11

రెవిన్యూబోర్డును రద్దు చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు

ఈ విషయమై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించటం జరిగిందని ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉందని దాన్ని సభకు ఇప్పుడే నివేదించటం తొందర పడటమవుతు దనిముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీలో శ్రీ విశ్వేశ్వర రావు అడిగిన ప్రశ్నకు జవాబు చెపుతూ అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో రెవెన్యూ కమిషనర్లు ఉన్నారన్న విషయం కొన్ని రాష్ట్రాలలో బోర్డులు కమిషనర్లు కూడా ఉన్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసునన్నారు అన్ని విషయాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత నిర్ణయం గైకొంటామన్నారు

రెవెన్యూబోర్డును రద్దు చేయాలని మంత్రివర్గం ఎప్పుడైనా నిర్ణయం గైకొన్నదా అని శ్రీ వావిలాల ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి తమకు జ్ఞాపకం లేదన్నారు.

అవినీతి నేరం క్రింద ఉద్యోగుల అరెస్టు

1961 సం.జనవరి మాసం లగాయతు ఎనిమిది గెజెటెడ్ ఆఫీసర్లు 20 మంది నాన్ గెజెటెడ్ ఆఫీసర్లు అవినీతికి పాల్పడ్డారన్న నేరంక్రింద అరెస్టు అయినారని తర్వాత వారిని జామీను మీద వెంటనే వదలివేశారని ముఖ్యమంత్రి తెలిపారు

ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానం చెప్తూ అవినీతి నిరోధక శాఖ మూడు కేసుల గురించి విచారణ జరుపుతున్నదని ఆయన తెలియజేశారు.

పరిపాలనా సంస్కరణలు

శ్రీ రాజమల్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ పరిపాలనా సంస్కరణ సంఘం చేసిన సూచనలకు ప్రభుత్వం ఆమోదించిందని ఇంగ్లీషు తెలియని సిబ్బందికి వెయిటేజీ ఉండరాదని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించింది. ఈ విషయమై 1962 సం. మార్చి 31వ తేదీన ప్రభుత్వ జి. ఒ. క్రింద ఆర్డర్లు జారీ చేసింది.

ప్లాజా

సికిందరాబాద్. ఫోన్ 73655

నేడే మ॥ 6.30 గంటలకు

బ్రహ్మాండమైన విడుదల!

అపరాధ పరిశోధక ఇతివృత్తాలతో అసమాన చిత్రాలను నిర్మించి అనన్య ఖ్యాతిని ఆర్జించిన ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ సమర్పించు మరొక అద్భుత కానుక—

సైకో



(వయోజనులకు మాత్రమే)

- బాగవ్వరత వింటున్నంత సేపు బాగులు [illegible] ఆ వేధంగానే మీరు ఈ చిత్రాన్ని చూస్తున్నంతసేపూ [illegible] కథలో లీనమయిపోతారు..........
- ఆచరణ పూర్వక సిద్ధాంతం ననుసరించి మన స్త్రీత్వాలపై [illegible] వసిచేసే సంఘటనలు—
- అడుగడుగునా "ఏ మవుతుందో" అనే సంశయాన్ని కల్గిస్తూ మిమ్ము మీరు అధీనంగా ఉంచుకోలేకుండా చేసే సన్ని వేశాలు—
- ఒడలు పులకరించ జేస్తూ వింతవింత అనుభూతులను కలిగిస్తూ విస్మయపరిచే అపూర్వ కళా సృష్టి—

చిత్రం చూశాక కథాంతాన్ని ఎవరికీ చెప్పవద్దని మా కోరిక— అదే మాకు పదివేలు

"సైకో" చిత్రాన్ని మీరు మొదటినుండి చూడాలి. "సైకో" కథ ఆరంభమయాక ఎవ్వరూ కూడా ఆఖరికి థియేటరు మేనేజరు సోదరుడైనాసరే, థియేటరులోకి అనుమతించబడరు. అందువల్ల సరిగ్గా "సైకో" కథ ఆరంభమయ్యే దినిమ సమయాలలో మీమీ సీట్లలో ఉండేటట్లు చూసుకోండి.

- మ్యాట్నీ 3-50 మొదటి ఆట: 6-50 రెండవ ఆట: 9-50.
- మామూలు ఆటల సమయాలు : 3-30 6-30 9-30
- మ్యాట్నీలు శని ఆదివారాలలోను సెలవు రోజులలోను మాత్రమే ఉంటాయి.

నేడు రెండు ఆటలు : 6-30. 9-30

రు. 2-50. రు 3.00 తరగతులకు మాత్రం ఎడ్వాన్స్ బుకింగు పగలు 11-00నుంచి 1-00వరకు తిరిగి మామూలుఆటలసమయాలలోనుగలదు

ఫ్రీపాసులు ఏమాత్రం చెల్లనేరవు

—ప్యారమౌంట్ రిలీజ్—

రేపే మ॥ 12-30 గంటలకు విడుదల!

విభ్రాంతులనుచేసే సన్నివేశాలు-ఒడలు పులకరింపజేసే సంఘటనలుగల ఈ చిత్రాన్ని మీరెన్నటికీ మరువలేరు-

రేడియంట్ మువీస్ వారి

ప్రైవేట్ సెక్రటరీ



నటీనటులు: పద్మశ్రీ అశోక్ కుమార్. జయశ్రీగడ్ కర్ ఏ.ఎన్ అన్సారీ జెర్రీ టి ఎన్. సిన్హ. ఉమాకాంత్

నిర్మాత, దర్శకుడు	సంగీతం	పాటలు
చందర్	డి. దిలీప్	ప్రేమ్ ధవన్

నవరంగ్ - (ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్

శుక్ర శని ఆదివారాలలో

జూలై 13 14 15 తేదిలు 4 ఆటలు : 12-30 3-30, 6-30 9-30

సోమవారంనుంచి రోజు 3 ఆటలు: 3-30 6-30, 9-30

—చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్—